Twenty-ninth day of the Fith Session of the
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday the 24th March, 1971.

The House met at Half-Past-Eight of the Clock

(Mr. Speaker in the Chair.)

## ORAL ANSWERS TO QUESTIONS

548—

### EXTENSION OF SERVICE TO GAZETTED OFFICERS

*1057 Q.—. Sri R. Mahananda (Darsi) :— Will hon. the Chief Minister be pleased to state :

(a) the number and names of Engineers, Medical Officers and other Gazetted Officers in all the Departments, who were given extension of service from 1-1-1970 till now (i. e., 31-10-1970) ; and

(b) the reasons for giving extension ?

The Minister for Home deputised the Chief Minister

(Sri J. Vengal Rao) :—

(a) and (b) 26 Officers were given extension of service during the period from 1-1-'70 to 31-10-70. The names of the Officers and the reasons for extension are :—

| S. No. | Name | Reasons |
|---|---|---|
| | ENGINEERS | |
| 1. | Sri T. Nammalwar | Public grounds |
| 2. | Sri C. S. Reddy | |
| | MEDICAL OFFICERS | |
| 3. | Dr. G. R. Baji | Public grounds |
| 4. | Dr. Tirumala Rao | |
| 5. | Dr. Seshagiri Rao | |
| 6. | Dr. Bhushan Rao | |
| | OTHER GAZETTED OFFICERS | |
| 7. | Sri G. Ranga Reddy | Public grounds |
| 8. | Sri S. V. Krishna Rao | |
| 9. | Sri G. Narayana Rao | |
| 10. | Sri M. A. Lateef | |
| 11. | Sri G. Gurumurthy | |
| 12. | Sri D. Gopinath. | |
| 13. | Sri G. Sudarshanam, | |

| | |
|---|---|
| 14. Sri Hakim Akhthar Hussain Takmili.<br>15. Sri Laxminarayana.<br>16. Sri V. Jesudas.<br>17. Sri K. S. V. M. Varaprasada Rao<br>18. Sri K. Gopalakrishna Rao<br>19. Sri G. V. Gopala Rao<br>20. Sri K. A. Narayanaswamy.<br>21. Sri C. Satyanarayana Rao<br>22. Sri Y. V. N. Charyulu.<br>23. Sri G. R. Narasayya.<br>24. Sri K. Krishna Murthy. | Pending orders of the High Court on writ Petitions preferred by them. |
| 25. Sri C. Murahari Rao.<br>26. Sri M. A. Patil. | As they are on other duty. |

శ్రీ ఆర్. మహానంద:— అధ్యక్షా. ఏదో పెద్ద లిస్టు చెప్పారు. అర్థము చేసుకోడానికి ఉన్నమతి కూడా పోతున్నది. లిస్టు యిచ్చి వున్నట్లయితే బాగుండేది. పబ్లిక్ గ్రౌండ్సు అన్నారు. ఒక్కొక్కరిని ఏ గ్రౌండ్సుమీద వుంచారో కారణాలు చెప్పలేదు. డాక్టరు అని ఏవేవో చెప్పారు. ఎవరెవరికి ఏ కారణము మీద ఎందుకు యిచ్చారు? ఆయా శాఖలకు సంబంధించి యిక ఎక్స్‌పర్ట్స్ లేనటువంటి పరిస్థితులు వచ్చాయా? ఎక్స్‌పర్ట్స్ లేనందున మీరు అప్లికేషన్స్ కాల్ ఫర్ చేశారా?

శ్రీ జె. వెంగళరావు :— కొంత మందికి యిచ్చినటువంటి ఎక్స్‌టెన్షన్ అయిపోయింది – 26 మందికి యిస్తే - ఇంకా కొద్ది మందికి వుంది. అది కూడా కొద్ది మాసాలలో అయిపోతుంది.

డా. టి. యస్. మూర్తి (వరంగల్) :— ఇదే విషయము గురించి ఏడాది రెండు ఏండ్ల క్రింద ప్రశ్న వేసినప్పుడు, ముఖ్యమంత్రిగారు, యిక ముందు ఏ పరిస్థితులలోను ఎవరికి ఎక్స్‌టెన్షన్ యివ్వమని డిక్లేర్ చేశారు. మళ్లీ యిప్పుడు పబ్లిక్ గ్రౌండ్స్ అంటే అర్థము లేదు, పబ్లిక్ గ్రౌండ్స్ అంటే అడగడానికి ఏమి లేదు . . . డెఫినెట్ గ్రౌండ్ లేదు, పబ్లిక్ గ్రౌండ్ అంటే ...

శ్రీ జె. వెంగళరావు:— ఎవరికీ యివ్వకూడదనే జనరల్ పాలసీ. కొన్ని వందలమంది రిటైర్ అయ్యారు, కొన్నివేల మంది అవుతున్నారు. 26 మందికి మాత్రం యిచ్చారు. వారిలో అప్పుడే 17 మందికి అయిపోయింది. పది మంది హైకోర్టుకు వెళ్లి రిట్ వేసి తెచ్చుకున్నారు. ఆ పది మంది పోతే. 5, 6 గురు మాత్రం వుంటారు.

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు) :— నిరుద్యోగము పెరిగి పోతున్న యీ రోజులలో ఎక్స్‌టెన్షన్ ఎందుకు యివ్వాలి? ఇవ్వకుండా ఎందుకు వుండకూడదు?

శ్రీ జె. వెంగళరావు :— మాధవరావుగారు అన్నట్లు. మేము అనుకుంటున్నాము. ప్రభుత్వము అనుకుంటున్నది. ఎక్స్‌టెన్షన్ యివ్వకూడదని. ఎక్సెప్షనల్ కేసులలో మాత్రము యిచ్చాము. కొద్ది మంది మాత్రము వున్నారు.

శ్రీ ఎ. మాధవరావు :— ఇదివరలో యీ ప్రశ్న వచ్చినప్పుడే చెప్పాను.

ఇన్‌ఫ్లూయన్షియల్ పరిస్థితులుంటాయి, అంటే అప్పుడు చేయమని చెప్పి మళ్లీ యీ సంవత్సరాలలో ఎందుకు యివ్వవలసి వచ్చింది? వాట్ ఆర్ ది స్పెషల్ గ్రౌండ్స్?

శ్రీ జె. వెంగళరావు:— అదే చెప్పాను. ప్రభుత్వ జనరల్ పాలసీ యివ్వ కూడదని. కాని కొన్ని కేసులలో యిచ్చారు. అది కూడా కొన్ని మాసాలవరకే వుంది....

శ్రీ ఆర్. మహానంద :— నా ప్రశ్నకు జవాబు రాలేదు. ఇవ్వకూడదు గాని యిచ్చాము అంటే ఎందుకు యిచ్చారు? స్పెషల్ కారణాలు ఏమిటి?

శ్రీ జె. వెంగళరావు:— 24 కేసుల్లో యిచ్చారు, ఎందుకు అంటే, చదువు మంటే చదువుతాను. జి. సుదర్శనం, డిప్యూటి సెక్రటరీ, ఫైనాన్స్. He was given an extension on public grounds.

Sri P. Subbiah :— What are the special reasons?

శ్రీ జె. వెంగళరావు:— ఆయనను యీ మధ్యనే డిప్యూటి సెక్రటరీగా తీసుకున్నారు. ఫైనాన్స్ డిపార్టు మెంటులో కొంత అనుభవము కలిగి వున్నారు. రీజినల్ కమిటీ, అడ్వయిజర్ కావాలని ఆయనను తీసుకున్నారు.

శ్రీ ఎస్. వేమయ్య (సర్వేపల్లి) :— పబ్లిక్ గ్రౌండ్స్ అని వారందరికి ఎక్స్ టెన్షన్ యివ్వడములో అర్థము లేదు. పబ్లిక్ గ్రౌండ్స్ అంటే అర్థము ఏమిటో చెప్ప లేదు. హైలీ క్వాలీఫైడ్ టెక్నికల్ పీపుల్, డాక్టర్స్‌కు యిచ్చామని చెబుతున్నారు. ఈ డాక్టర్సుగాని, టెక్నికల్ పీపుల్‌గాని వారికి కూడా కొంతమందికి యిచ్చారు. వారికి ఎందుకు యిచ్చారు? దీనివల్ల నిరుద్యోగ సమస్య పరిష్కారం కాదని, క్రిందివారికి ప్రమోషన్ యివ్వకపోతే, వారిలో అసంతృప్తి కలుగుతుందని ప్రభుత్వానికి తెలియదా?

శ్రీ జె. వెంగళరావు:— మామూలుగా ఎవరికి యివ్వడము లేదు కొద్దిమందికి యిచ్చారు. ఇప్పుడు హైకోర్టులో రిట్ వేస్తే స్టే దొరికినవారు తప్ప మిగతా వారు కొద్ది మంది మాత్రము ఉన్నారు. వారిది కూడా అయిపోవచ్చింది.

శ్రీ పి. కోటయ్య (చీరాల) :— అన్ని కేటగిరీస్‌లో నిరుద్యోగము పెరిగి పోతున్నది. కొన్ని సోషలిస్టు దేశాలు రిటైర్‌మెంట్ ఏజ్‌ను తగ్గించి నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తున్నారు. దానికి విరుద్ధమైన పద్ధతిని అవలబించి మాది సామ్యవాద మని చెబుతున్నారు. ఎందువల్ల?

శ్రీ జె. వెంగళరావు:— కొన్ని వందల మంది రిటైర్ అవుతుంటే, యిక్కడున్నటువంటివారు 26 మంది, వారిలో పది మంది కోర్టునుండి స్టే తెచ్చుకున్నారు. మిగతావారికి కొద్ది మాసాలలో అయిపోతుంది. ఇప్పుడు కోటయ్యగారు చెప్పినట్లు దేశములో నిరుద్యోగ సమస్య వుండి, ఎక్స్‌టెన్షన్ ఇవ్వకూడదనేది ప్రభుత్వము యొక్క జనరల్ పాలసీ.

శ్రీ పి. కోటయ్య:— నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి రిటైర్‌మెంట్ ఏజ్ తగ్గించే ఆలోచన వుందా?

శ్రీ జె. వెంగళరావు:— ప్రస్తుతము లేదండి.

శ్రీ సి. వి. కె. రావు:— ఎక్స్‌టెన్షన్ ఆఫ్ సర్వీస్ యివ్వకూడదని క్యాబినెట్ డిసిషన్ వుందిగదా, క్లియర్ కట్ పాలసీ వుందిగదా. ఎందుకు వయొలేట్ చేశారు? కొంత మందికి యిచ్చామంటే ఒకరికి యిచ్చినా వయొలేట్ చేసినట్లే గదా? ఆ డిసీషన్ తీసుకున్న తరువాత ఎంత మందికి యిచ్చారు?

శ్రీ జె. వెంగళరావు:— క్యాబినెట్ డిసిషన్ వుందని నా కంటే ఆయనకు ఏమి తెలుసు. క్యాబినెట్ డిసిషన్ ఏ మంటే, జనరల్‌గా యివ్వకూడదని, ఎక్సెప్షనల్ కేసుల్లో తప్ప–

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) :— ఎక్సెప్షనల్ కేసుల్లో యివ్వవచ్చునని వుందా?

శ్రీ జె. వెంగళరావు:— ఉండబట్టే గదా, ఆయనకు ఏమి తెలుసు.

శ్రీ సి. వి. కె. రావు:— అన్ని మీకే తెలుసు, మీరు చాలా గొప్పవారుగదా.

శ్రీ కోన ప్రభాకరరావు(బాపట్ల):—పబ్లిక్ గ్రౌండ్స్ పైన ఎక్సెప్షన్ యిచ్చారన్నారు, ప్రైవేటు గ్రౌండ్స్‌పైనకూడా కొన్ని యిచ్చారా?

శ్రీ జె. వెంగళరావు:— అలాంటివి ఏవి లేవు.

శ్రీ వి. సి. కేశవరావు (సంతనూతలపాడు) :— ఫైనాన్స్ డిపార్టుమెంటులో డిప్యూటీ సెక్రటరీకి స్పెషల్‌గా పబ్లిక్ గ్రౌండ్స్‌పైన ఎక్స్‌టెన్షన్ యిచ్చామన్నారు. ఫైనాన్స్ డిపార్టుమెంటులో అసిస్టెంటు సెక్రటరీ ఎవరు లేరా? ఉంటే వారు యీ ప్రమోషన్‌కు పనికిరారా? వారికి ఎందుకు యివ్వలేదు?

శ్రీ జె. వెంగళరావు:—సుదర్శన్‌గారు డిప్యూటి సెక్రటరీగా రిటైర్ అయ్యారు. రీజనల్ కమిటీ చైర్‌మన్‌గారు, వారి సర్వీసెస్ కావాలని - రీజనల్ కమిటి, వారి అడ్వయిజ్ కావాలని – అడిగితే ప్రభుత్వము దానికి అంగీకరించింది.

శ్రీ పి. సుబ్బయ్య :— పబ్లిక్ గ్రౌండ్స్ అని రౌండ్ ఎబౌట్‌గా చెప్పడము కంటే మేము యివ్వదలచుకున్నాము, యిచ్చాము, పొలిటికల్ గ్రౌండ్స్ పైన యిచ్చామని చెబితే స్పష్టంగా వుంటుందిగదా, ఆ విధంగా ఎందుకు చెప్పకూడదు....

మిస్టర్ స్పీకర్ :— వారు ఎట్లా చెప్పినా, మీరు అట్లాగే అర్థము చేసుకోండి.

శ్రీ పి. గున్నయ్య (పాతపట్టణం) :— ఆఫీసర్లకు ఎక్స్‌టెన్షన్ యివ్వవద్దని గౌరవ సభ్యులందరు చెబుతున్నారు. కాని మంచి ఆఫీసరు చాలారోజులు పనిచేయాలి లేకపోతే వారు ఎం. ఎల్. ఏ. లుగా, ఎం. పి. లుగా పోటీ చేస్తున్నారు. మా ఉద్యోగాలు తీసివేస్తున్నారు. దయచేసి, ప్రభుత్వము, పనిచేసేవారికి ఓపికవున్నవారికి దీర్ఘ కాలము పని యిప్పించాలి, దానికి ప్రయత్నము చేస్తారా?

శ్రీ జె. వెంగళరావు:— ప్రభుత్వ పాలసీ అది కాదు. దేశములో నిరుద్యోగ సమస్య ఎక్కువగా వుంది. అందువల్ల ఎక్స్‌టెన్షన్ సాధ్యమైనంతవరకు యివ్వకూడదని ప్రభుత్వ నిర్ణయము.

## CARS SUPPLIED TO MINISTERS AND OTHER OFFICERS

549—

*108 (2463) Q.—Sarvasri G. Thimma Reddy (Allagadda) and Badrivishal Pitti (Maharajgunj) :— Will hon. the Chief Minister be pleased to state :

(a) the number of state cars supplied to Ministers and other officers in Government Service in Hyderabad at present ; and

(b) the annual expenditure incurred by Government on every one of these cars during the last five years ?

Sri J. Vengal Rao :—

(a) State Cards allotted to the Ministers and the two presiding officers of the Legislature – 31

No State Car is allotted to any officer.

(b) The only expenditure incurred by Government incurred by Government on all the 31 cars is appended below.

EXPENDITURE

| | 1965-66 | 1966-67 | 1967-68 | 1968-69 | 1969-70 |
|---|---|---|---|---|---|
| | Rs. | Rs. | Rs. | Rs. | Rs. |
| 1. APY 6066 | 8129-68 | 5,940-5 | [illegible],090-37 | 9,081-02 | 3,917-29 |
| 2. DLF 4808 | ... | 4,734-29 | 7,2[illegible]7-32 | 6,169-75 | 5,239-81 |
| 3. DLJ 156 | ... | ... | 10,268-83 | 12,188-68 | 7,959-24 |
| 4. DLK 2123 | ... | ... | 5,039-35 | 7,454-17 | 3,784-66 |
| 5. ADX 999 | ... | ... | 17,273-77 | 14,101-81 | 6,600-60 |
| 6. APU 8119 | ... | ... | 17,871-55 | 12,574-13 | 12,016-62 |
| 7. APU 343 | 5,554-32 | 4,355-51 | 7,683-86 | 13,563-90 | 3,838-71 |
| 8. DLJ 5665 | ... | ... | 5,140-98 | 8,003-03 | 4,464-36 |
| 9. APY 1900 | 8,256-63 | 11,981-94 | 11,096-24 | 16,021-34 | 7,164-15 |
| 10. PNL 7685 | ... | ... | 7,528-60 | 5,777-29 | 631-93 |
| 11. APU 1763 | ... | 5,972-05 | 5,133-55 | 10,446-19 | 5,403-15 |
| 12. ADX 4667 | ... | ... | ... | 5,040-99 | 2,832-81 |
| 13. ADY 2800 | ... | ... | ... | ... | 807-46 |
| 14. ADY 2822 | ... | ... | ... | ... | 2,659-78 |
| 15. ADY 2799 | ... | ... | ... | ... | 1,003-50 |
| 16. ADY 2882 | ... | ... | ... | ... | 1,093-34 |
| 17. ADY 2833 | ... | ... | ... | ... | 1,359-59 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 18. ADY 2954 | ... | ... | ... | ... | 822-67 |
| 19. ADY 2847 | ... | ... | ... | ... | 637-62 |
| 20. ADY 2670 | ... | ... | ... | ... | 3,073-19 |
| 21. ADY 2817 | ... | ... | ... | ... | 1,429-06 |
| 22. ADY 2855 | ... | ... | ... | ... | 189-75 |
| 23. ADY 2888 | ... | ... | ... | ... | 911-86 |
| 24. ADY 2811 | ... | ... | ... | ... | 2,153-89 |
| 25. ADY 2889 | ... | ... | ... | ... | 1,300-56 |
| 26. ADY 2802 | ... | ... | ... | ... | 1,886-75 |
| 27. APU 1212 | 5,431-93 | 7,992-67 | 8,466-19 | 16,928-66 | 4,938-05 |
| 28. DLF 8578 | ... | 6,067-25 | 4,470-07 | 5,634-26 | 5,027-95 |
| 29. APU 1112 | ... | 10,44-03 | 5,649-34 | 6,032-83 | 4,696-10 |
| 30. ADX 9871 | ... | ... | ... | ... | 7,258-98 |
| 31. APY 2899 | ... | ... | ... | ... | 2,659-87 |

The answer is placed on the Table of the House.

శ్రీ ఆర్. మహానంద :— టేబుల్‌మీద పెట్టారు. అయితే ఎవరెవరికి ఎలాట్ చేసింది లేదు, ఫస్ట్ ఆయనకు 34 వేలు అన్నారు. ఏడవ ఆయనకు 43 వేలు అన్నారు.

శ్రీ జె. వెంగళరావు :— ఎవరికి ఎలాట్ చేసింది కూడా అందులో వుంది.

శ్రీ ఆర్. మహానంద :— లేదు. లేకపోయినందువల్లనే అడుగుతున్నాను. ఏడవ నెంబరు, తొమ్మిదవ నెంబరు, ఏ. పి. యు. 343, ఏ. పి. వై. 1900 ఎవరో చెప్పండి.

శ్రీ జె. వెంగళరావు :— ఏడవ నెంబరు కారు పంచాయత్‌రాజ్ మినిస్టర్ గారిది, ఆరవ నంబరు కారు అగ్రికల్చరల్ గారిది, తొమ్మిదవ నెంబరు కారుమున్సిపల్ అడ్మినిస్ట్రేషను మినిస్టరుగారిది.

గౌరవ సభ్యులు:— చాలా పెట్రోలు త్రాగివేసింది. . . .

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :— పొడుగు కార్లు. పొట్టికార్లు వాటినిబట్టి మినిస్టర్లు కూడా పెద్దవారు, పొట్టివారు అని వుంటారా? స్టేజి, ప్రిస్టేజి. కేడర్ కార్లనుబట్టి ఏమైనా వుందా?

శ్రీ జె. వెంగళరావు :— కారు ఎక్కే ప్రశ్న కాదు. గోపాలకృష్ణయ్యగారు బస్సు ఎక్కుతారు, ఆయన ప్రిస్టేజి తగ్గిందా? కారు ఎక్కితే ప్రిస్టేజి పెరుగుతుందని కాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఎందుకంటే, మినిస్టర్లకు మినిస్టర్లకు

వివాదము వచ్చినది, నాకు ఈ కారు యివ్వలేదుగనుక నేను తీసుకోను. నాకు ఆ కారు ఇస్తావా లేదా అని వాళ్ళలో వాళ్ళు వాదన చేసుకున్నారు. దానినిబట్టి అడుగుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు :— లేదండి. అట్లాంటి వాదన ఏమీ లేదు.

## RECOMMENDATIONS OF THE CENTRAL ADVISORY COMMITTEE

550—

*1559 Q.—Dr. T.V.S. Chalapathi Rao (Vijayavada-East):—Will hon. the Chief Minister be pleased to state :

(a) the number of cases in which the State Government has implemented the decisions of the Central Government in the 102 cases of Gazetted Officers which were decided by the Central Advisory Committee?

Sri J. Vengal Rao :— Out of 872 cases where Government of India gave their decisions on the advice of Central Advisory Committee (Gazetted Officers) in 115 cases the plea of the representationists have (partially or in whole) been accepted. Out of these cases in 106 cases orders of implementation have been issued.

డా. టి. వి. యస్. చలపతిరావు :— ఈ ప్రశ్నకు సమాధానము ఏమీ అర్థం కాలేదు. నేను అడిగిన ప్రశ్న ఏమిటంటే "the number of cases in which the State Government has implemented the decisions of the Central Government in the 102 cases of Gazetted Officers which were decided by the Central Advisory Committee." ఈ 102 లో ఎంతమందివి మీకు వచ్చాయి, వచ్చినవాటిలో ఎంతమందివి మీరు ఇంప్లి మెంటు చేశారు ఏవిధంగా యింప్లిమెంటు అనేది నా ప్రశ్నండి.

శ్రీ జె. వెంగళరావు .— ఇప్పుడు ఈ సెంట్రలు అడ్వయిజరీ కమిటీముందు గెజిటెడ్ ఆఫీసర్సు 872 మంది అప్లికేషన్సు పెట్టారు. వాటిలో 115 కేసులలో వారు పాజిటివ్ రికమెండేషన్సు చేశారు. ఆ 115 కేసులలో 106 కేసులను గవర్నమెంటు ఇంప్లిమెంటు చేసింది. 9 కేసులు పెండింగుగా వున్నాయి.

డా. టి. వి. యస్. చలపతిరావు :— ఈ ఎనిమిది పాయింటు ప్రోగ్రాము ఇచ్చిన నోటులోనే రెఫర్ చేసినవే 102 కేసులండి. మీరు 106 కేసులు ఇంప్లిమెంటు చేశామంటున్నారు. దానికి దీనికి కాంట్రడిక్షను ఉన్నట్లు ఉన్నది.

శ్రీ జె. వెంగళరావు :— అది పాతది. నేను లేటెస్టు ఫిగర్సు చెప్పుతున్నాను.

డా. టి. వి. యస్. చలపతిరావు :— హైకోర్టునుంచి సుప్రీమ్ కోర్టుకు ప్రభుత్వము వెళ్ళిందా లేకపోతే ఆ కన్‌సర్న్‌డ్ పార్టీస్ వెళ్ళారా సుప్రీం కోర్టులో ఎన్ని వున్నాయి?

శ్రీ జె. వెంగళరావు :— సుప్రీము కోర్టులో వున్నటువంటివి 6 కేసులు, 3 ఏమో గవర్నమెంటు పెండింగులో ఉన్నవి. మొత్తము తొమ్మిది. 115 కేసులలో 106 ఇప్పుడు గవర్నమెంటు ఇంప్లిమెంటు చేసిందండి.

డా. టి. వి. యస్. చలపతిరావు :— సుప్రీంకోర్టుకు వెళ్ళింది ఎవరు? ప్రభుత్వమా లేకపోతే అఫెక్టెడ్ పార్టీసా?

శ్రీ జె. వెంగళరావు :— నా దగ్గర ఆ ఇన్ఫర్మేషను లేదండి.

శ్రీ పూల సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం) :— 106 కేసులలో ఎన్ని ఆమోదించారు? ఎన్ని అమలు జరపమని ఇచ్చారు?

శ్రీ జె. వెంగళరావు:—115 కేసులలో వారు పాజిటివ్ రికమెండేషన్సు చేశారు వాటిలో 106 ఇంప్లిమెంటు చేశాము. 9 ఇంప్లిమెంటు చేయలేదు. తొమ్మిదిలో 5 ఏమో సుప్రీంకోర్టులో ఉన్నాయి. నాలుగు స్టేట్ గవర్నమెంటులో పెండింగుగా ఉన్నాయి.

శ్రీ టి. పురుషోత్తమరావు (వర్ధన్నపేట) :— మంత్రిగారు సెలవిస్తూ 115 కేసులు కేంద్ర ప్రభుత్వము రికమెండ్ చేశారని చెప్పారు. ఆ రికమెండ్‌చేసే సందర్భము ఏ విధంగా ఏర్పడిందో దయచేసి సెలవిస్తారా?

శ్రీ జె. వెంగళరావు :— ఇప్పుడు సెంట్రల్ ఎడ్వయిజరీ కమిటీ ముందు అప్లికేషన్సు పెట్టామని అన్నారండి. మళ్ళీ వారందరికీ అవకాశము ఇచ్చారు. యీ గజెటెడ్ అఫీసర్సు 872 మంది అప్లికేషన్సు పెట్టుకొన్నారు వారికి అన్యాయం జరిగిందని. దాంట్లో 115 కేసులలో వాళ్ళు చెప్పినదాంట్లో కొంత న్యాయము వున్నదని పాజిటివ్‌గా రికమెండ్ చేశారు. ఆ కేసులలో ఆ 115 కేసులలో 106 ఇంప్లిమెంటు చేశాము.

## TODDY TAPPERS CO-OPERATIVE SOCIETY, MADDIKUNT

515—

*1674 (B) Q — Sarvasri P. Madhusudan Reddy (Kama Reddy,) R. Bhoom Rao (Bodhan) and M. Srinivasa Rao (Banswada) :— Will hon. the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the people of Reddipet entered into the Toddy Tappers Co-operative Society, Maddikunta Village in Kamareddy taluk, in Nizamabad District by manipulation and captured it;

(b) whether it is a fact that an application was filed by the people of Maddikunta before the District Collector, Nizamabad (Co-operation) regarding this on 7-9-1968 and fresh elections were conducted on 10-9-68;

(c) whether it is a fact that though the Deputy Registar of Co-operative Societies recommended for renewal of licence in the name of newly elected President on 11-9-68, the Government interfered and issued orders in favour of the old committee;

(d) whether it is a fact that SriP. Madhusudhan Reddy, M.L.A.

Kamareddy has sent a letter dated 3-1-69 along with a representation from Sri G. Bala Gowd, the President of Maddikunta Toddy Tappers Co-operative Society, to the Hon'ble Minister for Co-operation; and

(e) if so, what action have been taken on the same?

Sri J. Vengal Rao :—

(a) 20 Tappers of Reddipet have been admited into Teddy Tappers Cooperative Society of Maddikunta.

(b) The answer is in the affirmative.

(c) The answer is in the affirmative.

(d) No such representation was received.

(e) Dose not arise.

PROMOTION OF TAHSILDARS AS DEPUTY COLLECTORS

552—

*867 (1445-x) Q.—Sarvasri P. Narasinga Rao (Huzarabad), G. Rajaram (Balkonda) and T. Purushothamrao :— Will the hon. Minister for Revenue be pleased to state:

(a) whther it is a fact that Junior Non-Gazetted Thasildars of Andhra were promoted as Deputy Colleotors between 1-1-1956 and 1-6-1961 in preference to senior Gazetted Tahsildars of Telangana;

(b) is it a fact that on representation of some Telangana Tahsildars, the Central Government asked the State Government to review these promotions according to common gradation seniority in the Tahsildars cadre and if so, when were these directives received by the State Goverument.

(c) is it a fact that the Additional Chief Secretary issued a circular in September, 1969 on the basis of the observations made by the Central Advisory Committee, asking the Heads of Departments and Secretaries to Government not to regularise services of Junior Andhra employees adversely affecting the service conditions of senior Telangana Employees; and

(d) is it also a fact that inspite of all these facts the State Government issued confirmation orders of some of the Junior Andhra Deputy Collectors, in December, 1969 with a view to push them into I. A. S. cadre and selection grade against the directives of Government of India?

The Minister for Revenue (Sri P. Thimma Reddy) :—

(a) Initially temporary promotion of Tahsildars during the period from 1-11-'56 to 31-12-'60 were made from lists which were separete for Andhra and Telangana areas. Subsequently the temporary appointments were regularised in consutation with the Andhra Pradesh Public Service Commitsion.

(b) Yes. The direction of the Government of India to review

promotions to the grade of Deputy Collectors with reference to the revised Common Gradation List of Tahsildars was received in November 1969; the Common Gradatian List with reference to which the review is to be made was published in December, 1970.

(c) The Government ordered in September, 1969 that regularisation of services of junior Andhra employees in relaxation of the normal rules should be avoided if it adversely affects the service conditions of the senior allocated employees.

(d) In December, 1969, Government confirmed 1? Deputy Collectors on tentative basis. As a result ot these, 18 Deputy Collectors, three from Andhra and two from Telangana (who would not otherwise have been eligible) became eligible for consideration for inclusion in the Select List for the I. A. S., the rest being direct recruits who have not completed eight years of service or retired persons. All the 18 Deputy Collectors were eligible for such confirmation under the normal rules and no special privilege was conferred on them by such confirmation in the State Civil Service.

శ్రీ పి. నరసింగరావు:— అధ్యక్షా, దీనికి సమాధానము చెప్తూ, అడిషినల్ ఛీఫ్ సెక్రటరీగారు సర్క్యులర్ ఇస్యూ చేసిన మాట వాస్తమని అన్నారు. కాని సర్క్యులర్ ఇస్యూచేసిన తరువాత కూడ నార్మల్ రూల్సును రిలాక్సుచేసి ఎంతమందికి ప్రమోషన్ ఇచ్చారో సెలవిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—ఎంతమందిని రీలాక్సు చేశారో ఆ డీటెయిల్సు నా దగ్గర లేవు.

Because this has been done in consultation with the Public Service Commission.

శ్రీ పి. నరసింగరావు:— అధ్యక్షా. పబ్లిక్ సర్వీసు కమిషన్ ప్రసక్తి అందులో రాదు. ఎందుకంటే స్టేట్సు రీఆర్గనైజేషన్ యాక్టు క్రింద, ఈ క్వేషన్ ఆఫ్ పోస్టుల క్రింద. ఇంటిగ్రేషన్ ఆఫ్ పోస్టుల క్రింద ఏ వైతే రూల్సు ఫ్రేమ్ చేశారో దానికి అనుగుణంగా ప్రభుత్వము చేయలేదనే ఉద్దేశంతో ప్రశ్న వేయబడింది. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఎక్కడ వస్తుంది? ప్రభుత్వము వాటిని ధిక్కరిస్తూ రూల్సుకు వ్యతిరేకంగా ఆ ప్రమోషన్సు ఇచ్చారు, కన్‌ఫర్మేషన్సు ఇచ్చారు. టెంపరరీ ప్రమోషన్సు అని స్టేట్ గవర్నమెంట్ నుంచి మీరు సర్వీసు కమిషన్‌కు రెఫర్ చేయడం అయింది. అందువల్ల ఆవిధంగా చేసిన కేసులు మీరు సెలవివ్వడంలో అర్థం ఏమి ఉన్నది?

Sri P. Thimma Reddy :— Sir, if it is not inconvenient I can read a few of these details.

Mr. Speaker :— What time will it take ?

Sri P. Thimma Reddy :— There are 8 pages.

Mr. Speaker :— It will take a long time. If the hon. Members want the entire information, the Minister will place it on the Table of the House.

శ్రీ పి. నరసింగ రావు :—రేపు మళ్లీ దీనిమీద అవకాశము ఇవ్వాలని కోరుతున్నాను. అది చదివిన తరువాత సప్లిమెంటరీస్ వేయడానికి.

Mr. Speaker :— No, how can I do it do it. The question is answered for to-day, You want some more information. He is prepared to furnish. It will take 20 to 25 minutes to read the entire thing. I am asking him to lay it on the Table of the House.

శ్రీ కె. గోవింద రావు (అనకాపల్లి) :—ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో డిప్యూటీ కలెక్టర్ పోస్టులు ఖాళీలు ఎంతకాలము నుంచి ఉన్నాయి? అవి ఎందుకు ఫిలప్ కాలేదు? ఎప్పుడు అవుతాయి?

Sri P. Thimma Reddy :— Sir, this thing should have been done a long time back. There are several posts of officers unfilled and a lot of work is getting disturbed. What is happening is when these things are pushed forward, somebody goes to Court or makes a representation or goes to Delhi some directions come - all these things are happening. That is why, to avoid any suspicion or allegations, Government have perforce to delay these things.

శ్రీ ప్రగడ కోటయ్య:— అధ్యక్షా ఈ తాశిల్దార్సు విషయంలో ఈ కామన్ గ్రేడేషన్ లిస్టు అసలు తయారైందా? రెండవది, ఇక్కడ డైరెక్టుగా రిక్రూట్, అవుతారు తాశిల్దార్సు. ఆంధ్రలో దిగువనుండి పైకి వస్తున్నారు. వచ్చినప్పుడు వీళ్ల సర్వీసును కన్సిడర్ చేసేటటువంటి సందర్భములో ఏ బేసిస్ తీసుకొంటున్నారు? అందువల్లనే ఆంధ్రులకు ప్రమోషన్సు రావడం లేదు. అనేటటువంటి ఆరోపణ ఆందోళన ఉంటున్నది. ఈ విషయం వివరంగా చెప్పుతారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:— నిజంగా చెప్పవలసిన విషయమే. ఆంధ్ర పద్ధతిలో ప్రమోషన్సు వచ్చినప్పుడు, అసలు రెగ్యులర్ పోస్టులు ఇన్ని అని ఉంటాయి. దాని ప్రకారంగా ఖాళీ పెడితే చేస్తున్నారు. లేక పోతే చేయడం లేదు. అవసరాన్ని బట్టి ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం పర్మనెంటు పోస్టులు ఇన్‌క్రీజ్ చేస్తారు. ఎందుకంటే ఎంతకాలము టెంపరరీగా పెడితే అంతకాలము ఇంక్రిమెంట్సు. పెన్షన్ గవర్నమెంటుకు తగ్గుతుంది అని ఎకానమీగా చేయడం ఆంధ్రలో వాడుకగా వస్తుంది. అందువలన చాలామందిని ఎప్పుడో రెగ్యులరైజ్ చేయవలసిన వాళ్ళను టెంపరరీగా పెట్టడము 5 ఏళ్లు, 6 ఏళ్లు. 7 ఏళ్లు, 8 ఏళ్లు పెట్టడం ఇటువంటి దౌర్భాగ్యమైన పని జరుగుతూవచ్చింది. రెండవది ప్రొబేషన్ అనేదిఒకటి పెట్టి చాలా కాలంగా వాళ్ళను అట్టే పెట్టడం జరుగుతున్నది. కాని తెలంగాణాలో ఆ విధంగా లేదు. రిక్రూట్ అయిన నాడే ప్రొబేషన్, రెగ్యులరైజేషన్ అన్నీ ఉన్నట్లు ఉన్నది ఇక్కడ. ఈ సౌకర్యము ఆంధ్రలో లేకపోయింది. ఎప్పుడైతే రెండు ప్రాంతాల మందికి కామన్ గ్రేడేషన్ లిస్టు తీసుకొని వచ్చారో అప్పుడు those who should have been juniors to some officers of that side have become seniors from this side ఆ ఇబ్బందులు ఉన్నాయండి.

శ్రీ ప్రగడ కోటయ్య:—ఈ దుస్థితి తొలగటానికి ఇక మార్గం ఏమిలేదా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:— ఆ స్థితియేలేదు. ఇక దుస్థితి ఎక్కడనుంచి వచ్చింది? ఇప్పుడు అంతా ఒకటిగానే ఉంది.

శ్రీ ప్రగడ కోటయ్య :—ఒకటిగా ఎట్లావుంది?

Sri P. Thimma Reddy :— Now the recruitment, porbation, regularisation and other things are equal to all. If any advantage or disadvuatage has been there, it was prior to integration.

శ్రీ టి. పురుషోత్తమరావు :— ఎందుకు మంత్రిగారు జవాబు చెప్పలేదు. 1-11-1956 - 31-6-1961 తేదీల మధ్యకాలంలో తెలంగాణా ప్రాంతమునకు చెందిన సీనియర్ గెజిటెట్ తహశీల్దార్లకు బదులుగా ఆంధ్రప్రాంతమునకు చెందిన జూనియర్ నాన్‌గెజిటెడ్ తహశీలుదార్లు డెప్యూటీ కలెక్టర్లుగా ప్రమోషన్ చేయబడినవిషయం వాస్తవమేనా? అన్నదానికి మంత్రిగారు చెప్పలేదు.

Sri P. Thimma Reddy :— I need not answer that part of it. I have given those things. Those are coming in supplementaries I am placing all these answers before the members tomorrow. If you want I can read the relevant portion. The Government have taken into consideration all the relevant criteria and have equated the posts of Tahsildars cf Andhra with Tahsildars of Telangana. The equation of posts is not within the purview of this Government. The problems relating to preparation of common gradation list cf Tahsildars and their promotion to the posts of Deputy Collectors were examined in detail and finally, the Government decided as follows - that a common gradation list of Tahsildars as on 1-11-56 with reference to the dates of regularisation cf their services, and commencement of probation as Tahildars be prepared in the first instance.

శ్రీ ఆర్. మహానంద:— ఇప్పుడు ఇబ్బంది చిక్కు ఎక్కడ వస్తున్నదంటే ఆంధ్రలో పోస్టులుబట్టి మనుష్యులను ఏర్పాటుచేశారు. తెలంగణాలో మనుషులనుబట్టి పోస్టులు ఏర్పాటుచేశారు. తెలంగాణాలో ఆ మనిషి సర్వీసులోవుంటే, హి ఈజ్ డీమ్డ్ టు బి కన్‌ఫర్మ్‌డ్. ఆంధ్రలో వారు 10 సం.లు సర్వీసులో ఉన్నప్పటికీ ఆ పోస్టులకు కన్‌ఫర్మేషన్ ఉండదు. ఇక్కడివారికి హైపవర్ కమిటీపెట్టి వారి గ్రీవెన్సెస్ రిప్రజెంట్ చేసుకొని వారికి ఉన్న అన్యాయాలు తొలగించుకోడానికి అవకాశం కలుగజేశారు. ఆంధ్రలోని ఎంప్లాయీస్‌కు అటువంటి అవకాశం లేదు. ఈ ఎనామలీ పోగొట్టి ఎపుడు యీ పోస్టులు అన్నీ ఫిలప్ చేస్తారు?

Mr. Speaker:—Government has neither satisfied the people of Andhra nor the people of Telangana,

శ్రీ ఎస్. వేమయ్య:— ఇప్పుడు రెండు ప్రాంతాలలో ఉన్నటువంటి విధానం ఒకటిగా చేయటానికి కామన్ గ్రెడేషన్ లిస్టు తయారుచేయటం అన్నది ఉంటుంది కదా. ఈ కామన్ గ్రెడేషన్ లిస్టు ఉన్నప్పుడు రెండు ప్రాంతాలలో వేరువేరుగావుండే పద్ధతి పోవటానికి ఎందుకు ఇంత ఆలస్యం అయినది? తహశీల్‌దార్స్ లిస్టు అన్నది కాల్‌ఫర్ చేయటంతప్ప, గత ఐదారు సంవత్సరాలనుంచి లిస్ట్ ఆఫ్ పేనల్ మీరు ఎప్రూవ్ చేయకుండా అల్లాగే పడేసిపెట్టి ఉన్నారు. దానికి కారణం ఏమిటి?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—కోర్టులకు పోవటంవల్ల, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు రిప్రజంట్ చేయటం వల్ల కొత్తగా తహశీల్ దార్లను కన్‌ఫరమ్ చేయటము, కొత్తగా డిప్యూటీ కలెక్టర్లను కన్‌ఫరమ్ చేయటం చాలా డిలే అయింది. ఇపుడు.

రీజినల్‌వైజ్‌గా ఎక్కడ వచ్చే పోస్టులకు సంబంధించి అక్కడ రీజినలైజ్ చేయకూడదా అనే మాట కూడ ఉంది. అది కూడ కన్‌సిడరేషన్‌లో ఉంది.

శ్రీ కె. గోవిందరావు:—ఇప్పుడు డిప్యూటీ కలెక్టర్ వేకెన్సీలు చాలా కాలం నుంచి భర్తీ కాకుండా ఉన్నవి గాని, టెంపరరీగా పని చేస్తున్నవి గాని – వీటిని భర్తీ చేయటం గాని, కన్‌ఫరమ్ చేయటం గాని ఎప్పుడు జరుగుతుంది? ఎప్పటిలోగా జరుగుతుందో స్పెసిఫిక్‌గా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. తిమ్మారెడ్డి:—ఇది వెనక్కుపోతే బావి, ముందుకుపోతే చెరువు-విధానంగా ఉంది. ఏదైన చేసినామా– చూడండి, చూడండి అన్యాయం జరిగింది అని చెప్పటానికి ఆగంతం చేసే దానికి కొంతమంది ఉన్నారు. అందువల్ల చేసే పని సక్రమంగా చేస్తాము. వీలైనంతవరకు ఎవరిచేత ఇది సరిగా లేదు అని అనిపించుకోకుండా వుండేటట్లు చేస్తామని మనవి చేస్తున్నాను. అందువల్ల కొంచెం ఆలస్యం అవుతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—ఒకరు ప్రొబేషన్ పూర్తి అయి, 14 సం. లు తహశీల్‌దారుగా ఆ పోస్టులో. ఆ గ్రేడులో ఉన్నాడు. మంత్రి ఆయన మంచివారు అని చెప్పినారు. గవర్నమెంటు ఆఫీసర్స్ ఆయన మంచివారని చెప్పారు. రికార్డు బాగా వుంది. కాని స్టాగ్నేషన్ మాత్రం అట్లాగే వుంది. అట్లా వుండటానికి కారణం ఏమిటో మనవిచేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—కొంతమంది తహశీల్‌దార్లు ఫస్ట్‌క్లాస్ కలెక్టర్స్‌గా ఉండదగిన మనుషులు ఉన్నారు. కాని ఖర్మ ఈ రూల్సు, రెగ్యులేషన్స్....

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అంటే వారు మన గవర్నమెంట్‌లో వుండటం ఖర్మంటారా ? ఈ గవర్నమెంట్‌లో ఉద్యోగం చేయటం వారి ఖర్మ అంటారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—కొంతమంది పుట్టటమే దేశానికి ఖర్మ.

శ్రీ ప్రగడ కోటయ్య:—మన పొలిటికల్ పర్పస్‌కోసం ఆఫీసర్స్‌ను ఈ విధంగా శాక్రిఫైస్ చేయమనా మన పాలసీ?

Sri P. Thimma Redddy:—It is wrong and wrong because there is no political purpose in this. తెలంగణాలో రాయలసీమలో ఆఫీసర్స్‌కు అన్యాయం జరిగింది అని అనిపించుకోకుండా మనం చేయాలని ప్రయత్నం చేస్తున్నాము.

## COMPLAINTS AGAINST PATWARIES OF LINGAL AND BANAL VILLAGES

553—

*865 (1445-G) Q.—Sri P. Mahendranath (Achampet) :— Will the hon. Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that the complaints about the misappropriation of land revenue and misuse of powers filed by the ryot

against the patwaries of Lingal and Banal villages are pending with the Tahsildar, Achampet in Mahbubnagar district since last two years; and

(b) if it is ture what are the reasons for unde deldy in the dispossal of the said long pending cases ?

Sri P. Thimma Reddy :—

Clause (a):— The allegations of misappropriation of land revenue etc., were not proved against the Patwari of Banal village. As regards the Patwari of Lingal village, it was reported that he embezzled an amount of Rs. 685-04 P. The amonnt was realised also. A criminal complaint was filed against him in the Judicial First Class Magistrate's Court. The term of this patwari has expired on 12-6-1969 and hence he was removed from Office from that date.

Clause (b) :— Does not arise.

శ్రీ మహేంద్రనాథ్:—రెండవ గ్రామం పట్వారీ గురించి ఇంతవరకు చర్య తీసుకోలేదు, దయచేసి ఆ విషయం చెప్పాలి.

శ్రీ పి. తిమ్మారెడ్డి:—ఆయన ఉద్యోగం నుంచి పోయాడు.

## RAIN GAUGES

554—

*227 (1308) Q.— Sarvasri T. C. Rajan (Palamaner) and D. Venkatesam (Kuppam) :— Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether the Government propose to set up a rain gauge in the headquerters of each firka ; and

(b) if not, the reasons therefor

Sri P. Thimma Reddy :—

Clause (a) : No Sir,

Clause (b) : As it is considered that recording of daily rainfall at the rain guage if it is located at firka headquarter is not possible for the Revenue Inspector in view of the fact that he would be on tour during major part of the month.

శ్రీ డి. వెంకటేశం:—రెవిన్యూ ఇన్స్పెక్టర్ టూర్ చేసినంత మాత్రమున తెలియను. ఆయనకు రీడింగ్‌కు ఏదైనా పరికరము నల్లయి చేస్తారా? అతడు ఏ విధంగా తమకు రిపోర్టు అందజేయాలి?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—రెయిన్ గేక్ అంటే ప్రతి దినం పడిన వర్షాన్ని రీడింగ్స్ తీసుకొని మళ్లీ దానిని తయారుచేసి పెట్టాలి. అసలు ఇపుడు ఉన్నటువంటి రెయిన్ గేజస్ చాలవు. చాలా కావాలి. There is a proposal to have one at Samithi headquarters and at police stations also. ప్రత్యేకంగా రాయలసీమ వారికి అనుభవం ఉంటుంది. ఒక గ్రామంలో వర్షంపడితే ప్రక్క గ్రామంలో వర్షంపడదు. గవర్నమెంట్ నిర్ణయాలు అన్నీ — తాలూకా ఆఫీసులో ఉన్న రెయిన్‌గేక్ బట్టి చూసి — ఇక్కడ ఇన్ని అంగుళాలు వర్షం పడింది అంటారు. అంతా వర్షం పడి ఆ రెయిన్‌గేజ్ ఉన్నచోట్ల వర్షం పడకుండాపోతే అది కరువు. తాలూకా అంతా వర్షం లేకుండా ఉంటే, రెయిన్‌గేక్ ఉన్నచోట వర్షం పడితే అది బాగుంది —

అది ఇపుడున్న విధానము. నేను దీనినిగురించి కొంచెం కదిలిస్తున్నాను. Whether it is posslbie to have a rain gauge for every village to make it cheap, I would even request the Postmaster or the officers to look after these things. Something has to be done in this regard. We need have more and more rain gauges.

శ్రీ పి. సుబ్బయ్య:—ఫిర్కాలో విలేజిలెవెల్ వర్కర్ హెడ్‌క్వార్టర్స్ ఉన్నది. ఫిర్కా హెడ్‌క్వార్టర్స్‌లో విలేజ్ లెవెల్ వర్కర్ ఉంటారు కాబట్టి అతనికి యీ బాధ్యత అప్పగిస్తే బాగుంటుంది కదా. దానిని ఒప్పు కొంటారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:— విలేజ్‌లెవెల్ వర్కర్‌కూడా టూరింగ్ ఆఫీసర్‌యే. మీ ఉద్దేశ్యంబట్టి ఆయన ఎక్కడా తిరగటం లేదన్నమాట.

శ్రీ పి. సుబ్బయ్య:— విలేజ్‌లెవెల్ వర్కర్ ఆ హెడ్‌క్వార్టర్స్‌లో ఉంటారు. అతడు అక్కడ వర్షం పడిందా, లేదా అన్నది తెలియ జేస్తాడు. ఇపుడు కొన్ని కల్లీ డ్రాట్ ఎఫెక్టెడ్ ఏరియా అని అవుతుందా అన్నది రెయిన్‌ఫాల్‌బట్టి వర్గీకరణ చేయటం జరుగుతుంది. ఏది బాక్‌వర్డ్ ఏరియా అన్నది రెయిన్‌ఫాల్‌మీద ఆధారపడి జరుగుతుంది. చాలామంది కలెక్టర్స్‌కూడ దీనిని సిఫార్సు చేశారు.

మిస్టర్ స్పీకర్:— మంత్రిగారు మీకంటె ముందుకు పోయి చెప్పారు. మీరు విలేజిలెవెల్ వర్కర్స్ ఉండేచోట పెట్టమంటున్నారు. మంత్రిగారు ప్రతి విలేజ్‌లో ఉండటానికి ఆలోచిస్తా మంటున్నారు.

Mr. Speaker : He says for every village there should be R gin guage- He is saying that there is a necessity for having rain guage in every village.

Sri Poola Subbiah : What is the action taken ?

Mr. Speaker :—He is prepared the consider it.

శ్రీ కె. మునుస్వామి (సత్యవేడు) :—విలేజెస్‌లో ఎవరు తీస్తారనేది అను మానం వస్తున్నది, హైస్కూల్ ఉన్న ప్రతిచోట పెట్టినట్లయితే హెడ్‌మాస్టర్ అక్కడ వుంటాడు, స్టూడెంట్స్‌కు అవసరం. కాబట్టి హైస్కూల్ ఉన్న విలేజ్‌లో పెట్టడానికి ఆలోచిస్తారా?

మిస్టర్ స్పీకర్:—పోస్ట్ ఆఫీస్ వుండే విలేజెస్ అన్నిటిలో పెడదామని అంటున్నారు.

శ్రీ ప్రగడ కోటయ్య:—వర్షాధారం లేనిచోట వర్షాలు ఏవిధంగా పడుతున్నాయి దానిని ఆధారం చేసుకొని భూమిశిస్తు రిబైక్ చేసేదానికి ప్రయత్నం చేస్తారా? వరు సగా రెండు మూడు సంవత్సరాలకాలం వర్షాలు పడనటువంటి ప్రాంతాలు ఉన్నాయి. వాటిని సెపరేట్ బాచ్‌గా ట్రీట్ చేసి భూమి శిస్తు మంచి మినహా యిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి:—వివరాలతో కూడ కోశెంట్‌గా వ్రాసియిస్తే చూస్తాను.

## PROMOTIONS OF MUNICIPAL EXECUTIVE ENGINEERS

555—

*1664-(N) Q—Sarvasri N. Ramachendra Reddy, P. Narsinga Rao and T. Purashotham Rao :—Will the hon. Minister for Municipal Administration be pleased to state :

(a) whether it is a fact that there is a High Court and also a Supreme Court judgment regarding promotion of Municipal Executive Engineers: and

(b) what is the stage of implementation of the jndgement ?

The Minister for Municipal Administration (Sri N. Chenchurama Naidu) :—

(a) Certain Excutive Engineers filed two Writ Petitions in the High Court of Andhra Pradesh and the Court delivered its judgment. The Government are not aware of any judgment of the Supreme Court regarding promotion of Municipal Executive Engineers.

(b) The judgment has since been implemented.

శ్రీ పి. నరసింగరావు:—హైకోర్టు జడ్జిమెంట్ ఏ తేదీన వచ్చినది? ఇంప్లిమెంటేషన్ ఏ తేదీన జరిగింది తెలవిస్తారా?

శ్రీ ఎన్. చెంచురామానాయుడు:—హైకోర్టు జడ్జిమెంట్ మూడు సార్లు వచ్చినది. లాస్ట్ జడ్జిమెంట్ 25-9-70. అది వచ్చిన తరువాత యింప్లిమెంట్ చేశాము. లాస్ట్ జడ్జిమెంట్ యిప్లిమెంట్ చేసినది 11-1-71.

శ్రీ టి. పురుషోత్తమరావు:—ఎక్జిక్యూటివ్ యింజినీర్ను గురించి వచ్చిన జడ్జిమెంట్ యొక్క సారాంశం ఏమిటి? దానిలో మీరు యింప్లిమెంట్, చేసిన వివరాలు, డేట్స్ చెప్పండి.

శ్రీ ఎన్. చెంచురామనాయుడు:—కొంతమంది యింజనీర్స్, రెంపరరివాళ్లను రివర్టు చేసి కొంతమందిని ఎలిజిబిల్‌టీ ఉన్నవారిని ప్రమోట్ చేయమన్నారు.

శ్రీ టి. పురుషోత్తమరావు:—హైకోర్టు జడ్జిమెంట్. ఏ తేదీ నుంచి ఏ ఏ ఉద్యోగి ప్రమోట్ అయినారు?

శ్రీ ఎన్. చెంచురామనాయుడు:—వారి మొదటి సర్వీస్ డేట్ నుంచి ప్రమోట్ చేయడం జరిగింది. తేదీలు లేవు. ఒక్కొక్కరికి ఒక్కొక్క డేట్ ప్రకారం యిచ్చాము. ఆర్డరు కూడ యిస్యూ చేశాము.

## BUILDING COLLAPSED DUE TO RAINS

556—

*824 Q.—Smt. J. Eshwari Bai (Yellareddy) and Sri T.C. Rajan: Will the hon. Minister for Municipal Administration be pleased to state :

(a) the number of buildings collapsed during the rains in September, 1970 in the twin cities of Hydarabad and Secunderabad

(b) what is the total number of casualities during the said period : and

(c) what are the preventive measures taken by the Special Officer to pull down the old diapidated buildings ?

Sri N. Chenchu Rama Naidu :—

a) 4000 houses and 200 huts damaged including the partially or totally collapsed structures.

b) 57 persons are reported to have died and 20 persons are reported to be missing.

c) Out door staff of the Municipal Corporation of Hyderabad have been instructed to make a note during their rounds and report to the City Planner Municipal Corporation of Hyderabad about the dilapidated structure and accordingly 402 old and dilapidated structures were pulled down. In the case of less dangerous buildings, the owners and tenants have been requested to get them repaired immediately. In the case of about half a dozen buildings the owners or tenants who felt their interests were Jeopardized, on account of issue of notices by the officers concerned of the Municipal Corporation went to the Court and the Municipal corportion was restrained from pulling down the dilapidated structures.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— చచ్చిన కుటుంబాల వారికి కంపేన్సేషన్ యిచ్చారా?

శ్రీ ఎన్. చెంచురామానాయుడు:— ఎర్నింగ్ మెంబర్స్‌కు వెయ్యి రూపాయల లెక్కన, యితర మెంబర్స్‌కు వెయ్యి రూపాయల కన్న తక్కువ ఆ లెక్కన యివ్వడం జరిగింది.

## UPGRADiNG OF PUNGANUR HOSPITAL

557—

*599 (1331) Q.—Sri T. C. Rajan :—Will the hon. Minister for Health & Medical be pleased to state :

(a) whether the Government has received any representation on 2-10-1969 from Sri C. Nagaraj Naidu to upgrade the Punganur Hospital, Chittoor district ;

(b) is it also a fact that the Government has been requested to post a Lady Doctor to the above hospital : and

(c) if so, the action taken on the same ?

The Minister for Health and Medical services (sri Mohd. Ibrahim Ali Ansari) :—

(a) Yes, Sir,

(b) Yes, Sir,

(c) The Government Dispensary, Punganur was upgraded into a 10 bedded Hospital and also a post of Woman Asst. Surgeon was sanctioned.

Sri R. Mahananda : Is there any phased programme to develop the Taluk Head Quarters Hospital ?

Sri Mohd. Ibrahim Ali Ansari : There is a programme to develop Taluk Hospitals. The minimum bed-strength of each Taluk Hospital is 30 and we are trying to upgrde to the extent possible.

Sri D: Venkatesham : Some representation has been made for the posting of a Lady Doctor there. Whether it has been filled up or not ? If so, when ?

Sri Mohd. Ibrahim Ali Ansari : It has. Already I have mentioned that the Lady Doctor's post has been sanctioned.

## NEW HOSPITALS AND RURAL DISPENSARIES

558—

*604 (1416) Q.—Sri Ch. Vengaiah (Put by Sri A. Madhava Rao) :—Will the hon. Minister for Health and Medical be pleased to state :

(a) the number of hospitals and Rural dispensaries sanctioned in 1967, 1968 and 1969;

(b) what are the conditions imposed by the Government for starting a hospital or a rural dispensary ; and

(c) whether there is any proposal to open a hospital in Bestavarapet village in Kurnool district?

Sri Mohd. Ibrahim Ali Ansari :—

(a)

| Year | Allopathy | Indian Medicine and Homoeopathy |
|---|---|---|
| 1967—68 | Nil | 4 |
| 1968—69 | Nil | Nil |
| 1969—70 | 1 | 3 |
| | | one 20 bedded Ayurvedic Hospital at Vijayawada. |

(b) Allopathy —— No conditions.

## INDIAN MEDICINE AND HOMOEOPATHY

Government regular dispensaries of Indian Medicines and Homeopathy are opened in such of the rural areas where there are no other medical facilities available within a radius of 5 miles and where there is a population of 4,000 and above. The places for opening of the dispensaries are selected on the basis of the information furnished by the Block Development Officers and Secretaries of Zilla Parishads in the Proposals submitted by them for opening of dispensaries.

2. Government Hospitals are opened on the basis of represenn tations and popular demand for opening of a hospital of india-

Medicines and Homoeopathy. Preference will be given to such a locality where there are no hospitals of Indian Medicines and Homoeopathy with In-patient ward facilities and where donation of buildings, beds, furniture etc. are offered by the panchayat and the general Public of that village.

(c) Allopathy —No. Sir.

Indian Medicine and

Homeopathy — No Sir.

శ్రీ ఎ. మాధవరావు :— రూరల్ డిస్పెన్సరీస్ పెడుతూ యున్నారు. అక్కడ మందులు లేవు, సంవత్సరాల పొడుగునా అని తెలుసునా?

Sri S. Vemayya :— May I know Sir, whether the Government have got any scheme prepared so far to establish the rural dispensaries? Whether it is a fact that the Government has prepared a list ? What are the steps that have been taken to set up rural dispensaries in the State ?

Sri Mohd. Ibrahim Ali Ansari :— Sir, as it is we do not have any phased programme for setting up rural dispensaries. Wherever the demand is made, and where it is felt it is necessary we are trying to open.

శ్రీ ఎ. మాధవరావు: — డిస్పెన్సరీస్ పెడుతూ యున్నారు. సంవత్సరాల తరబడి మందులు ఉండడం లేదు. డాక్టర్లు జీతాలు తీసుకోవడం, అక్కడ ఉండడం తప్ప యింకొకటి ఏమిజరగడం లేదు. దానిని ఆలోచించడం లేదు.

శ్రీ మహమ్మద్ యిబ్రహీం ఆలీ అన్సారీ:— డిస్పెన్సరి పెట్టినాక మందులు ఎట్లాగైన సప్లయి చేస్తాము.

Sri A. Madhava Rao :—No, Sir. I am saying that with personal knowledge. There are no medicines since one year.

श्रीमती ईश्वरी बाई :- ग्रामों में और तालुकों में ब्लॉक होते है। ब्लाकवाइस छोटे छोटे दवाखाने रखे तो लोगों को सहूलत हो सकती है। वहाँ एक ही हास्पिटल होता है और लोगों का दूर दूर से आने में दिक्कत होती है। वहीं तो यूनानी दवाखाने रखे जाये तो लाभदायक हो सकता है।

श्री इबराहीम अली अनसारी :- जहाँ तक होसके प्रोवाइड कर रहे हैं।

Sri G, Venkat Reddy :— (Parachur) I came to know that the Doctors who are working in rural dispensaries are not getting their salaries for the last six months in Ongole District, Parchur area. I received a letter yesterday from the concerned Doctor also. Whether the Government is prepared immediately to pay the salaries ?

Sri Mohd. Ibrahim Ali Ansari :— There was a general Com-

plaint that Doctors are not getting their salaries. This time we have reduced amounts. I think by this time, the amounts might have been paid.

Sri D. Venkatesam :— The Minister was pleased to inform while answering (b) that wherever there was a demand, the Government was prepared to open this sort of dispensaries. How many applications are received requesting the Government to open this sort of rural dis pensaries in the State ?

Sri Mohd. Ibrahim Ali Ansari :— I don't have that information on hand. It is not possible for the Government to accept and open dispensaries in all the places asked for.

## MURDER IN GATTUPAL VILLAGE

559—

*1673 (S) Q.— Sri C. Janga Reddy (Parkal) :— Will the hon. Minister for Home be pleased to state :

(a) whether it is a fact that one Sri Sarva Reddy had been murdered by local communists on 10-10-1969 in Gattupal village, in Nalgonda Taluk, Nalgonda District; and

(b) if so, whether any case has been launched ?

Sri J. Vengal Rao :—

a) No, Sir, it was not a case of murder, but a case of suicide.

b) A case was registered in Cr. No. 58/69 of Narayanapur Police Station and investigated. The body was sent to Headquarters Hospital, Nalgonda for P. M. Based on the medical opinion and the evidence available, the case was finally referred as suicidal death. The enquiry by Crime Branch C. I. D. has also confirmed this finding of the local police.

శ్రీ ఎ. మాధవరావు:— పోస్టు మార్టం ఎగ్జామినేషను చేశారా?

శ్రీ జె. వెంగళరావు:— జిల్లా హెడ్ క్వార్టర్సు హాస్పిటలులో పోస్టుమార్టం ఎగ్జామినేషను చేశారు. వారు యిది సూసైడ్ అని కన్ఫరం చేశారు.

## FIRING IN NALGONDA TALUK

500—

*1075 Q.—Sri N. Raghava Reddy (Nakrekal) :— Will the hon. Minister for Home be pleased to state :

(a) the action taken on the firing resorted to by R. Sankar Reddy and Ogadam Venkatarao on 15th and 16th February 1970 on the villagers of China Narayanapuram and Seribavigundem, Suburbs of Yellareddigudem and Chervugattu in Nalgonda Taluk;

(b) whether the Guns of the said persons have been seized: and

(c) if so, when ?

Sri J. Vengal Rao :—

a) One complaint from Sarvasri Gujjala Linga Reddy and Allugubelli Narsi Reddi, a case has been registered in Cr.No. 37/70 under sections 147, 148, 341, 323 read with 149, I. P. C. at Chityal Police Station. The case has been charged and is pending trial.

(b & c) Only one S. B. B. L. Gun duly covered under an Arms Licence was used in the incident and it was seized on 3-8-1970

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు:— ఆ తుపాకులకు లైసెన్సులున్నాయా? లేక పోతే వారి మీద అంతకుముందే ఎందుకు చర్య తీసుకోలేదు?

శ్రీ జె. వెంగళరావు:— లైసెన్సు వున్నది. లైసెన్సు వున్న తుపాకి ఉపయోగించారు. దానిని సీజ్ కూడా చేశామని చెప్పాను.

## CASES UNDER PREVENTION OF CRUELTY TO ANIMALS ACT

561 —

*1076 Q.—Sri M. Venkatanarayana (Eluru) :—Will the hon. Minister for Home be pleased to state :

(a) The District wise number of cases filed so far since 1960, when the Prevention of Cruelty to Animals Act came into force;

(b) the amount of fine collected ; and

(c) the number of persons arrested ?

Sri J. Vengal Rao :—The answer is laid on the Table of the House.

## ANSWER TO LA. Q. NO. 1076 (STARRED) [*561] BY SRI M. VENKATANARAYANA, M.L.A.

| S. No. | Name of the District. | No. of cases filed so far since 1960, when the prevention of cruelty to Animals Act came into force. | Amount of fine collected. | No. of persons arrested. | Remark |
|---|---|---|---|---|---|

| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
|---|---|---|---|---|---|
| | | | Rs. | | |
| 1. | Vizag North | 1 | 20-00 | 1 | |
| 2. | Vizag South | Nil | Nil | Nil | |
| 3. | East Godavari | 2 | 5-00 | 2 | |
| 4. | West Godavari | Nil | Nil | Nil | |
| 5. | Krishna | Nil | Nil | Nil | |
| 6. | Guntur | 9 | 115-00 | 9 | |
| 7. | Nellore | Nil | Nil | Nil | |
| 8. | Kurnool | Nil | Nil | Nil | |
| 9. | Chittoor | Nil | Nil | Nil | |
| 10. | Cuddapah | 30 | 35-00 | 30 | |
| 11. | Anantapur | Nil | Nil | Nil | |
| 12. | Ongole | Nil | Nil | Nil | |
| 13. | Medak | Nil | Nil | Nil | |
| 14. | Mahaboobnagar | Nil | Nil | Nil | |
| 15. | Hyderabad | Nil | Nil | Nil | |
| 16. | Khammam | 3 | 17-00 | 3 | |
| 17. | Nizamabad | Nil | Nil | Nil | |
| 18. | Warangal | 9 | 45-00 | 9 | |
| 19. | Adilabad | 1 | —— | 1 | |
| 20. | Karimnagar | Nil | Nil | Nil | |
| 21. | Nalgonda | Nil | Nil | Nil | |
| 22. | Twin cities of Hyderabad and Secunderabad | 13 | 16-00 | 13 | |
| | Total : | 68 | 253-00 | 68 | |

శ్రీ ఎం. వెంకటనారాయణ :— టేబిల్‌మీద పెట్టిన స్టేటుమెంటు ప్రకారం తూర్పు గోదావరి జిల్లాలో యిద్దరినుంచి 5 రూపాయలు వసూలు చేశారు. పది పంవత్సరాల నుంచీ దీని ప్రకారం 65 మందిని అరెస్టు చేసి 253 రూపాయలు మాత్రం కలెక్షను చేశారని తెలుస్తున్నది. వారిని ఏ సందర్భంలో అరెస్టు చేశారు? కేసులు ఎక్కడ పెట్టారు? ఏ విధంగా కలెక్టు చేశారు?

శ్రీ జె. వెంగళరావు:— కేంద్ర ప్రభుత్వం చట్టం ఉన్నది. ఈ సొసైటీవారికి డెలిగేషను యిస్తున్నారు. In exercise of the powers conferred under Sec 34 of the Act Government have delegated the powers to the Supervisor and Inspector of the Society for the Prevention of cruelty to animals in Hyderabad to exercise the powers specified in the section. సొసైటీవారు ప్రాసెక్యూషను చేస్తారు.

శ్రీ సి. వి. కె. రావు:— ప్రభుత్వం ప్రివెన్షన్ ఆఫ్ క్రుయలిటీ టు యానిమల్స్ యాక్టు చేసినది కదా. మరి ప్రివెన్షన్ ఆఫ్ క్రూయలిటీ టు మెన్ — ఏమైన చట్టమున్నదా?

శ్రీ జె. వెంగళరావు:— దానికి వేరే వున్నది. రావుగారికి బాగా తెలిసినదే.

శ్రీ ఎ. మాధవరావు:— అనేక రిప్రజెంటేషన్సు వస్తున్నాయి, మేముకూడా వారి దగ్గర రిప్రజెంటేషన్సు యిచ్చాము. దానిని గురించి ఎఫెక్టివ్‌గా చేయడానికి యిన్‌స్ట్రక్షన్సు యిస్తారా?

శ్రీ జె. వెంగళరావు:— ఎవరికి రిప్రజెంటేషన్సు వచ్చాయో నాకు తెలియదు. చూడాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఇదివరకు ఎవరైనా రిపోర్టు చేయాలని వుండేది. మనం దానిని యిప్పుడు కాగ్నయిజబుల్ అఫెన్సు చేశాము కదా.

శ్రీ జె. వెంగళరావు :— మొన్న యిక్కడ పాస్ చేసినది బరడ్స్ అండ్ యానిమల్స్ శాక్రిఫైస్‌కు సంబంధించినది. ఇది వేరు.

## BOARDING GRANTS TO THE SANJEEVA REDDY SOCIAL WELFARE BOYS HOSTEL, AMALAPURAM

562—

*755 (2621) Q— Sri S. Vemayya :—Will the hon. Minister for Social Welfare be pleased to state :

(a) the number of boarding grants and scholarships given to the Sanjeeva Reddy Social Welfare Boys Hostel, Amalapuram East Godavri district for the year 1969-70 ;

(b) whether it is a fact that the Director, Social Welfare in his D. O. letter No. El-32049/69. dated 12-12-69 has stated that at the time of his visit, only one boy was present in the Hostel as against so many on the roll , and

(c) if answer to clause (b) is in the affirmative, reasons for sanction of huge grants to the Hostel ?

The minister for Social Welfare

(Sri D. Perumallu):—

a) 18 boarding grants and 97 scholarships were sanctioned during 1969-70.

b) Yes, Sir.

c) It is reported that the Director of Social Welfare who visited the hostel on 1-2-1968 found only one boarder in the hostel because at that time the students were on strike on account of Hindi-agitation.

The District Social Welfare Officer and the Additional District Social Welfare Officer, East Godavari District had subsequently visited the hostel on three occasions and the District Social Welfare Officer has finaly assessed the number of boarders present in the hostel at 115. Hence 18 boarding grants and 97 Residential scholarships were given to the hostel during 1969-70.

శ్రీ ఎస్. వేమయ్య:— మొదట విజిట్ చేసినది ఏ ఆఫీసరు? స్ట్రయిక్ ఎన్ని రోజులున్నది? స్కూలుకు స్ట్రయిక్ అయినా వారు హాస్టలులో వుండవచ్చు కదా. వారిని పిలిపించడానికి ప్రయత్నం జరిగిందా? రెండవసారి యిన్‌స్పెక్ట్ చేసినప్పుడు పరిస్థితి ఏవిధంగా మెరుగయింది?

మిస్టర్ స్పీకర్:— మంత్రిగారు వివరాలు చెప్పారు కదా.

శ్రీ పి. సుబ్బయ్య:— స్ట్రయిక్‌కు కారణాలేమిటి? అన్నం పెట్టలేదని స్ట్రయిక్ అనే అభిప్రాయం వచ్చిందా? ఆ సమయంలో వారు స్ట్రయిక్‌మీద వున్నారని ఆ ఆఫీసరు నోట్ చేశారా?

శ్రీ డి. పెరుమాళ్లు:—హిందీ విషయంమీద యాజిటేషను రావడమే స్ట్రయిక్‌కు కారణం.

శ్రీ డి. వెంకటేశం:— హాస్టలులో తిండి తినము అని కూడా స్టయిక్ చేశారా? హిందీ యాజిటేషనయితే స్కూలుకు వెళ్లరుకానీ, హాస్టలులో ఎందుకు వుండరు?

శ్రీ డి. పెరుమాళ్లు:— హాస్టలు నుండి కూడా వెళ్లిపోయారు. హాస్టలులో లేరు.

శ్రీ యస్. వేమయ్య:— అది స్కూలుకు సంబంధించిన స్ట్రయికా? ఆఫీసరు విజిట్ చేసినప్పటికి ఎప్పటినుంచి స్ట్రయిక్ వున్నది? వారు హాస్టలుకూడా వదిలి వెళ్లిపోవలసిన పరిస్థితి ఎందుకు వచ్చింది?

శ్రీ డి. పెరుమాళ్లు:— ఆ రోజున స్ట్రయిక్ అన్నారు, బయట ప్రచారానికి వెళ్లారేమో.

## GANDHI CENTENARY FUNDS ALLOTTED TO ELURU TOWN.

t563—

* 672 (S) Q—Sri R. Satyanarayana Raju (Narasapur) :— Will the hon. Minister for Information and Public Relations be pleased e state :

(a) the amount allotted out of the Gandhi Centenory Fundost Eluru town, West Godavari District ,

(b) the purpose for which this amount has been spent ; and

(c) whether it is a fact that a part of the amunt allotted out of the said funds has been spent towards non-harijan programme ?

The Minister for Information and Public Relations.

(Sri A. Vasudeva Rao) :—

(a) No amount has been allotted.

(b) Does not arise

(c) No Sir.

## MARKETABLE SURPLUS OF RICE

564—

*1674 (D) Q.—Dr. T. V. S. Chalapathi Rao (Vijayawada-East) and Sri B. Papi Reddy (Allur) :— Will the hon. Minister for Civil Supplies be pleased to state :

(a) what is the estimated marketable surplus of rice for the current year both under Kariff and Rabi Crops ;

b) of It is, how much will be supplied to the Central Pool and

(c) will the Government call for tenders for the disposal of the balance of fhe marketable surplus during the current year, as is being done by Tamilnadu and Mysore Governments ?

The minister for civil supplies

(Sri A. Sanjeeva Reddy) :—

a) 5,76,000 Tonnes approximatelly.

b) 4,50,000 tonnes.

c) No, Slr.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు:—— ముఖ్యమంత్రిగారు ౬ లక్షల టన్నుల కరీఫ్ క్రాప్ క్రింద, మూడులక్షల టన్నులు రబీ క్రాప్‌క్రింద మొత్తం ౯ లక్షలు మార్కెటబుల్ సర్‌ప్లస్ వుంటుందని ప్రకటించారు. ఇప్పుడు ౫ లక్షల టన్నులు సెంట్రల్ పూల్‌కు యివ్వాలంటున్నారు. ఏ రేటుప్రకారం యిస్తున్నారు? ప్రక్కనవున్న మైసూరు, మదరాసు సెంట్రల్ పూలుకు యివ్వకుండానే చేసుకుంటున్నాయి. They are inviting tenders for the entire marketable surpluses of the rice of the State, thereby they are making a lot of profit and the millers in those States are not put to loss. What is the rate now for the quantity being given to the Central Pool, the Gvdernment is getting and whythey are persisting in giving to it instead of calling for tenders as in Mysore and Madras States ?

శ్రీ ఎ. సంజీవరెడ్డి :— 376000 టన్నులు సెంట్రల్‌పూల్‌కు ఇస్తున్నాము. 50000 టన్నులు రాష్ట్రప్రభుత్వానికి ఉంచుతున్నాము.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు:— పూల్‌కు యిచ్చే టన్నులకు ఎంత వసూలుచేస్తున్నారు? టెండరు పిలిస్తే ఎంతవస్తుంది? దీనివల్ల రైతులకు నష్టం రావడం లేదా?

Mr. Speaker :—Not necessary. Dr. Chalapathi Rao Garu, I request you to kindly resume your seat, I have already given my ruling. You said that I have not considered certain things which you have stated in your notice. That is all. I am sorry, I cannot help it. You may differ from me, You may have your own opinion. Well, I have expressed my opinion in the shape of a ruling. That is an end of it.

Dr. T. V. S. Chalapathi Rao:—My submission is, there is a factual error. I have mentioned it. Kindly read my notice.

Mr. Speaker :—I said the Chief Minister has not wilfully and deliberately violated any of the provisions. Even if he had omitted, violated, still if it is not wilful and deliberate, it does not amount to breach of privilege. Why all this ?

Dr. T. V. S. Chalapathi Rao:— My submission is there is factual error. I have clearly made out a case, if you are not convinced, it is not my fault. My submission is the factual error to which you referred is not correct. Most respectfully, I submit, I have made out a case.

Mr. Speaker :—Very good.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re : Fast deteriorating condition of the Andhra Scientific Company.

శ్రీ బి. నిరంజనరావు (మల్లేశ్వరం) :— అధ్యక్షా. ఈ విషయం మచిలీపట్టణంలో వున్న ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీకి సంబంధించినది. స్వరాజ్యం రాకముందు అయ్యవారి రామమూర్తిగారు ఆ కంపెనీని ప్రారంభించి 20-30 సంవత్సరాలు కృషి చేశారు. యిప్పుడు అందులో మూడు నాలుగు వేలమంది కార్మికులు పనిచేస్తున్నారు ప్రయివేటు మేనేజిమెంటు క్రింద యింతకాలంకూడా వుంటూ అనేక ఉపయోగకరమైన వస్తువులను ఉత్పత్తిచేస్తున్నది. ముఖ్యంగా సైంటిఫిక్ ఎక్విప్‌మెంటు ఆ కంపెని తయారుచేస్తున్నది. ఇటీవల ఆ కంపెనీకి ఆర్థికమైన ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఇప్పుడు ఏ పరిస్థితులలో వుందంటే - అక్కడ పనిచేసే ఉద్యోగస్తులకూ, కార్మికులకూ కూడ నెలకు, రెండుమూడు నెలలకు కూడా జీతాలివ్వలేక, అప్పుడప్పుడు వచ్చిన కొద్దిమొత్తాలతో ఒక్కొక్కరికి 10-15 రూపాయలు యివ్వడం జరుగుతున్నది. ఈమధ్య ఎన్నికల సందర్భంలో ముఖ్యమంత్రిగారు అక్కడకు వచ్చినట్లు పేపర్లలో చూశాను. దానిని కేంద్రప్రభుత్వం తీసుకోవాలని, డిఫెన్సుకు కావలసిన ఎక్విప్‌మెంటు తయారు చేయటానికి ఉపయోగపడుతుందని, డిఫెన్సు ప్రొడక్షనుకు ఆర్డర్సు యిచ్చినట్లుగా కూడా వారు చెప్పారు. పారిశ్రామికంగా వెనుకబడిన యీ రాష్ట్రంలో ఒకప్రాంతానికి మరొక ప్రాంతానికికూడా పరిశ్రమలను అభివృద్ధి చేయడంలో తేడాలున్నాయి. అక్కడ స్థానిక ప్రజలు స్వయంకృషితో ఏర్పాటుచేసుకొని యీ స్థితికి తెచ్చిన యీ పరిశ్రమకు ప్రభుత్వం కొంత రుణం యిచ్చి నిలబెట్టారు. రాష్ట్రప్రభుత్వం ముందు కొంత ఆర్థిక సహాయంచేసి 10. 20 లక్షల రూపాయలిచ్చి దానినివర్కింగ్ కండిషనులో పెట్టి తరువాత కేంద్ర ప్రభుత్వానికి బదిలీ చేస్తే కూడా బాగుంటుంది, కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వం రికమెండు చేసినట్లుగా కూడ తెలుస్తోంది. కేంద్రప్రభుత్వం యీ సంస్థను తమ యజమాన్యానికి తీసుకోవాలనీ, అట్లా తీసుకోడానికి ప్రతిబంధకం ఏమైనా వుంటే రాష్ట్రప్రభుత్వమైనా ఆ పరిశ్రమను నిలబెట్టుకోవడానికి మన బడ్జటునుంచి పది, ఇరవై లక్షల రూపాయలిచ్చి అయినా కాపాడవలసినదని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

(Sri G. Venkata Reddy in the chair)

Sri K. Brahmananda Reddy:— Sir, M/s. Andhra Scientific Company, Machilipatnam, Krishna District is a medium-scale unit

manufacturing precision seientific instruments required for educational and research institutions and also for defence. Its present share capital is Rs. 17,68,690. The State Government have no holding in the company. Unfortunately it is in financial crisis during the past two years. The present management is not in a position to meet its increasing financial liabililities. The empl oyees have been complaining that they are not being paid properly. The management has approached the State Government and the Government of India to participate in the Share capilal of the company to the extent of 51% in order to facilitate its proper runnig. The State Government addressed the Government of India in Ministry of Defence Department (Defence supplies) to take over the management of the Company as this unit manufactures articles useful for defence purposes. The Ministry of Defence constitued a Committee for the purpose of examining the proposal. A part-time fact-finding Committee was set up by the Ministry of Defence and it has already submitted its report to the Government of India in September, 1970 Taking into account the recommendations of the Committee, the Ministry of Defence proposed to the Ministry of Industrial Development to acquire control and direct the management of the company in terms of Industries DR Act, 1951. The Ministry of Industrial Development and Internal Trade asked the Managing Director of the National Institute Limited to personally visit the factory and furnish his views. He also visited the factory on 28, 29 and 30th December, 1970. The final decision of the Government of India regarding the taking over of the company is awaited. The Government of India has also been requested recently by us to arrange a meeting for takine a final decision in this case.

ఏదో రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా సహాయం చేసే విషయమే అయితే సులభంగా కొస్తో కూస్తో సహాయం చేయవచ్చు. కానీ. దానివల్ల ఉపయోగంలేదు. ఆ కంపెనీ చాలా మంచి కంపెనీ. మంచి ప్రిసిషను యిన్‌స్ట్రుమెంట్సు. దేశంలో కొన్ని లేనివి కూడా వారు తయారు చేసినవి వున్నాయి. It has a reputation of inventing and making certain precision instruments which are useful for defence purposes. అందువల్ల కేంద్ర ప్రభుత్వం టేకోవర్ చేయాలనేదే వర్సుల అయితే ఒకటి రెండు నెలలు ఆలస్యమైనా- ప్రయత్నం చేస్తున్నాము. ఇది కేవలం యిండస్ట్రియల్ డెవలప్‌మెంటు క్వశ్చను కాదు. అక్కడ చాలామంది వర్కర్సు వున్నారు. నేను యీమధ్య అక్కడకు వెళ్లినపుడు వారితో మాట్లాడాను. ఆ ఫాక్టరీ చూశాను. మొన్న నేను ఢిల్లీ వెళ్ళినప్పుడు కూడా సేఠిగారితో మాట్లాడాను. The matter is now with the Industrial .Developmant wing and I have talked to the officers concerned there also to expedite consideration of the matter. And I am expecting that in the near future, as early as possible, a decision will be taken and it would be adventageous to the Government of India especially to the Defence department to take over the company and manage it, put little more money and make it a very useful project for them.

re : Need for Railway over-bridge at Gudivada,

శ్రీ వై. సుబ్రహ్మణ్యం (గుడివాడ) :— అధ్యక్షా, గుడివాడ రైల్వే జక్షంను కావడంల్ల రాకపోకలకు యిబ్బందిగా వున్నది. ప్రమాదాలకు కారణంగా వున్నది. అక్కడ ఓవర్ బ్రిడ్జి గురించి లోగడనే కొంత పరిశీలన జరిగింది. అది ఏ పరిస్థితులలో వున్నదో మంత్రివర్యులు చెప్పాలని కోరుతున్నాను.

The Deputy Chief Minister (Sri J. V. Narasinga Rao): — Sir, it was represented to the Government for early construction of a Railway over-bridge at Gudivada near Railway station in line of existing level crossing. The Chief Engineer, Roads and Buildings, who was consulted reported that the South Central Railway shifted the original Railway level crossing at Railway mileage M. 539/17 (Road Mileage 15/8 of Kankipadu Gudivida road) one furlong further away and arranged a new level crossing, the permission of Gudivada Municipality and that they formed approach roads to the new level crossing, connecting Kankipadu Gudivada road on either side. Therefore, the construction of an over bridge at Railway mileage 539/17 has been considered not economical due to the presence of number of railway lines, payment of more compensation for land acquisition and high cost of forming approaches. Besides, there were objections from local public. The Chief Engineer has instructed the Superintending Engineer (R & B) Eluru to suggest an alternative site after joint inspection with the Railway authorities and to address the Divisional Superintendent, South Central Railway, Vijayawada, to depute an officer for joint inspection of the site.

As soon as the joint inspection and the selection of the site is over, action will be taken to investigate the work and there after estimate will be prepared.

re : Fire accident at Badveedu Cherlapalli, Markapur Taluk

శ్రీ పి. సుబ్బయ్య :— మార్కాపురం తాలూకా బద్వీడు చర్లపల్లిలో 11-2-71 న పెద్ద అగ్ని ప్రమాదం జరిగింది. ఇంత పెద్ద ఎత్తున అగ్ని ప్రమాదం అక్కడ ఎప్పుడూ జరుగలేదు. రు. 50 లు చొప్పున సబ్సిడీమాత్రం ఇచ్చారు. అక్కడ వుండే 40 మంది హరిజన కుటుంబాలకు హాండ్ లూమ్స్ కాలిపోయాయి. వీటిని తిరిగి యివ్వాలని కలెక్టరుకు రిప్రెజెంట్ చేశాము. వారు వచ్చి చూశారు. ఇంతవరకు చర్య తీసుకోలేదు. వీటివిషయమై మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

**Sri P. Thimma Reddy**:— On 11-2-1971 at 4 P. M. there was a fire accident in Charlapalli, hamlet of Badveedu, Markapur Taluk. 320 houses were gutted out of which 319 were dwelling houses and one was a cattle shed. The fire accident was reported to be accidental and no foul play was suspected. There was no loss of life. 3 buffalow calves, one bullock and 8 goats were burnt in the fire accident. 18 hayricks were reported to have been destroyed. The total loss is estimated to be Rs. 2,50,000/-. All the victims of the fire accident pay land revenue less than Rs. 20/- except one who pays Rs. 30/- towards land revenue. Since he is reported to have lost all his belongings his case was also considered for the purpose

of sanction of money relief. The Collector, Ongole sanctioned monetary relief of Rs. 15,950 to all the 319 victims at the rate of Rs. 50/-each. The monetary relief was disbursed on 16-2-1971 to the victims. The Revenue Divisional Officer, Markapur was instructed by the Collector, to meet an expenditure upto Rs. 1,000/-for providing relief to to the displaced persons by way of supply of free clothing and food stuffs. The Board of Revenue has sanctioned free timber valued at Rs. 30/-to each of the affected families. The Distrct Forest Officer, Atmakur, Kurnool District was addressed by the Collector, Ongole to issue permits for the timber from the Reserve Forest at Dornal Range.

About the handlooms lost, it will be referred to the Collector for necessary relief.

## re :— SALES TAX ON READY-MADE GARMENTS.

శ్రీ కె. సి. శ్రీ రంగయ్య శెట్టి (సింగనమల) అధ్యక్షా. రెడీ మేడ్‌లో కచ్చా, పక్కా అని రెండు రకాలున్నాయి. వాటిపై సేల్సుటాక్సు వేస్తున్నారు. కచ్చా రెడీ మేడ్ అంటే 3 అంగుళాల పీలికలు తెచ్చి వాటిని ఫ్రాక్సుగాను ఇతర విధాలుగాను తయారు చేసి చౌకగా రు. 1 ఈ విధంగా అమ్ముతున్నారు. దీనిపై సేల్సుటాక్సు వేస్తే టేలర్సు ఎక్కౌంటు మైంటేన్ చేయడం ఎట్లా? వారు ఏ విధంగా కట్టుకోగలరు? కుట్టు కూలి రు. 1 తక్కువ కాదు. అటువంటప్పుడు రు. 1 కి అమ్ముతున్నారంటే దానిపై సేల్సు టాక్సు వేస్తే ఎట్లా కట్టగలరు? ఎట్లా ఎక్కౌంటు చూపగలరు? వీటికి ఎగ్జెంప్షను ఇవ్వాలని నాలుగు సంవత్సరాలుగా చెబుతున్నాం. ఇప్పుడైనా మంత్రి గారు అను కూలంగా చెప్పాలని కోరుతున్నాను.

Sri N. Chenchurama Naidu :— Sir, with permission on behalf of the Finance Minister :

Cotton fabrics, rayon or artificial silk fabrics: woolen fabrics and handloom cloth are exempt from the levy of tax under the Andhra Pradesh General Sales Tax Act, 1957. But, ready-made garments are liable to tax at each point of sale in the State at the rate of three paise in the rupee. The ready-made garments made by small manufacturers do not generally pass through more than one stage, as the manufacturers themselves sell the garments directly. Further, the small manufacturers who stitch ready-made garments and sell them, will not be liable to tax, unless their turnover exceeds the taxable limit of Rs. 10,000/- per year. The dealers who deal in ready-made garments costing Rs. 5 or less, will be petty dealers and they will not ordinarily be liable to tax under the Act unless their turnover exceeds Rs. 10,000/- and above. The ready-made garments made by big manufacturers generally pass through two stages. Such goods are highly priced and the tax element accounts for a negligible proportion of their cost. The Government are of the view that any grant of exemption for ready-made garments costing Rs. 5 or less opens the door for evasion of tax, as

claims for exemption will be made for the sales of ready-made garments of the costlier varieties representing them to be of cheaper varieties. The Sub-Committee of the Sales Tax Advisory Commtitee, which examined the proposal to grant exemption of sales tax ot the ready-made garments costing Rs. 5 or less on the pattern obtaining in Maharashtra State, was also of the view that the grant of exemption would lead to evasion and that no exemption should be granted. The main Advisory Committee and the Board of Revenue (CT) had also agreed with the above recommendation of the Sub-Committee, The Government have also examined the recommendation of the Sub-Committee and accepted it.

The A.P.G.S T. (Amendment) Bill, 1971, which has been introduced in the present Session of the Assembly, contains provision, among others, raising the minimum turnover limit in respect of multipoint goods under section 5 (1) of the Act from the existing Rs 10,000/- to Rs. 15,000/- per annum. If the above Bill is enacted into law, the proposed enhancement in the minium turnover limit would provide much needed relief to the small traders in kacha ready-made garments. Besides, the Government have also referred the question as to the desirability of enhancing the existing exempted turnover limit of Rs. 10.000/- prescribed in respect of multipoint goods, to the National Council of the Applied Economic Research, New Delhi, which has been requested to undertake a study of the sales tax structure in the State, for its specific recommendation.

శ్రీ కె. సి. శ్రీ రంగయ్య శెట్టి :— బొంబాయి సేల్సు టాక్సు చట్టంలో రు. 10 లు వరకు ఎగ్జెంప్షన్ ఇచ్చారు. కచ్చా రెడీ మేడ్ విషయంలో సేల్సుటాక్సు వేస్తే వాళ్లు ఎట్లా ఎక్కౌంటు మైంటన్ చేస్తారు? 200 కె. జిల బండిల్సు తెచ్చి ఆ పీలకను తుడిచి ఈ రకంగా తయారు చేసుకుని టేలర్సు జీవనోపాధి చేసుకుంటుంటే వీటిపై సేల్సు టాక్సు వేయడం ఏమి న్యాయం? ఒక టర్నోవరు పెంచడం వల్ల వారికేమి లాభం? This is kacha ready-made. This is the main struggle.

Mr. Chairman : Let the Finance Minister come.

శ్రీ ఎన్. చెంచురామానాయుడు:— 10 వేల నుంచి 15 వేలవరకు ఎగ్జెంప్షన్ వచ్చింది. కాబట్టి వారు చెప్పిన యిబ్బంది ఉండదనుకుంటాను.

శ్రీ కె. పి. శ్రీ రంగయ్య శెట్టి:— కచ్చా రెడీ మేడ్ దుస్తుల విషయంలో వేరే లెక్కలు ఏ విధంగా చూపించగలుగుతాడు? ఎట్లా మెయింటెయిన్ చేస్తాడు? అది సాధ్యమయిన విషయమా?

టెంపరరీ చైర్మన్ :— ఇఫ్ యిట్ ఈజ్ పాజిబుల్ అడ్వయిజరీ బాడీలో ఆలోచిస్తారా?

శ్రీ ఎన్. చెంచురామానాయుడు:—ఫైనాన్స్ మినిష్టరుగారు వచ్చిన తరువాత వారికి చెబుతాను.

re:- Withdrawal of Cases during land struggle movement in August, 1970

శ్రీ యస్. వేమయ్య:— అధ్యక్షా. ల్యాండ్ గ్రాబ్ సందర్భంలో కమ్యూనిస్టు పార్టీ రైతు సంఘం. వ్యవసాయ కార్మిక సంఘం తరపున జరిగిన విషయం మంత్రి గారికి తెలుసును. ఇప్పటికి 7–8 మాసాలు గడిచి పోతున్నది. కోర్టు చుట్టూ చాలా మంది పేదవారు పని పాట్లు మానుకొని తిరుగవలసిన పరిస్థితి ఉంది. కేసులు విచారించి పరిష్కారం చేయకుండా ఎక్కువ భాగం వాయిదాలు పడడం జరుగుతున్నది. కేసులు విత్‌డ్రా చేస్తున్నారని ఈ మధ్య మంత్రిగారు పత్రికా ప్రకటన చేశారు. కాని క్రింద కోర్టులు విత్‌డ్రాచేయడం జరగలేదు. కేసులు త్వరగా విత్‌డ్రాచేయించి పంపించడానికి పోలీసువారికి ఉత్తరవులు పంపించాలి. ఫారెస్టు కేసులు కూడా విత్‌డ్రా చేయడానికి త్వరగా ఉత్తరువులు పంపించాలని కోరుతున్నాను.

శ్రీ బి. నిరంజనరావు:— పెండ్లి అయిన తరువాత అరుంధతీ నక్షత్రాన్ని వధూవరులకు చూపిస్తారు. అరుంధతీ నక్షత్రం కనిపిస్తున్నదా అని అడిగితే అరుంధతీ నక్షత్రం కనిపించ లేదు గాని ఆరువేల రూపాయలఅప్పు కనిపిస్తున్నదని చెప్పారట అ విధముగా భూముల కోసం చేసిన ఉద్యమంలో .భూములు రాలేదు కానీ కేసులు మాత్రంపెట్టారు. అందుచేత యిప్పటికైనా ప్రభుత్వం కేసులు విత్‌డ్రాచేసి భూములకు పీరు యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ జె. వెంగళరావు:—చేసినది తప్పు అని ఒప్పుకుంటే అప్పుడు ఆలోచిస్తాము. ప్రయివేటు భూములను ఫారెస్టు భూములను లాండ్ గ్రాబ్ మూవ్‌మెంట్ అని ఫోర్స్‌బుల్‌గా ఎంక్రోచ్మెంటు చేయడం తప్పు అని,ఒప్పుకుంటే అప్పుడు విత్‌డ్రా చేయాలని అడగడానికి రైట్ ఉంటుంది. లా అండ్ ఆర్డర్ మెయింటెయిన్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వానిది. కేసులు విత్‌డ్రా చేస్తే వారి ఉద్యమాన్ని ఎన్‌కరేజ్ చేసినట్టవుతుంది. అందువల్ల చేసినది పొరపాటు అని ఒప్పుకుంటే అప్పుడు ఆలోచిస్తాము.

శ్రీ బి. నిరంజనరావు:—లాండ్ హంగర్ ఉందని, లాండ్ గ్రాబ్ మూవ్‌మెంట్ మంచిదని ప్రయిమినిస్టరు గారే చెప్పారు.

శ్రీ జె. వెంగళరావు:— ఇకముందు అట్లా చేయము అని హామీ యిస్తే అప్పుడు చూస్తాము.

శ్రీ సి. జంగారెడ్డి:— కేసులు ఎందుకు విరమించుకుంటామన్నారు. వోట్ల కోసమా?

Sri P. Subbaiah:—Our Minister has made a damaging remark.

శ్రీ జె. వెంగళరావు:—వారు స్పష్టంగా లాండ్ గ్రాబ్ మూవ్‌మెంట్ వదులుకున్నారని చెబితే కేసులను విత్‌డ్రా చేయడాన్ని గురించి ఆలోచిస్తాము.

Sri P. Subbayya :— The Home Minister has made a categorical statement that he would withdraw the cases.

శ్రీ జె. వెంగళరావు:—ఆలోచిస్తున్నాం అనేసరికి ఏప్రిలులోనే మళ్ళీ మూవ్‌మెంట్ ప్రారంభిస్తామని చెప్పారు.

Sri P. Subbaiah:—There should be no counter statement. It is for us.

శ్రీ జి. లచ్చన్న:—విచ్చిన్న విషయం ఏమిటంటే కేసులు విత్‌డ్రా చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని పత్రికలలో వచ్చిన దానికి మంత్రిగారు యిప్పుడు చెబుతున్నదానికి పరస్పరం విరుద్ధంగా ఉంది.

శ్రీ జె. వెంగళరావు:—ఇదివరకు ఆలోచనలో ఉంది అనగానే ఏప్రిలులో మళ్ళీ ఉద్యమం ప్రారంభిస్తామని అంటున్నారు. అందుచేత యిక ల్యాండ్ గ్రాబ్ మూవ్‌మెంట్ ప్రారంభించము అని వారు చెబితే అప్పుడు ఆలోచిస్తాము.

re:—Beating of Students and breach of peace due to high-handed activities of the Vakadu Educational Institutions, Gudur taluk.

శ్రీ ఎ. మాధవరావు:—అధ్యక్షా, ఈ విషయంలో ఒక అంశంవుంది. స్టూడెంట్సుగా ఉండేవారిని కొట్టి ఆసుపత్రికి పంపించే పరిస్థితి వచ్చింది, ఇటీవల రెండు మామిడి కాయలు కోశారనే దానిగురించి 200 మంది పోలీసులను తీసుకొని వెళ్లి కొట్టటం ఒకటి. వారి మీద కేసులు బనాయించడానికి లేడీ స్టూడెంట్సును తప్పుడు రిపోర్టు యివ్వమని కోరితే వారు యివ్వము అని చెబితే లేడీ స్టూడెంట్సును కూడా తీసుకొని వెళ్ళడం జరిగింది. అక్కడ పోలీసులను పెట్టడం వల్ల పరీక్షలకు వెళ్ళడానికి కూడా విద్యార్థులు భయపడుతున్నారు. ఎగ్జామినేషన్ సెంటరయినా మార్చండి. లేక వారికి తగిన రక్షణయినా కల్పించండి.

Sri J. Vengal Rao:—There are two colleges (1) Arts and Science College and (2) Oriental College under the management of Sri N. Balakrishna Reddy of Vakadu in Vidyanagar. There are a number of thatched buildings used as Class rooms and also as residences of Teaching staff. There are two hostels with a strength of about 800 students. agarden and agricultural farm with a Guest House are there at a distance of two furlongs from the College.

The above mentioned property is being looked after by Sri V. Srinivasulu Reddy, son-in-law of the brother of Sri N. Balakrishna Reddy, since a long time.

As the mangoes were being stolen from the mango garden in the first fortnight of this month, a strict watch was kept by the management. At about 3-00 P.M. on 14-3-1971 two young boys were caught red-handed at the Mango Garden.

One of the boys escaped while the other boy (Ramakrishna Reddy) was produced before Sri Srinivasulu Reddy who beat him with a long 'Zilledu' twig. When the boy revealed that he is a Junior Intermediate Student, he was asked to be taken to the Principal of the College. As the Principal had gone to Nellore, the boy was let off. The students in the Hostel under the instigation of some of the Janasangh boys went to the guest house and beat Srinivasulu Reddy with hands. About half an hour later, the students under the instigation of Venkatasubbaiah, Jayaramraju, Venkatakrishnaiah, Ch. Krishnaiah and some other Janasangh students again formed into an unlawful assembly broke the windows and doors of the Guest House, burnt a few chairs, caused damage to the tractor and also disconnected and broke the telephone. The extent of the damage is to a tune of Rs. 1,500/- With great difficulty, Sri Sreenivasulu Reddy could escape from the place. When the matter was represented to the Principal on his return, he pleaded his inability to interfere as the students did not heed the words of his staff members and pelted stones at them when they tried to go near them. On the next morning also the students planned to set fire to the hayricks and the staff quarters. The Police rushed to the scene and prevented further damage and brought the situation under control. Two cases in Cr. Nos. 13/70 and 14/70 were registered at Kota Police Station one on a complaint from Sri Srinivasulu Reddy and the other for alleged wrongful confinement of the Clerk Sri Adinarayana Chetty. The College Staff and the Principal were afraid of further violence and there was a feeling of insecurity among them. The students were in no mood to permit smooth running of the College. The students demanded that Sri Srinivasulu Reddy should be brought to apologise to all the students in public.

The Principal closed the college on 15th and the Hostel on the 16th, though examinations were scheduled to be held on 15th March as he could not proceed with the College work. The boy who was admonished by Sri Srinivasulu Reddy refused to give a statement and go to the Hospital at Kota for examination, treatment and wound certificate. The Hostel Students did not want to give any report. Police pickets were posted in addition to mobile parties and orders under section 144 Cr. P.C. were promulgated from 16-3-1971. After the closure of the college and Hostel, the students have left the College premises. Now the situation is peaceful. The two cases against the students are under investigation.

The incident relating to Mango theft and admonition of a student by Srinivasulu Reddy have served only as a pretext for Janasangh

inspired students to organise a raid and bring the management to disrepute. There are ill feelings between the Janasangh and the management from the last Elections to the Legislative Council, which have increased during the mid-term elections to Lok-Sabha.

శ్రీ ఎ. మాధవరావు :— జనసంఘము స్టూడెంట్సు ఎంతమంది వుంటే మొత్తము స్టూడెంట్సు అందరిని బయటకు పంపించేదానికి అవకాశము ఏర్పడినది? పరీక్షల టైములో బయటకు పంపిస్తే పిల్లల చదువు ఏమి కావాలి? అందరూ జన సంఘ స్టూడెంట్సు అంటే ఏమి అర్థము? పోలీసువారు మేనేజిమెంటు జేబులో వున్నట్లు తెలుస్తున్నది. ఎందువల్ల మొత్తము స్టూడెంట్లను బయటకు పంపించవలసి వచ్చినదో చెబుతారా?

శ్రీ జె. వెంగళరావు :— మాధవరావుగారు స్థానికముగా వున్న మనిషి. అక్కడ మేనేజిమెంటులో వున్న జనార్ధనరెడ్డిగారు యమ్. యల్. సి. స్థానానికి జన సంఘము కాండిడేటుకు వ్యతిరేకముగా నిలబడి వున్నారు.

శ్రీ ఎ. మాధవరావు :— మంత్రిగారు చెప్పేటపుడు రీజన్స్ అప్లయి చేసి చెప్పాలి. కౌన్సిల్ ఎలక్షనుకు నిలబడితే మాత్రము స్టూడెంట్సు అందరూ జనసంఘం వారేనా?

శ్రీ జె. వెంగళరావు :— స్టూడెంట్సులో ఎప్పుడూ వుంటారు. అల్లరిచేసే వారు 5 మంది వుంటె చాలు 95 మందిని పాడుచేయటానికి? స్టూడెంట్సుకు బుద్ధి కలిగి శ్రద్ధగా చదుకోవాలని స్టూడెంట్సుకు మాధవరావుగారు చెబితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

re : Naxalite activities in Vagideru Burgampad taluk.

శ్రీ పి. పిచ్చయ్య (పాల్వంచ) :— అధ్యక్షా, బూర్గంపాడు తాలూకా వాగి దేరు గ్రామములో ఈ మధ్య నక్సలైట్స్ అనే పేరుతో వచ్చి ఇద్దరు వ్యక్తులను చంపారు. ఒక వ్యక్తి కాలిమీద కొట్టారు. ఇంకా కొంతమందికి గాయాలుచేశారు. నక్సలైట్స్‌కి ఆ ప్రాంతములో 2 దళాలు వున్నవి. కొత్తగూడెం కాపురస్తులు కమాన్‌ఖాన్ అనే పారెస్టు కంట్రాక్టరు వారికి అండగా వున్నట్లు, అడవులలో వున్న పారెస్టు ఆఫీసరును బెదరగొట్టి, కోయలను రెచ్చగొట్టి దొంగతనముగా కలపను కొట్టించే దౌర్జన్య చర్యలు చేస్తున్నారు. సీతంకోట గ్రామములో చాల ధనమును లూటీ చేశారు. దీని విషయములో కఠినచర్యలు తీసుకోవాలి. ప్రజలు చాల భీతాహం చెంది వున్నారు. కమాన్‌ఖాన్ అనే వ్యక్తిపైన వారికి సామాను వగైరా సప్లయి చేస్తున్నారనే పుకారు వుంది. అందువల్ల గట్టి చర్య వెంటనే తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ జె. వెంగళరావు :— శ్రీ పిచ్చయ్యగారు చెప్పినట్లు ఈ మధ్య బూర్గం పాడు తాలూకా వాగిడేరు గ్రామములో నక్సలైట్స్ అనేవారు ఇద్దరిని చంపడము జరి గింది. డిసెంబరు 30 న వాగిడేరు గ్రామానికి ప్రక్కన వున్న కొమ్ముగూడెం గ్రామ స్థులు ధైర్యముచేసి నక్సలైట్స్ ఆ గ్రామాన్ని ఎటాక్ చేయడానికి వస్తే తుపాకితో

కాల్చివేయడము జరిగింది. ఆ గ్రామములో పోలీస్ కాంప్ వుంది. ఆ కక్ష తీర్చుకొనటానికిగాను ఆ ప్రక్కన వున్న గ్రామముపైన దాడి చేసి భీతావహం కలుగచేయాలని ఇద్దరిని చంపడము జరిగింది. పోలీసు వెంటనే చర్య తీసుకొన్నది, పోలీసు పోస్టు పెట్టి కూంబింగ్ ఆపరేషన్సు కండక్టు చేయబడుచున్నవి. ఫారెస్టు కంట్రాక్టరుకు దీనిలో సంబంధము వుంది అన్నారు. గవర్నమెంటు దీనిని ఎంక్వయిరీ చేస్తుంది. ప్రస్తుతము అక్కడ ప్రజలు ప్రశాంత పరిస్థితుల్లో వున్నారు.

re : Strike and victimisation of employees by the Amadalavalasa Sugar Factory.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు :— అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా, ఆముదాలవలస షుగర్ ఫ్యాక్టరీ యజమాని రాజగోపాలరావుగారు, యం. పి. ఆ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులు ఇతర ఫ్యాక్టరీలలోని వారికంటె చాల దారుణముగా అక్రమాలకు గురి అవుతున్న విషయము మంత్రిగారికి తెలిసే వుంటుంది. ఆ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఉద్యోగుల విషయములో మేనేజిమెంటు పక్షపాతముతో వ్యవహరిస్తూ ట్రాన్స్‌ఫర్స్ అక్రమముగా జరపడము. ప్రమోషన్సు అక్రమముగా యివ్వడము, తప్పుచేయకపోయినా అక్రమ చర్యలు తీసుకొనడము పరిపాటి అయిపోయినది. మేనేజిమెంటు చేస్తున్న అక్రమ పద్ధతులకు వ్యతిరేకముగా వారం రోజుల క్రితం 5, 6 రోజులు కార్మికులు, ఉద్యోగులు సమ్మె చేసిన విషయం మంత్రిగారికి తెలియనిదికాదు. ఆ సమ్మె చేసిన సందర్భంలో కొంతమంది రాయబారము వచ్చి మంత్రిగారి దృష్టికి ఈ విషయాలను తీసుకువచ్చారు. సమ్మె 5, 6 రోజుల తరువాత ఈ సమస్యను ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్‌కి రిఫర్ చేయడం జరిగింది. ట్రిబ్యునల్‌కి రిఫర్ చేసిన తరువాత స్ట్రయిక్‌ని కాల్ ఆఫ్ చేసి పనిలోకి వెళ్లారు. మేనేజిమెంటు 22 వ తేదీన మిల్లును లాక్ ఔట్ చేస్తున్నట్లు ప్రకటించి పనిలోనికి రావలసిన ఆవసరము లేదని చెప్పడం జరిగింది. స్ట్రయిక్ కాల్ ఆఫ్ అయిన తరువాత 15, 20 మంది రిజర్వ్ పోలీసును అక్కడ పెట్టినట్లు, వర్కర్స్‌మీద దాడి చేస్తున్నట్లు వర్తమానము చేరినది. స్ట్రయిక్‌ని ప్రొహిబిట్ చేశారు. కాని లాక్ ఔట్‌ని ప్రొహిబిట్ చేయలేదు. వెంటనే ఫ్యాక్టరీని తెరిపించి వర్కర్లకు పని కల్పించే విధంగా చూడాలని మనవిచేస్తున్నాను. ట్రిబ్యునల్ ముందు వున్న సమస్యలు పరిష్కారము చేయాలి. మంత్రిగారు జోక్యము చేసుకొని అక్కడున్న అక్రమాలను విచారణచేసి వర్కర్లకు న్యాయము చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న :— అధ్యక్షా, గౌరవ సత్యనారాయణరాజుగారు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. ఈ స్ట్రయిక్‌ని ప్రభుత్వము ఏ విధంగా ఇల్లీగల్ అని ప్రకటించినదో కొంత ఆశ్చర్యమును కలిగించేదిగా వున్నది. డెప్యూటీ కమీషనర్ ఆఫ్ లేబర్ కన్సిలియేషను గురించి ప్రయత్నము చేయడము కన్సిలియేషన్ గురించి ఒక సమావేశము శ్రీకాకుళంలో డెప్యూటీ కమిషనరుగారు ఏర్పాటు చేస్తే దానికి మేనేజిమెంటు రానందువల్ల ఆ కన్సిలియేషను ఫెయిల్ అయినదనే రిపోర్టు యిచ్చిన సందర్భము వుంది. డెప్యూటీ కమిషనరు ఆఫ్ లేబరు

స్ట్రయికర్స్ డిమాండ్స్‌ని పరిశీలన చేసి, విచారణ జరిపి, ఆ విచారణలో మేనేజిమెంటు నాన్ కో ఆపరేట్ చేశారని స్పష్టముగా గుర్తించికూడ అడ్జూడికేషనుకు రిఫర్ చేయకుండా స్ట్రయికు ఇల్లీగల్ అని అనౌన్సు చేయడం చాల ఆశ్చర్యకరముగా వుంది. అక్రమ స్ట్రయికుగా ప్రకటించలేదనిఅంటున్నారు. అట్లా అయితే సంతోషమే. నా ఇన్‌ఫర్మేషన్ తప్పుకావచ్చును. మంత్రిగారు ఇది అక్రమ సమ్మె అని మేము ప్రకటించలేదు అని అంటున్నారు. Workers ను లాకౌట్‌లో పెటుతున్నారు. వర్కర్స్‌కు న్యాయంగా పవ్వవలసిన శాలరీస్. ఎలవెన్సులు సక్రమంగా ఇవ్వకుండా, లాకౌట్ ప్రకటించటమే కాకుండా ఫ్యాక్టరి క్వార్టర్స్‌లో వున్న వర్కర్స్‌కు వీరు సప్లయి చేయకుండా క్వార్టర్సునుండి బయటకు రానీయకుండా దౌర్జన్యం చేస్తున్నారని తెలుస్తోంది. ప్రభుత్వం ఏమి చర్య తీసికోపోతున్నదీ మంత్రిగారు వివరించాలని కోరుతున్నాను.

కార్మిక శాఖామంత్రి (శ్రీ జి. సంజీవరెడ్డి) :— అముదాల వలస షుగర్ ఫ్యాక్టరి వర్కర్స్ 2-1-71 న స్ట్రయిక్ నోటీసు యిచ్చి 6-2-71 నుంచి సమ్మె ప్రారంభించారు. వారు 15 కోర్కెలను మేనేజిమెంటుకు పంపించారు. ఆ 15 కోర్కెలు కూడా కన్సిరియేషన్ చేయటం మేనేజిమెంట్‌వారిని పిలిచి మాట్లాడటం-కన్సిలియేషన్ ఆఫీసర్ వీటికి ప్రయత్నించటం జరిగింది. అయినా మేనేజిమెంటు పట్టుదలతో ఏ కోర్కెను అంగీకరించక పోవటంతో, ప్రభుత్వం కన్సిలియేషన్ ఫెయిల్ అయిన తరువాత సమ్మె మొదలు అయిన తరువాత G, O, Ms No 417 dt. 3-3-71 నాడు డిమాండు 1.2, 5, 7, 10, 11, 12, 14, 15లనుట్రిబ్యునల్‌కు పంపటం జరిగింది. పి. ఎఫ్. ఎరియర్స్. ఇండ్ల కిరాయి ఈ విషయాలను సెకండ్‌వేక్ బోర్డు పి. ఎఫ్. యాక్టు ప్రకారం చర్య తీసికోటానికి వీలువుంది కాబట్టి ఎడ్జికేషన్ క్రింద ట్రిబ్యునల్‌కు పంపలేదు. యూనియన్‌వారిని పిలిపించి మట్లాడిన పిదప వారు 20-3-71 న సమ్మెను విరమించి ఫ్యాక్టరికి వెళ్ళారు. వారు ఫ్యాక్టరికి వెళ్ళి ఫ్యాక్టరి రెండు మూడు రోజులు నడచిన తరువాత మేనేజిమెంటు లాకౌట్ చేశారని యూనియన్ నుండి టెలిగ్రామ్ వచ్చింది. ఈ విషయాలన్నీ విచారించవలసిందని కమీషనర్ ఆప్ లేబరుకు నేను చెప్పాను. కార్మికులు duty మీద వెళ్ళినప్పుడు ఇక ముందు మేము యూనియన్‌లో వుండము. యూనియన్‌లో సభ్యులుగా చేరము. ఇక ముందు సమ్మె చేయము. కోర్కెలు కోరము అని undertaking ఇస్తేనే పనిలోనికి రానిస్తాం అనే కండీషన్‌ను మేనేజిమెంటువారు పెట్టారు అని కమీషనరుగారి భోగట్టా అది రాబోయే బిల్లులో వర్కర్స్ చట్టా రీత్యా సమ్మె చేసిన తరువాత undertaking ఇవ్వమని అడిగితే అది unfair labour practies అవుతుంది. కొత్త చట్టంలో దానికి శిక్ష పెట్టాము. కాని ఈరోజు అలాంటిది లేవు ఇది న్యాయమైన చర్యకాదు. అని మేనేజిమెంటు వారికి చెప్పడం జరిగింది, మా డిపార్టుమెంటు యొక్క view ఏమిటంటే కార్మికులు సమ్మె చేయటం న్యాయమే, వారు చట్టరీత్యా సమ్మె చేశారు. కాని దానిని పరిష్కరించటానికి యజమానులు సిద్ధపడలేదు. చట్టం ముందు పెద్ద చిన్న అని ఏమీ లేదు తప్పు ఎవరిదైతే వారిని చట్ట

రీత్యా శిక్షించాల్సిందే, ఇవన్నీ ఎడ్జుడికేషన్‌కు పంపాము. మళ్ళీ లాకౌట్ చేశారని తెలుస్తోంది. దానిని ఎట్లా ప్రొహిబిట్ చేసి లాకౌట్ తీసివేయాలా అని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. రెండు మూడు రోజులలో చర్య తీసుకొంటాము. uudertaking తీసికోవటం తప్పు అని మేనేజిమెంటుకు కచ్చితంగా చెబుతాము.

శ్రీ జి. లచ్చన్న:—ఈ సమస్యలన్నీ ఫైనల్‌గా పరిష్కారం కావటానికి ఎడ్జుడికేషన్‌కు రిఫర్ చేయటానికి ఇప్పటికైనా ఆలోచిస్తారా?

శ్రీ జి. సంజీవరెడ్డి:—ఆ ఇష్యూను పంపించామని చెప్పాను కదా. 2, 3 సమస్యలను మాత్రం పంపలేదు. లాకౌట్ ప్రొహిబిట్ చేయాలంటే రిఫరెన్స్ కావాలి. దానిని డిపార్టుమెంటు ఎగ్జామిన్ చేస్తుందని మనవి చేశాను.

re:-Nationalisation of trade on 'Thunikaku,

శ్రీ మహమ్మద్ రజబలి (ఖమ్మం) :— అధ్యక్షా, దీనికి సంబంధించిన బిల్లు ఇక్కడ ప్రవేశపెట్టినప్పుడు దానిలో అవక తవక లున్నాయని ఎమెండ్‌మెంట్ రూపంలో తమ దృష్టికి తీసుకు రావటం జరిగింది. అయితే ఈ తునికాకు కూలీరేట్లు జీతం చేసిన పర్యవసానంగా సగానికి తగ్గింపుచేసి కాకులను కొట్టి గ్రద్దలకు వేసే పద్ధతిని ఈ నాడు అటవీశాఖ అనుసరిస్తున్నది. మంత్రి సూర్యనారాయణరాజుగారి హయాంలో దీనికి చట్టం రూపొందించి జాతీయం చేసిన దానిబట్టి చూస్తే ఖమ్మం జిల్లాలో లక్షమంది కోయ, హరిజన, గిరిజన ప్రజలకు నష్టం కలిగే రీతిగా అది కొనసాగుతున్నది. దానిని పునరాలోచించటానికి తమ ముందు కొన్ని వివరాలు మనవి చేయదలచుకున్నాను.

గత సంవత్సరం కంట్రాక్టర్లకు వ్యతిరేకంగా పోరాడి ఒక్క పైసకు 10 పైసల వరకు కార్మికులు సాధించుకున్నారు. అది నేషనలైజ్ అయిన తరువాత సగానికి సగం తగ్గిపోయింది. ఖమ్మం జిల్లాలలో నెలా పదిహేను రోజుల్లో 20 లక్షల రూపాయల వరకు కూలీలకు నష్టం కలిగింది. వేసవికాలంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని మంచి నీరు కూడా దొరకని అడవి ప్రాంతంలో ఈ ఆకులు కోస్తున్న కూలీల పట్ల అవలంభిస్తున్న వైఖరి చెప్పటానికి వీలులేదు. ముఖ్యంగా వరంగలు, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలలోని కార్మికుల పరిస్థితి మరీ అధ్వాన్నంగా వుంది. కంట్రాక్టర్లు విపరీతంగా బాగుపడుతున్నారు, ఈ నాడు దానిని నేషనలైజ్ చేసి కంట్రాక్టర్లను తలదన్నేట్లుగా ప్రయోగాలు జరుపటం చాలా దారుణంగా వుంది.

కమిటీలను వేసినటువంటి పద్ధతులను చూచినా - యీ ఆకుల రేటు నిర్ణయించడానికి వేసిన కమిటీలలో ఎవరున్నారంటే. ఆ రంగములో పని చేస్తున్నటువంటి కార్మికుల ప్రతినిధులు గాని. యితర ప్రజా సంఘాల ప్రతినిధులు గాని కాదు. దాని అడ్వయిజరీ కమిటీలో తీసుకున్న మెంబర్స్ ఎవరంటే.గతములో కాంట్రాక్టులు చేసి ప్రభుత్వాన్ని మోస పుచ్చి, కార్మికుల పొట్టలు కొట్టి నటువంటి కాంట్రాక్టర్లతో నియ

మించబడినటువంటి కమిటీలు యిచ్చే సలహాలు తీసుకొని. యీనాడు, గత సంవత్సరము 100 ఆకుల కట్టకు 9 పైసలు రేటు వుంటే-దానిని సగానికి తగ్గించి. 5 పైసలు 3 పైసలు, 2 పైసలు కొన్నిచోట్ల నిర్ణయించడము జరిగింది. ఖమ్మం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘకార్యదర్శిగా నేను. ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి. నండూరు ప్రసాదరావు, ఎక్స్-ఎం. ఎల్. సి.గిరిజనుల తరపున ఆ సంఘ నాయకుడు ఏలూరు లక్ష్మీనారాయణ, వరంగల్ జిల్లా కోయ ప్రజల తరపున రామచందర్‌రావు, మేమందరము కలసి, నిన్న యీ విషయమై మంత్రిగారి దృష్టికి తీసుకరావటము జరిగింది. కన్సర్వేటర్‌గారు చెప్పి నటువంటి సమాధానము ఏమంటే, యీ నాడు కార్మికుడికి, మేము నిర్ణయించిన రేటు. మినిమం వేజస్ కంటే ఎక్కువ అవుతుందని చెప్పడములో అంతరార్థము ఏమిటో తెలియడము లేదు. 7 రూపాయలు డేలీ వేజస్ పొందడానికి ఆస్కారం ముందని వారు చెబుతున్నారు. నేను మనవి చేసేది. గత సంవత్సరము స్ట్రయిక్స్ చేశారు. అనేక కల్లాలలో కార్మికులు పమలు మానుకున్నారు. దరిమిలా కాంట్రాక్టర్లు దిగి వచ్చారు. వారు కార్మికుల ప్రతినిధుల సమక్షములో ఒక అగ్రిమెంటు చేసుకొని: 9 పైసలు అని ఒప్పుకున్నారు. జాతీయము చేసిన తరువాత ఆ 9 పైసలు అయినా నిలబెట్టకుండా - కార్మికులు సమ్మెచేసి సాధించుకొన్న రేటు- జాతీయము చేసినామంటే ప్రజలలో ఏరకంగా వుంటుందో, దాని రియాక్షన్ ఎట్లా వుంటుందో అర్థము చేసుకోవాలి. జాతీయము చేసిన తరువాత కాంట్రాక్టర్లకంటే దిగజారిపోయిన రేటును మీరు కార్మికులకు యిస్తే ప్రజలకు మన పైన ఎలాంటి అభిమానము ఉంటుంది? ఈ లెజిస్లేషన్‌ను అభినందించాలో: యీప్రయోగాలు చేస్తున్నటువంటి డిపార్టుమెంటును అభినందించాలో అర్థము కాకుండా వుంది. ఇది మార్కెట్టులోకి పైకి వెళ్ళిన తరువాత కోస్తాలో 70 పైసల వరకు పోతుంది. చిన్న విషయము గాదు. కోటాను కోట్లు రూపాయలు గడించిన కాంట్రాక్టర్లకు స్వస్తి చెప్పుతున్నామని. ఈ నాడు కాకులను కొట్టి గద్దలకు వేసే వైఖరిని చేపట్టడమువల్ల వాళ్ళనోళ్ళలో మన్ను పడుతున్నది. ఇది చాలా ముఖ్యమైనటువంటి సమస్య. హరిజన గిరిజన ప్రజల సమస్య.కోయ ప్రజల సమస్యే ఈ వృత్తే వాళ్ళకున్నటువంటి ఆస్తిపాస్తులు ఈవేళ పదిహేను రోజులు కనీసము వారు గంజి త్రాగడానికి నోచుకోలేకుండా నేషనలైజేషన్‌ను ఎవరు ఏర్పమన్నారు? ఈరకంగా చేసి ఏ ప్రజలను ఉద్ధరిస్తామనో అర్థము కావడములేదు. ఈ సీజన్ యీ సంవత్సరము ఏప్రిల్ రెండవవారము నుండి ప్రారంభము అవుతుంది. దానినిరివైజ్ చేయడానికి పూనుకోవాలి. లేకపోతే నేషనలైజ్ చేసినటువంటి చట్టాలు గాలికి ఎగిరిపోయి వారు సమ్మెకు ఉపక్రమించే అవకాశము కలిగించకూడదని మనవి చేస్తున్నాను.

అటవీశాఖామంత్రి (శ్రీసాగి సూర్యనారాయణరాజు)—అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్ చిన్న తరహా అటవీ ఉత్పత్తులు వ్యాపార క్రమ బద్ధీకరణ చట్టము 1971, 6 వ సెక్షన్ క్రింద తునికి ఆకు సేకరణకు యివ్వవలసిన కూలీ రేట్లు నిర్ణయించడములో ప్రభుత్వానికి సలహాలు యివ్వడానికి ఒక సలహా సంఘము ఏర్పాటు చేయబడింది. ఈ సంఘము ప్రభుత్వ భూముల నుండి తునికి ఆకు సేకరించడానికి యీ దిగువ కూలీ రేట్లను సిఫా

రసు చేసింది. భద్రాచలం నార్త్. భద్రాచలం సౌత్. పాల్వంచ. కొత్తగూడెము - వరంగల్ - డివిజన్‌లోని ఏటూరునాగారం ప్రాంతము మొత్తము 252 యూనిట్లు-బస్తాకు రు. 50. లు. 100 ఆకుల కట్ట అయితే 5 పైసలు అని నిర్ణయము చేశారు. కరీంనగర్. మంచిర్యాల. కాగజ్‌నగర్. బెల్లంపల్లి. మొత్తము 57 యూనిట్లు. బస్తా రు. 40 లు 100 ఆకుల కట్ట 4 పైసలు, అక్కడే, 33 మొదలుకొని 243 వరకు, మొత్తము 216 యూనిట్లు బస్తా రు. 30 లు, కట్టకు 3 పైసలు ఏర్పాటు చేశారు, ఖమ్మం డివిజన్ వరంగల్ లోని మెరక భూములు, కరీం నగరం పశ్చిమ డివిజన్. అదిలాబాద్, జన్నారం, నిర్మల్ డివిజన్‌లోని చాలా భాగాలు, నిజామాబాదు, మెదక్ జిల్లాలు కలిపి 78 యూనిటు, బస్తా, రు. 20 ల చొప్పున కట్టకు రెండు పైసలు ఏర్పాటు చేయడము జరిగింది. అందుచేత యీ కమిటీస్ సిఫారస్తులు పూర్తిగా ఆమోదింపబడినవి, సేకరణకు గాను రేటు, జి. ఎం. నెం. 6674-3170-4. 5-1-71 తేదీ ద్వారా నిర్ణయించబడింది. ఈ సేకరణ రేట్లలో హెచ్చు తగ్గులు తునికి ఆకు నాణ్యత మీదను, ఆయా ప్రదేశాలలో అమలులో వున్న కూలీ రేట్లు మీదను ఆధారపడి వుంది. ఇదే తరుణములో మహారాష్ట్రలో 70 వేల ఆకులు గల బస్తాకు 21 నుండి 30 వరకు లభిస్తుంది. అనగా 100 ఆకుల కట్టకు 3, 4 పైసలు నిర్ణయించబడింది. ఈ విధంగా వ్యాపార క్రమబద్ధీకరణ అమలులో వున్న రేట్లను మన పొరుగు రాష్ట్రాలలో యివ్వబడుతున్న రేట్లతో పోల్చిచూస్తే, మన రాష్ట్రములో నిర్ణయించబడిన రేట్లు చాలా సమంజసముగా వున్నవి. ప్రతి శ్రామికుడు ఆకు నాణ్యతను బట్టి ఒక దినములో 150, 200 ప్రణాళిక కట్టలను సేకరించగలడు. సగటు రోజుకు 200 కట్టలు అగును. సగటున సేకరణ ప్రామాణిక-బస్తాకు రు. 30 లు. ఈ విధంగా శ్రామికుడికి రోజుకు సగటున రు. 6 లు. లభించుచున్నవి. ప్రావీణ్యత అవసరమగు పనులు చేయు శ్రామికుల వేతనములతో పోల్చి చూచినప్పుడు ప్రావీణ్యత అవసరము లేని ఈ సేకరణకు రోజుకు రు. 6 లు వేతనము చాలా సమంజసముగా వుంది. ఖమ్మం జిల్లాలోని చాలా యూనిట్లలో సగటున శ్రామికుడు తునికి ఆకు సేకరణలో రోజుకు రు. 7-50 పైసలు సంపాదించుకుంటున్నాడు. ఖమ్మం జిల్లాలో తునికి ఆకు తరుణములో 100 ఆకులు కల కట్టకు 9 పైసలు యివ్వబడినవనే మాట వాస్తవము కాదు. 150 నుండి 250 ఆకుల సేకరణకు 8 పైసలకు మించి లేదు.

శ్రీ మహమ్మద్ రజాబ్ ఆలి:—అది పొరపాటు, డాక్యుమెంట్స్ వున్నాయి.

శ్రీ సాగి సూర్యనారాయణరాజు:—డాక్యుమెంట్స్ మీరు ఏవి ప్రొడ్యూస్‌చేయలేదు మీరు యిలాంటి లేనిపోని మాటలు యిక్కడ మాట్లాడుకుంటే మర్యాద కాదని మనవి చేస్తున్నాను. అందువల్ల తునికి ఆకు సేకరణకు ఆ సంఘము నిర్ణయించిన రేట్లు చాలా సమంజసముగా వున్నవి. రేట్లు ఈ విధంగా నిర్ణయించడము వల్ల అసాధారణ పరిస్థితి ఎక్కడాలేదు. అందుచేత నేను మనవిచేసేదేమంటే, తెలియని ప్రజలను. అమాయకమైన ప్రజలను అన్యాయంగా రెచ్చగొట్టి, వారిని నష్టపెట్టి, ప్రభుత్వాన్ని నష్టపెట్టవద్దని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ:— 2, 3 రోజులలో కొత్తగూడెం సెంటరుకు, భద్రాచలం సెంటరుకు, ఇల్లందు సెంటరుకు రమ్మని నేను కోరుతున్నాను. 9 పైసల చొప్పున మేము తీసుకొన్నట్లయితే కారణం ఏమిటి?

శ్రీ సాగి సూర్యనారాయణరాజు:—అదేసర్. 150 ఆకులు. 200 ఆకులు లెక్క లేకుండా ఇది వరకు వాళ్లకు ఇష్టము వచ్చినట్లు తీసుకొన్నారు. కాబట్టి వీరు అను కొన్న ఈ నూరు ఆకులది కట్టకు కావని మనవిచేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ:—కూలీలు రెప్రజెంట్ చేశారా? కూలీల రెప్ర జెంటేషన్ను మీరు ఏమైనా తీసుకొన్నారా? ఎక్కడ మీరు తీసుకొన్నారు? ఎన్ని పైసలు మీరు పొందారు అనేది గమనములోకి ఉంచకుండా పైగా ఇది అబద్ధమని అన్నప్పుడు ఇది ప్రివిలేజ్ క్రింద కూడ వస్తుందని నేను మనవి చేస్తున్నాను. అధ్యక్షా, నేను సాక్షి ఆధారాలు, చూపిస్తున్నాను. వారు ఆ విధంగా అనడంలో అంతరార్థం ఏమిటి, విచారణకు రమ్మనండి.

మిస్టర్ చైర్మెన్:—వారు స్టేట్మెంట్ చేశారు, మీరు అది తప్పు అంటు న్నారు. వారు తప్పుకాదని అంటున్నారు. దాన్ని గురించి ఇక్కడ మాట్లాడుకొని ఏమి ప్రయోజనం.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ:—లక్షలమంది ప్రజలు పోరాటం చేసి 9 పైసలు సాధించుకొనినటువంటిది అని దానికి సాక్షి- ఆధారాలు. డాక్యు మెంటరీ ఎవిడెన్సుగా అది మీ ముందు ప్రొడ్యూస్ చేస్తూ వుంటే, అది తప్పు అంటే, మేము ఇక్కడ ముడుచుకు కూర్చుంటే ఎట్లా?

మిస్టర్ ఛెయిర్మెన్:—మీ అభిప్రాయము మీది. గవర్నమెంటు అభిప్రాయము గవర్నమెంటుది.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ:— ఆ రకంగా చెప్పితే మేము ఇంకేమీ చెప్పలేము. మీ నేషనలైజేషన్‌లో వున్నటువంటి సారము అలాంటిదే అనండి.

## re:-Abnormal prices of tractors being charged by the Agro Indusrries Corporation,

శ్రీ డి. వెంకటేశం (కుప్పం):—అధ్యక్షా, మన రాష్ట్రం వ్యవసాయరాష్ట్రము. వ్యవసాయ భివృద్ధికి గాను ట్రాక్టర్సు కావాలని కోరడం ప్రతి రైతుకు అలవాటు అయింది, అయితే ఈ ట్రాక్టర్స్ యొక్క ధరలూ, ప్రతి జిల్లాకు ప్రతి స్టేటుకు చాలా వ్యత్యాసాలు ఉన్నాయి. ఈ స్టేటు ట్రేడింగు కార్పొరేషన్సు ప్రతి స్టేటులో కూడ ఉన్నాయి. అవి ఫిక్సు చేసే టటువంటి రేట్సుకును ఆ గ్రో ఇండస్ట్రిస్ కార్పొరేషన్ ఫిక్సుచేసేటటువంటి రేట్సుకును, చాలా తేడాలు ఉన్నాయి. పైగా. ఇది వరలో మద్రాసు స్టేటులో అమ్మిన రేట్లును మన ఆంధ్రలో అమ్మిన రేట్లును మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఇదివరకు కూడ బైలాలన్ అనే ట్రాక్టరు

విత్ పీల్ రైట్సుతో 18 వేల రూపాయలకు మద్రాసు ప్రభుత్వము అమ్మితే. మన ప్రభుత్వము 20 వేలకు వితవుట్ పీల్ రైట్సుతో అమ్మింది. కాని ప్రస్తుత రేట్సు ఎలా ఉన్నాయంటే, బైలాలన్ అనేటటువంటి ట్రాక్టరు మద్రాసులో 19,500 రూపాయలు ధర వున్నది. మన ఆంధ్రప్రదేశ్‌లో రు. 22,500 లు ఉన్నది. అదే ప్రకారంగా జెటార్ అనేది మద్రాసు స్టేటులో రు. 16,800లు అంటే. ఇక్కడ వితవుట్ పీల్సు రైట్సుతో రు. 17,500 లు చొప్పున అమ్మబడుతున్నది. ఇంత హెచ్చు రేట్సు ఎట్లా వచ్చినాయి? ఈ వ్యత్యాసాలకు కారణములు ఏమిటి? స్టేట్ ట్రేడింగు కార్పొరేషన్ ఫిక్సు చేసిన ధర ఏమిటి. ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఫిక్స్ చేసిన ధరఏమిటి? ఇవి ఏ బేసిస్ మీద పిక్స్ చేస్తున్నాయి? ఈ వ్యత్యాసాలకు కారణములు ఏమిటో తెలియజేయవలపిందిగా కోరుతున్నాను.

Minister for marketing (Sri Ramachandra Rao Kalyani):—

The Andhra Pradesh State Agro-Industries Corporation is not aware of the break up of the prices charged by the Tamilnadu Agro-Industries Corporation Ltd. This Corporation is broadly following the price fixation formula approved by the State Trading Corporation and the Government. of India.

In case of direct imports by the Corporation the formula applied for fixing the sale price is as follows :—

1. Cost & Insurance plus Freight value (Plus)
2. 3% towards port and handling chages (plus)
3. 16½% Margin on C. I. F. value including 1½% S. T. C's services are to be rendered.
4. Customs duty at actuals (plus)
5. Despatching, Freight as local clearing upto our Godown at actuals (plus)
6. Rs. 150/- upto 20 H. P. and Rs. 150/- plus cost of oils and lubricants towards pre-sale charges ;
7. 9% financing etc. charges (plus)
8. Andhra Pradesh General Sales Tax at 5.51%

In the case of tractors purchased from other Corporation, the price fixation formula follcwed by us is as follows :

The Government of India allots tractors for distribution to certain corporations which are generaly in States having port facilities or where these tractors are assembled from parts imported in semi-knocked-down condition.

1. Purchase price plus C. S. T. paid to them (plus)

2. 11% Margin on C. I. F. (4% being appropriated by the other Corporation) out of which 3 Free after sales services are to be rendered) (Plus)

3. Despatching, Freight and other charges at actuals (plus)

4. Cost of Pre-sale service if not done already by other Corporation (plus)

5. 9% Financing etc. charges (plus)

6. Andhra Pradesh General Sales Tax at 5.51%

The price at which we are supplying those tractors to farmers has a direct bearing on the varying price structure for the tractors supplied to us. For example previously U. P. Agri was supplying Zetor 2011 tractor @ Rs. 12,400/-approximately, whereas, presently they are charging us Rs. 13,500 approximately, for the present consignment of the same tractor. Similarly, previously, Tamil Nadu Supplied to us Byolarus tractors at Rs. 15,400 whereas they are now charging us Rs. 17,100 for the same tractor. Supply of tractors for this State is being mostly made through other Corporations whereby freight and other incidentals are further added on fixing the sale price in this State. Further, being in land, we are incurring heavy expenditure on freight and other incidentals, whereas Tamil Nadu is at an advantage, Madrasl being a sea-port. Therefore Tamil Nadu Corporation rates wil always be more favourable than ours.

It is not clear what the Tamil Nadu Corporation quoted for earlier consignments of tractors. It may be pointed out that in general that for recent consignments; there has been considerable increase in C.I.F. price itself. In fact the A. P. Corporation has also sold some Byalarus tractors at Rs. 18,000 about six months ago, and also some other tractors at Rs. 20,000 which compare well with Tamil Nadu prices.

The latest tentative prices fixed for the various makes of tractors now under distribution by this Corporation are as follows ;

| | |
|---|---|
| Byalarus (50 HP) | Rs. 22,500 |
| Zetor 2011 (20 HP) | Rs, 17,500 |
| Zetor 5511 (55 HP) | Rs. 24,450 |
| U. 650 M (65 HP) | Rs. 25,690 |

The difference cannot be explained unless the fact whether the Tamil Nadu rate is the current rate or the old rate is known. To know the position and be sure of our ground, we must correspond with Tamil Nadu, get to know the facts, and also ascertain

the break up of the price and the various margins thereof. Apart from the above the following factors influence our higher cost, particularly in respect of tractors purchased from the Corporations:

1. Freight and other incidentals from the port of landing,
2. margins of the importing Corporation and probably local sales.
3. Higher C.I.F, cost of machines in respect of recent consignments.

Till such time as the real cost and break up of the cost of the Tamil Nadu tractors is known, it is not possible to answer the Hon'ble Member's question with any assurance.

The A. P. Corporation is breoadly following the formula approved by the State Trading Corporation and the Government of India infixing its rates.

శ్రీ డి. వెంకటేశం:—మంత్రిగారి సమాధానంలో ,'This Corporation is not aware of the rates prevailing in other Statcs, అని అన్నారు.

శ్రీ రామచంద్రారావు కల్యాణి:—మీరు టెమిల్‌నాడుది ఆ రేటు ఇస్తే, అక్కడ ఎప్పుడు పర్చేస్ చేసినారు. ఏ కన్సైన్మెంటులో. ఎప్పుడు ఆ రేటువుండినది, అది చెప్పితే క్లారిఫై చేసి చెప్పుతాను.

శ్రీ డి. వెంకటేశం:—ఇన్సిడెన్సు చార్జీస్ అని 9 పర్సెంట్ ఎక్కువగా పిక్స్ చేస్తున్నారు. స్టేట్ ట్రేడింగు కార్పొరేషన్ కంటే ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ వారు ఎక్కువ పిక్స్ చేస్తున్నారు ఎందుకని? దానిని తగ్గించేటట్లు చూడమని కోరుతున్నాను.

శ్రీ రామచంద్రరావు కల్యాణి:—అది మేము పిక్స్ చేయడం లేదు. స్టేట్ ట్రేడింగు కార్పొరేషన్ గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు పిక్సు చేసిన ప్రకారము చేస్తున్నారు. మరి గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు పిక్స్ చేసిన ప్రకారము మేము అమ్ముతాము. మాకు అతారిటీ లేదు.

## POINT OF INFORMATION.

**re : Sales Tax on ready made garments.**

శ్రీ కె. సి. శ్రీరంగయ్య:—ఫైనాన్స్ మినిస్టర్‌గారు యీ సేల్స్‌టాక్స్ పైన ఏమైనా చెప్పాలని కోరుతున్నాము. దానిపైన గవర్నమెంట్ చర్య తీసుకొని చిన్న వృత్తులవారికి సహాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. విజయభాస్కరరెడ్డి:— స్టేట్‌మెంట్ చేశాము, చిన్నచిన్న వృత్తులలో ఉన్నవారి సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో పరిశీలన చేస్తున్నాము. మనకు ఇబ్బంది

ఏమిటంటే— చిన్నవారికి ఇస్తే లాభం ఉంటుందిగాని - యీ కన్సెషన్ తీసుకొని పెద్దవారు చాలా ఎక్కువ డబ్బు సంపాదిస్తారేమోనని — యీ చిన్నవారికి ఎట్లా సహాయం చేయాలన్నది ఆలోచిస్తున్నాము.

## PAPERS LAID ON THE TABLE :

### Amendments to the Co-operative Societies Rules, 1964,

1. Sri K. Brahmananda Reddy, Sir I beg to lay on the Table a copy of the amendments to the Andhra Pradesh Co-operative Societies Rules, 1964 made in G. O. Ms. No. 70-P&C (Coop. IV) dtd. 12-10-1970 and G. O. Ms. No. 71 P&C (Coop. III) dtd. 13-10-1970 as required under section 130 (2) of the Andhra Pradesh Co-operative Societies Act, 1964.

### Amendments to the A. P. Motor Vehicles Rules, 1964.

Dr. M. N. Laksminarasaiah, Minister for Transport Sir, I beg to lay on the Table under sub-section (3) of section 133 of Motor Vehicles Act, 1939, copies of the Notifications issued under Memo No. 1442/ Tr. I/70-14, Home (Tr. I) Department, dtd 30-11-70 containing an amendment to the Andhra Pradesh Motor Vehicles Rules, 1964.

### Rules relaing to the tranisactions in respect of deposits, issued in G. O. M. S. No. 519 Municipal Administraion, dated 4-9-70.

3. Sri N. Chenchurama Naidu, Minister for Municipal Administration:- Sir, I beg to lay on the Table a copy of the Rules relating to the transactions in respect of deposits etc, issued in G. O. Ms. No, 519, Municipal Administration, dated 4-7-70 and published in Rules Supplement to Part-I of the Andhra Pradesh Gazette dated 23-7-70, as required under sub-section (2) of section 327, of the Andhra Pradesh Municipalities Act, 1965.

### Rules made under the Municipalities Act. 1965.

4. Sir, I beg to lay on the Table opies of the following Rules made under the Andhra Pradesh Municipalities Act, 1965 as required under sub-section (2) of section 327 of the said Act.

| Sl No. | No. and date of the G. O. | Date publication in the Gazette |
|---|---|---|
| 1. | G. O. Ms. No. 36, M. A. dt. 20-1-70 | 5-3-70 |
| 2. | G. O. Ms. No. 62, M. A. dt 28-1-70 | 23-4-70 |
| 3. | G. O. Ms. No. 123 MA dt. 28-2-70 | 2-4-70 |
| 4. | G. O. Ms. No. 297, M. A. dt. 20-4-70 | 11-6-70 |
| 5. | G. O. Ms. No. 406, M. A. dt. 27-5-70 | 9-7-70 |

Appropriation Accounts 1969-70, Finance Accounts 1969-70 and the Report of the Comptroller and Auditor-General of India for the Year 1969-70 of the Government of Andhra Pradesh.

The Minister for Finance (Sri K. Vijayabhaskara Reddy) :—Sir, I beg to lay on the Table a copy in each of the Appropriation Accounts 1969-70, Finance Accounts 1969-70 and the Report of the Comptroller and Auditor General of India for the year 1969-70 of the Government of Andhra Pradesh under clause (2) of Article 151 of the Constitution of India.

The Andra Pradesh Minor Forest Produce (Regulation of Trade in Abnus Leave) Rules, 1970.

Sri S. Suryanarayana Raju : Sir, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Minor Forest Produce (Regulation of Trade in Abnus Leave) Rules, 1970 made in exercise of the powers conferred by Section 19(8) of the Andhra Pradesh Minor Forest Produce (Regulation of Trade) Ordinance, 1970, read with Section 24(2) of the Andhra Pradesh Minor Forest Produce (Regulation of Trade) Act, 1971 and published as Notification No. 30 of the Rules Supplement to Part-II Extraordinary of the Andhra Pradesh Gazette, datede 5th Deeember, 1970.

Amendment to the Andhra Pradesh Khadi and Village Industries Board Rules, 1969.

Sri G. C, Venkanna :—Sir, I beg to lay on the Table a copy of the amendment to the Andhra Pradesh Khadi and Village Industries Board Rules, 1969. made in G.O.Ms. No. 102, Industries and Comerce dated 5th February 1971 as required by sub-sections (3) of Section 28 of the Andhra Pradesh Khadi and Village Industriee Board Act, 1958 as amended by the Andhra Pradesh Khadi and Village Industries Board (Amendment) Act, 1962.

Mr. Chairman : Papers laid.

## PRESENTATION OF THE REPORTS OF THE COMMITTEE OF PRIVILEGES

Sri A. Someswara Rao (Nidumolu) :—Sir, on behalf of Sri Vasudev Krishnaji Naik, Chairman, Committee of Privileges, I beg to present the Seventh and Eight Reports of the Committee of Privileges on the following two Questions of privileges.........

1. Question of Privilege which was referred to the Committee on 10th September; 1969 (notice given by Sri T. G. L. Thimmiah, M.L.A.)
2. Question of Privilege which was referred to the Committee on 31st March, 1970 (notice given by Sri Vavilala Gopalakrishnayya, M.L.A.)

Mr. Chairman :—Reports presented.

## MOTION UNDER RULE 265 OF THE ASSEMBLY RULES

re : Leave of Absence to Smt. Rama Kumari Devi, M.L.A.,

Dr. M. N. Lakshminarasaiah : Sir, I move :

"That under Rule 295 of the Andhra Pradesh Legislative Assembly Rules, leave of absence be granted for this Session to Smt. Rama Kumari Devi, M.L.A., as she is ill".

Mr. Chairman : Motion moved.

(Pause).

The Question is :

"That under Rule 265 of the Andhra Pradesh Legislative Assembly Rules, leave of absence be granted for this session to Smt. Rama Kumari Devi, M.L.A., as she i ill."

The Motion was adopted.

## GOVERNMENT BILLS

The Andhra Pradesh Ceiling in Agricultural Holdings (Amendment) Bill, 1971.

శ్రీ వి. వి. కృష్ణంరాజు(తుని):—అధ్యక్షా. 1961వ సం. భూ కమదాల గరిష్ఠ పరిమితి చట్టమును సవరిస్తూ ఇవాళ ప్రతిపాదించిన 1971 సవరణ బిల్లులో ఉన్న చాలా అంశాలు ఆమోదించవలసిన విషయములే. కోఆపరేటివ్ సెక్టార్‌లో, రాష్ట్రస్థాయిలో కేంద్రస్థాయిలో ఉన్నటువంటి భూముల విషయంలో మినహాయింపుల చట్టం అమలులోకి వస్తుందనిచెప్పటం సంతోషించ తగినది. ప్రభుత్వం ఇదివరలో సీలింగ్ యాక్టు ప్రకారం వన్‌తర్డ్ సీలింగు భూమినిపశుగ్రాసానికి మినహాయించటం జరిగింది తోటలు కూడమినహాయించటం జరిగింది. ఇప్పుడు తోటలు మినహాయింపు తీసివేశారు. అయితే పశుగ్రాశానికి సంబంధించిన భూములకు ఉన్న మినహాయింపు తీసివేయటం వ్యవసాయ రంగంలో ఉన్న రైతులకు చాలా ఇబ్బంది కరమైన విషయము ఈ రోజులలో జర్సీఅని, మొర్రా అని బాగా పాలు ఇచ్చే జాతులు రైతులు పెంచటం జరుగుతున్నది. ప్రజానీకం పెరిగిన కారణంచేత పశుగ్రాసానికి గల భూమి యీ ప్రాంతంలో లేదు. ఇటీవల అడవులు. కంచెలు, బీడులలో లక్షలాది ఎకరాల భూమి పేదలకు ఇవ్వటము సంతోషమే. కాని ఇవాళ గోభూమి దేశంలో కనుపించటంలేదు. సీలింగు దృష్ట్యా. సీలింగ్ మేరకు వన్‌తర్డ్ భూమి పశుగ్రాసానికి భూమి లేని కారణంచేత పశువులు మేపుకొని వ్యవసాయం చేసే రైతుకు ఇబ్బందికరంగా ఉన్నది.

సాధారణంగా సీలింగ్ ఈ దేశంలో 30 ఎకరాలు, 40 ఎకరాలు ఉండవచ్చు. అట్టి పరిస్థితులలో పశువులచేత వ్యవసాయం చేసుకొనే అవకాశం ఉన్నది గాని ట్రాక్టర్ పెట్టి వ్యవసాయం చేయడం చాల యిబ్బంది కరమైన విషయం. అది రైతుకు

సాధ్యమయ్యే విషయం కాదు. కనీసం ప్రభుత్వం అది అయినా యోచిస్తారేమోనని అనుకొన్నాము. ఇదివరకు కాఫీ, రబ్బరు, తోటలతో పాటు యాలకులు. కోకో కూడ పెట్టడం జరిగింది. అది కమర్షియల్ క్రాప్ కాబట్టి అన్ని విధాల రాష్ట్రానికి ఉపయోగ కరమైనవి. కో ఆపరేటివ్ సెక్టార్‌లో ఉండే కొన్ని కొన్ని ల్యాంకుల అప్పుల ద్వారా వారికి సంక్రమించే భూమిని తిరిగి అప్పులు వసూలు చేసే పర్యంతం కూడ మినహా యింపు చేయడం జరిగింది. ఈ పరిస్థితులలో ప్రభుత్వానికి లక్షలాది ఎకరాలు భూమి ఉన్న మాట వాస్తవం. దానిని కూడ మినహాయిస్తూ కనీసం పశుగ్రాసం కూడ లేకుండా చేయడం ప్రభుత్వం యోచించ వలసిందిగా నేను కోరుతున్నాను. మొత్తం మీద ఈ బిల్లు సామ్యవాద సిద్ధాంతానికి. లేదా ఈ నాడు ఇందిరాగాంధిగారు చూపించే సోషలిస్టిక్ పాట్రన్ ఆఫ్ సొసైటికి ముందంజ వేస్తూ ఉన్నదనేది చెప్పక తప్పదు. దానికి ముఖ్యంగా మన రాష్ట్రం అగ్రస్థానం వహించిందని చెప్పక తప్పదు. సీలింగ్ పెట్టడం ద్వారా రైతుకు భూమి తగ్గినమాట వాస్తవమే. సెంట్రల్ గవర్నమెంటువారు డెత్ డ్యూటీతో అగ్రికల్చర్ ప్రాపర్టీ కలపడం, వెల్తు టాక్స్‌లో అగ్రికల్చరల్ ప్రాపర్టీ కలపడం, ఈ స్థాయిలో రైతుయొక్క వ్యవసాయ భూమి గరిష్ట పరిమితి నిర్ణయించడం దృష్ట్యా కొన్ని యిబ్బందులు ఉన్నాయి. ఇందిరాగాంధిగారు పీడిత జనానికి ఆదర్శప్రాయంగా వుండి. సోషలిజాన్ని నెరవేర్చేటటువంటి కార్యక్రమానికి మన బ్రహ్మానందరెడ్డిగారు ముందడుగు వేస్తున్నారు. అభినందించక తప్పదు. కాని ముఖ్యంగా పశుగ్రాసం అయినా చూడవలసిందని కోరుతున్నాను. మొన్న మొన్ననే ఆవుదూడ అని సింబల్ పెట్టుకొన్నాము. ఆ ఆవు దూడకు పాలు కావాలంటే ఆవు మేయకపోతే పాలు యివ్వదు. అట్టి పరిస్థితులలో రైతాంగం వ్యవసాయం చేయడం చాలా కష్టమైన విషయం. పూర్వం విశాఖపట్టణంలో చెట్టుమాస్టారు ఒక పద్యం చెప్పారు. పాలు యిచ్చే ఆవును అమ్ముకొని పై ఖర్చునుపెట్టి ఎద్దును కొన్నారు అని. అదే విధంగా రైతాంగం పశువులను అమ్ముకొని ట్రాక్టరు కొనుక్కొని దాని చేత వ్యవసాయం చేయించాలంటే అన్ని విధాల కష్టతరమైన విషయం. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పునరాలోచన చేయవలసిందని కోరుతూ, ఈ నాడు ఈ విషయంలో జనరల్‌బిల్లుగా ఆమోదిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. నిరంజనరావు:—ఈ బిల్లు యింట్రడ్యూస్ చేసినప్పుడు క్రిందటిసారి రీజినల్ కమిటికి పోకముందు ఈ క్లాజ్ క్రింద ఎగ్జంప్షన్ తీసివేస్తే భూమి ఎంత మిగులుతుంది అని అడిగాము. ఆ సమాచారం యిస్తాము అన్నారు ఆ సమాచారం యిస్తే యిక్కడ డిస్కషన్‌కు వుపయోగపడుతుంది. రెగ్యులర్ డిస్కషన్‌వచ్చినపుడు యిస్తామని చెప్పారు.

మిస్టర్ చైర్మన్:—ఎవరు చెప్పారు?

శ్రీ బి. నిరంజనరావు:—ఆర్థిక మంత్రిగారు అన్నారు.

Mr. Chairman:—I will verify it and let you know about it.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల):—అధ్యక్షా, ఉన్న మినహాయింపులను రద్దు చేయడానికి ప్రభుత్వమువారు శాసనం తెస్తున్నారు. అంతవరకు చాల సంతోషం. మనకు అమలులో ఉన్న లాండ్‌రిఫారమ్స్ చట్టం వల్ల సామ్యవాదాన్ని స్థాపించడానికి చేరువలోకి వెడుతున్నామా అన్నది ఆలోచించినప్పుడు అది సాధ్యం కాదేమోనని పిస్తున్నది. ఈ మినహాయింపుల వల్ల ప్రభుత్వం తీసుకోవలసిన భూమి ఏమాత్రం ఉంటుంది, దీనికి కంపెన్‌సేషన్ ఏమాత్రం చెల్లించవలసి ఉంటుంది. అంత మొత్తం ప్రభుత్వం స్వాధీనంలోయున్నదా లేదా అనేవిషయాలనుగురించి వారు ఏమి చెప్పలేదు. సరాసరి ఆస్థిమీద ఉండే హక్కును రద్దు చేయకపోయినా ప్రభుత్వాలు కంపెన్‌సేషన్ చెల్లించవలసిన పద్ధతిమీద రాజ్యాంగాన్ని సవరిస్తే ఈ చట్టాన్ని అమలు జరపడం సాధ్యపడుతుందేమో తప్ప లేనప్పుడు నామినల్‌గా ఎగ్జంప్షన్స్‌ను రద్దు చేయడమే జరుగుతుంది గాని ప్రభుత్వం అవసరమైన ధనాన్ని సమీకరించలేనటువంటి కారణాన అవి అమలులోకి వస్తాయనే నమ్మకం లేదు. వారు ఈచట్టాన్ని పెట్టినప్పుడు స్పష్టంగా చెప్పి ఉండాలి. ఇంత భూమి మనకు వస్తుంది, యింత కంపెన్‌సేషన్ చెల్లించవలసి యున్నది, దీనికి యింత ప్రొవిజన్ ఈ సంవత్సరములో చేస్తున్నాము, రెండు సంవత్సరాలలో చేస్తున్నాము. తీసుకొన్నటువంటి భూములను ఫలానా విధంగా అక్కడ ఉన్నటువంటి పేదలకుగాని, కో-ఆపరేటివ్స్‌కు గాని పంపకం చేయడానికి ఆలోచిస్తున్నాము, అని ఏదైనా కన్‌స్ట్రక్టివ్‌గా చెప్పి వుండాలి. దురదృష్టం ఏమిటంటే చాల హ్యూజ్ మెజారిటి ఉన్నది కాబట్టి రోడ్ రోలర్‌గాలా సాగిపోతుంది. ఏదిచెప్పినా ఏది చెప్పకపోయినప్పటికి చట్టాలుపెట్టుకొన్నటువంటురీతిలో సాగిపోవడానికి సావకాశం ఉన్నది. కనీసం సభ్యులు చర్చించడానికి అవసరమైన సమాచారాన్ని కూడ వారు మన ముందు పెట్టలేకపోతున్నారు. లాండ్ రిఫారమ్స్ ఎఫెక్టివ్‌గా తీసుకు రావడానికి మొత్తంగా సంపద మీద సీలింగ్ పెట్టకుండా భూముల మీద మాత్రమే సిలింగ్ పెట్టడం వల్ల దేశంలో సమస్యలు పరిష్కారం అవుతాయా అనే సందేహం నాకు వున్నది. నేను ప్రారంభం నుంచి నా అభిప్రాయం చెపుతున్నాను. ఒకే వ్యక్తి ఒక యిండస్ట్రీ 10 లక్షల రూపాయలు 20 లక్షల రూపాయలు పెట్టి నిర్వహిస్తూనే ఉన్నాడు. లేదా ప్రభుత్వంలో ఉన్నతోద్యోగిగా ఉండి విపరీతమైన ఆస్తిపాస్తులను సంపాదించుకొంటూనే వున్నారు. ఇదేగాక ఆయనకు తిరిగి మనల్యాండ్ సీలింగ్ యాక్టు ప్రకారం వ్యవసాయం చేసేరైతులకు ఎంతైతే హోల్డింగ్స్ ఉండవచ్చునని చెప్పామో యితర విధాల ఆస్తిపాస్తులు ఉండి అదనంగా సంపాదించుకోడానికి అవకాశం ఉన్నటువంటి వ్యక్తులకు కూడా రైతులతో పాటు సీలింగ్స్ ఏర్పాటు చేస్తున్నారు. అది ఎంత వరకు సమంజసం? ఈ చట్టంలో అది సాధ్యం కానప్పుడు మొత్తంగా వ్యక్తుల యొక్క ఆస్తుల మీద లేదా సంపదమీద సీలింగ్ పెట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా? లేదా? ఆ విషయం ఆలోచించవలసిన అవసరం వున్నది. ఇప్పుడు లాంగ్ లీజెస్ యిచ్చారు. ఒక్కొక్కరికి 99 సంవత్సరాలకు, లేదా 20 సంవత్సరాలకు 400 ఎకరాలు, 500 ఎకరాలు లీజ్‌కు యిచ్చారు. మొన్ననే యిక్కడ ఆర్థిక మంత్రిగారు చెప్పారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక విద్యాసంస్థకు 500 ఎకరాలు కౌలుకు యివ్వబడ్డాయి అని. అయితే ఈ చట్టంలో అది రావడంలేదు. ప్రభుత్వం తాలూకు భూములు

కోపరేటివ్ సంఘాల భూములు మినహాయించారు. గాని ఒకే వ్యక్తికి 500 ఎకరాలు కౌలుకు యిచ్చిన భూములు అంతా వారి పరంగా వందల సంవత్సరాలు ఉండిపోవల సిందేనా? ఈ సంపదనంతా వ్యక్తులు గాని, సంస్థల పేరగాని వారు అనుభవిస్తూ ఉండవలసిందేనా? అన్న విషయానికి ఈ శాసనంలో ఎక్కడా సమాధానం కనిపించ డం లేదు. మనకు ఈ చట్టం 1961 లో అమలుకు వచ్చినది. మాగాణికి ఒకరకమైన సీలింగ్ మెట్టకు ఒకరకమైన సీలింగ్ అలాగే తరాలను బట్టి ఏవో నిర్ణయాలు చేశారు. 61 తరువాత మనకు అనేక ప్రాజెక్టులు వచ్చినాయి. నీటి వనరులు కల్పించాము.. వాచంపాడు గాని, నాగార్జున సాగర్ గాని. గుంటూరు చానల్ స్కీముగాని, తోట పోరి పాలెం పంపింగ్ స్కీము గాని యింకా అనేక రకాల ప్రాజక్టులు వచ్చినాయి.

ఆ రోజులలో మెట్ట భూమి అయితే అందరికి 200. 100 ఎకరాలు కూడా మిన హాయింపు చేశాము. ఈ నాడు ప్రాజెక్టుకువచ్చి మాగాణిగా భూమి తరాలు మార్పు చెందిన తరువాత యీ నాడు ల్యాండు సీలింగు యాక్టును అమలు చేయడానికి గవర్న మెంటు దగ్గర మెషినరీ వున్నదా అని అడుగుతున్నాను. లాండు సీలింగ్సు యాక్టు అమలు చేయడానికి అవసరమైన ఎఫెక్టివ్ మెషీనరీ ప్రభుత్వానికి లేదనే విషయం మనకు అనుభవంలో వున్నది. పెద్ద ప్రాజెక్టులు, చిన్న ప్రాజెక్టులు వచ్చిన తరువాత. మొన్నటి వరకూ మెట్టభూములుగా వుండి. యిప్పుడు అన్ని ప్రయోజనాలూ పొందు తున్నప్పుడు — మాగాణి అయిన తరువాత తగుమార్పు చేస్తున్నారా లేదా అనే విషయంకూడ ఆలోచించవలసి యున్నది. దేశంలో లాండు సీలింగ్సు ఏర్పాటు చేస్తున్నాము. దేశంలో జనాభాకూడ పెరుగుతున్నది. దేశంలో ప్రతి కుటుంబంలోనూ ప్రభుత్వ అంచనాల ప్రకారమే యిద్దరు ముగ్గురు బిడ్డలు అంటే కూడా వున్న కొద్దిపాటి భూమికూడా క్రమేపీ తగ్గిపోతుంటే యిక ప్రయోజనకరమైన సేద్యం చేయడానికి అవ కాశం వుంటుందా? ఫ్రాగ్మెంటేషను లేకుండా. 5 ఎకరాల స్థాయికి దిగిపోకుండా వుండే మార్గాలు ప్రభుత్వం ఆలోచిస్తున్నదా?ఇప్పటి సీలింగ్సు ప్రకారం భూమి వుంచితే రెండు మూడు తరాలు జరిగే టప్పటికి వచ్చే పరిస్థితి ఏమిటి? రైతు ఆర్థికంగా బ్రతక డానికి అవకాశాలు వున్నయా లేవా అనేదికూడా ఆలోచించాలి అన్నిటి కంటె ప్రధాన మైన దేమంటే — మినహాయింపులు తీసేస్తున్నప్పు దీని వల్ల వచ్చేభూమి ఎంత, భూమికి కాంపెన్సేషను పే చేయడానికి ప్రభుత్వం దగ్గర సొత్తు వున్నదా లేక పోతే కాంపెన్సేషను రెడ్యూస్ చేయడానికి కాన్స్టిట్యూషను మార్చవలసినది అని షసోలిస్ట్ పాట్రన్ అఫ్ సొసైటీలో మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి రికమెండు చేస్తుందా? ఒకే వ్యక్తి వివిధ రూపాలలో సంపదను పెట్టుకుంటే ప్రభుత్వం అంగీక రిస్తుందా? ఒక యిండస్ట్రీ ఒకచోట. ఉన్నత ఉద్యోగం ఒకచోట, మేడలు. డాబాలు మరొకచోట. పొలం మరొకచోట — యిట్లా వుండి ఒక చట్టం క్రింద ఒక సౌకర్యం మరొక చట్టం క్రింద మరొక సౌకర్యం కాకుండా యీనాడు సంపదకు సీలింగు పెట్టే ఆలోచన యీ ప్రభుత్వానికి యీ సోషలిస్టు పాట్రన్‌లో వున్నదా? దానిమీద కూడ శ్రద్ధ చూపించవలసినదిగా కోరుతూ, నేను విరమిస్తున్నాను.

శ్రీ టి.వి. రాఘవులు (గోపాలపురం):—అధ్యక్షా, ఇప్పుడు సభవారి ఎదుటకు భూగరిష్ఠపరిణామాలకు వర్తించే ఒక ప్రత్యేకమైన సవరణబిల్లు తేబడింది. లోగడ చేసిన శాసనంలోవున్న మినహాయింపుల క్రింద అనేకమంది గరిష్ఠపరిణామాలకు మించిన భూములను వుంచుకుంటున్నారు. ఈ నాడు ఒక అడుగు ముందుకువేసి భూమికావాలనే కోరికవుంటే ఎక్కువ మంది ప్రజానీకానికి భూమి లివ్వడానికి వీలుంటుందనే ఆలోచనగా యిదివరకు చేసిన రకరకాల మినహాయింపులను తొలగించుచున్నాము యిప్పుడు. చాలా సంతోషం. ఆయితే. యీ తొలగింపులవల్ల ఏమాత్రం భూమి అదనంగా వస్తుంది. అదనంగావచ్చే భూమి సేకరించడానికి మెషినరీ ఏమిటి. బీదలకు పంచవలసివస్తే ఏవిధంగా యిస్తారు. ఉచితంగా యిస్తారా: లేక పోతే డబ్బుగా యిస్తారా. యిన్‌స్టాలుమెంట్సులో తీర్చుకొనే పద్ధతిమీద యిస్తారా. రైతుకు కాంపెన్సేషను ఎప్పుడు యిస్తారు అనే ప్రశ్నలు ప్రతి పక్షంనుంచి అడుగుతున్నారు. ఇదంతా వివరాలతో కూడిన వ్యవహారం. నాకు తెలిసినంతవరకు ఒక ఆంధ్ర ప్రాంతములో యీ మినహాయింపులు తొలగిస్తే 50 వేల ఎకరాలు వస్తుందనుకొంటున్నాను. తెలంగాణా ప్రాంతములో కూడా 30 వేల ఎకరాలు రావచ్చు. ఇది చాలా సంతోషమైన విషయం. ఇది ఈ నాడు మనం చెప్పుకొనే కొత్త సమాజాన్ని దృష్టిలో పెట్టుకొని. ప్రజలలో వున్న భూదాహం తీర్చడానికి ఉపకరిస్తుంది. అభివృద్ధి కోరేవారందరూ దీనిని సమర్థించుతారనడంలో సందేహం లేదు. కానీ, ఇందులో యిబ్బంది ఏమంటే మెషినరీ అనేది మానవ ప్రవృత్తి తెలిసినట్లయితే- కాంషస్‌గానో, అన్‌కాంషస్‌గానో క్లాస్ మెంటాలిటీ వుంటుంది. కాన్‌షన్స్ వుంటుంది కనుక మెషీనరీ ఎట్లా పనిచేస్తుందీ, ఎవరు చిక్కులు తెస్తారు, చేయవలసినది చేయకపోతే పీనలు ప్రొవిజన్సు ఎవరు వర్తింపజేస్తారు? ప్రత్యేకమైన సిబ్బందికి యీ ప్రభుత్వం వేయకపోతే యిది కేవలం నామమాత్రంగా స్టాట్యూట్ బుక్‌లోనే వుంటుంది తప్ప ఆశించిన ఫలితాలు రావనే బెంగకు కూడా కారణం వున్నది. ప్రభుత్వంవారు యిదంతా గమనించి దీని యింప్లిమెంటేషనులో శ్రద్ధ తీసుకొని, తగిన స్టాఫును యివ్వడం చాలా అవసరం. ఇప్పటివరకు ప్రిన్సిపల్ యాక్టు క్రింద ఎగ్జంప్షన్సు క్లెయిమ్ చేసిన లాండ్సుకు యీ సవరణ పాస్ కాగానే అ ఎగ్జంప్షన్సు పోతాయని నేను అర్థం చేసుకుంటున్నాను. అయితే ఈ నాటి వరకూ ఎగ్జంప్షన్సు అనుభవించిన భూములకు మనం యీ క్లాజు ద్వారా పరోక్షంగా రిట్రాస్పెక్టివ్ ఎఫెక్టు యివ్వడం న్యాయశాస్త్ర రీత్యా ఎంతవరకు మంచిదనేది ప్రభుత్వం పరిశీలన చేయించడం బాగుంటుందని కూడా నేను సవినయంగా మనవి స్తున్నాను. ఇది చాలా అభివృద్ధికరమైన మెజర్. ఇందుకు నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఇది తప్పవిసరిగా జరగాలని మరొకసారి మనవి చేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. మదనమోహన్:— అధ్యక్షా, తెలంగాణా రక్షిత కౌలుదారీ బిల్లు 1950 లో హైదరాబాదు గవర్నమెంటువున్నప్పుడు తెలంగాణా ప్రాంతమును దృష్టిలో పెట్టుకొని ఒక పెద్ద ప్రోగ్రెసీవ్ మెజర్‌గా, రివల్యూషనరీ పీస్ ఆఫ్ లెజిస్లేషనుగా తీసుకురాబడింది. దానిని యావద్భారతదేశంలో యితరరాష్ట్రాలలో ఆదర్శంగా తీసు

కొని అమలు చేసుకోవడం కూడా జరిగింది. 1956లో తెలంగాణా ఆంధ్రులు కలిసి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఎన్నో అవుట్ డేటెడ్ లాస్, ఎనాక్ట్‌మెంట్సు బ్రిటిషు రోజుల నుంచి మదరాసులో వున్నవి, మదరాసు నుంచి ఆంధ్రకు ఆ తరువాత ఆంధ్ర నుంచి ఆంధ్రప్రదేశ్‌కు కూడా తీసుకు రావడం జరిగింది. అవి అవసరమైనా లేకపోయినా. అవుట్ డేటెడ్ అయినా కూడా తెలంగాణా ప్రాంత ప్రజలమీద ఎటువంటి రియాక్షను వస్తుందనే ఆలోచన కూడా లేకుండా రుద్దడం జరిగింది. లాండు రిఫారమ్సు యాక్టు, తెలంగాణా ప్రాంతములో తెచ్చిన టెనెన్సీ యాక్టు యిప్పటి వరకు కూడా సంజీవరెడ్డిగారి ప్రభుత్వంగానీ. సంజీవయ్యగారి ప్రభుత్వంగానీ, బ్రహ్మానందరెడ్డిగారి ప్రభుత్వంగాని, వ్యక్తిగతంగా ఎవరికి బాధ్యత వుందో నేను చెప్పడంలేదు. కానీ ఆంధ్ర ప్రాంతం నుంచి ఆంధ్ర ప్రదేశ్‌నుంచి వచ్చే రిప్రజెంటేటివ్స్ ప్రజల పేరు చెప్పుకొనివచ్చి సామ్యవాద, సోషలిజం అని మాట్లాడేవారు, చల్లపల్లిరాజాగారుకానీ. బుల్లిబాబుగారు కానీ. —— మహారాజులు పెత్తందారులు తెచ్చిన యీ లెజిస్లేషను రియాక్షనరీ పీస్ అఫ్ లెజిస్లేషను అని నేను భావిస్తున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—— రామేశ్వరరావుగారు ఏ జమీందారుగారు?

శ్రీ ఎ. మదనమోహన్:—— జమీందారులు ఎక్కడ వున్నాగాని —— నేను ఇప్పుడు తెలంగాణా ప్రాంతం ఆంధ్ర ప్రాంతం విషయాలు మాట్లాడటంలేదు, ప్రోగ్రెసీవ్ పీస్ ఆఫ్ లెజిస్లేషను తెచ్చినప్పుడు వ్యతిరేకించడం మంచిది కాదు, కానీ కొన్ని సామాన్య మానవునిమీద రుద్దడం జరుగుతోంది. ఇంటెగ్రేటెడ్ లాస్ గురించి మాట్లాడుతాము. సమైక్య భావంతో వుండాలని మాట్లాడుతాము. ఆర్థికంగా. రాజకీయంగా ప్రోగ్రెసీవ్ పీస్ ఆఫ్ లెజిస్లేషనుగా యీ ప్రాంతములో వున్నవాటిని ప్రభుత్వం ఎందుకుతేలేదు? దీనినిగురించిన బాధ్యతకూడా ఈ ప్రభుత్వంమీదవున్నది.

ముఖ్యమంత్రిగారు కాని మరొకరు కాని బాధ్యులని కాకుండా ప్రజల పేరుమీద వచ్చినవారు కాబట్టి ఇంటిగ్రేషను విషయంలోకాని సామ్యవాదం విషయంలోకాని ఈ ధోరణికి బ్రేక్‌వేసి అభ్యుదయకరమైన శాసనాలను తీసుకురావడం జరగడంలేదు. పెత్తనదారులకు ప్రొటెక్షను ఇస్తూ లెజిస్లేషనుచేసి సామ్యవాదం తీసుకువస్తామనుకుంటే, సోషలిజం అని ఇందిరాగాంధీగారు నినాదం ఇచ్చినంతమాత్రంచేత ప్రజలు మాత్రం గ్రుడ్డిగా వోట్లు ఇవ్వరని సవినయంగా మనవిచేస్తున్నాను. తెలంగాణాలో ఉన్నప్రోగ్రెసీవ్ చట్టాలను ఆంధ్రప్రాంతంలో వర్తింపచేస్తే బాగుంటుంది. ఆవిధంగా చేయకపోతే ఆంధ్రప్రాంత ప్రజలు తప్పకుండా అడుగుతారు కౌలుదారుకు చిన్న రైతుకు ప్రయోజనంలేకుండా పెత్తనదారులకు ప్రొటెక్షను ఇస్తూ చట్టంచేస్తే ఎవరూ సహించరని సవాలుచేస్తున్నాను. సోషలిజంకు కమిట్ ఐనామని అన్నప్పుడు ఆచరణలో పెట్టవలిసి ఉంటుంది. ఈ విధమైన డయబాలికల్ లెజిస్లేషనుతెస్తే ప్రజలు నచ్చరని వ్యతిరేకత వస్తుందని ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు:——అధ్యక్షా, ఈ ఎమెండుమెంటుతో నిమిత్తం లేకుండానే, సీలింగ్సు చట్టం అనేది గ్రుడ్డికన్ను తెరిచినా ఒకటే, మూసినా ఒకటే అనే

పద్ధతిలో ఉంది. ప్రజలుకోరేది ఏమిటి? గ్రామాలలో ఉన్న భూమి కొద్దిమంది వ్యక్తుల చేతులలో కేంద్రీకృతంకాకుండా బహు జనానికి అందుబాటులో ఉండి వారి శ్రమ ఫలితంగా ఆహారగింజలు ఉత్పత్తిఅయి దేశానికి సంపద కలగాలి. పాలించే మనుష్యులనుబట్టి ఎవరికివారు ఎక్కువ భూమి సంపాదించుకుని తద్వారా అధికారం పొందాలని అనుకుంటున్నారో అటువంటివారుపైన పెత్తనం చెలాయించేటప్పుడు ఆస్థి వ్యక్తుల చేతులలోనికి పోకుండా ఏమి అవుతుంది? వేరేవిధంగా జరగడంఅసంభవం. వారు ఏమి శాసనంచేసినా మీకళ్ళు నాకళ్ళు దేశంకళ్లు మూయడానికివేసే శాసనాలే కాని ఈ శాసనాలు ప్రజలకు ఉపయోగపడి దేశానికి ప్రయోజనం కలిగేవిలేదు. నిజంగా ప్రయోజనకరమైన శాసనాలు చేయాలని పాలకపక్షంవారికి ఉంటే శాసన సభముందుకు వచ్చి ఇన్నివేల ఎకరాలున్నాయి, వీటిని భూమిలేనివారికి ఫలానా గ్రామంలో ఫలానా చోట ఇచ్చామని వారు చెప్పవచ్చును. అదేమీ లేదు. ఇదంతా పైకి చెప్పేది-గారడీ, మాయ, మోసం. ప్రజాస్వామికంలోని ఎన్నికలే ఇందిరాగాంధీ గారి, వేవ్ అంటుంటే ఎన్నికల విధానాన్నే గాలి. పెనుభూతం క్రింద చెబుతుంటే ఈ ఆర్థిక సంస్కరణల వెనుక ఇంకా ఎంత మాయ, మోసం, గారడీ ఉంటుందో వేరే చెప్పనక్కరలేదు. ఈ శాసనం వచ్చి పది సంవత్సరాలైనది. ఆరువేల ఎకరాలు తీసుకున్నాం అన్నారు. ఈ మధ్య 1800 ఎకరాలు తీసుకున్నాం అన్నారు. చాలా ఘనకార్యం చేస్తున్నారు. ఇప్పుడు ఎగ్జెంప్షన్స్ అన్నీ రద్దుచేస్తున్నాం అన్నారు. ఇంతకుముందు చేసిన మహా దోషం ఇప్పుడు తొలిగిస్తున్నారన్న మాట. ఎవరి భూమి పోకుండా, పోయినా సాధ్యమైనంతవరకు పనికిమాలిన భూమి పోయేట్లు ఎగ్జెంప్షన్స్ పెట్టి ఎవరిచేతులలో భూమి వారి చేతులలో ఉండేట్లు చేసారు. ఆ పద్ధతిలో పది సంవత్సరాలు వారి చేతులలో భూమి ఉన్నమీదట ఎంతో కరుణతో దయతో ఇప్పుడు ఇందిరాగాంధీగారి సోషలిజం ఉదయించినప్పుడు రేపోమాపో ఇంటికిపోయే సమయంలో ఇప్పుడు ఒక సంస్కరణ తీసుకువచ్చాం అంటున్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఈ బిల్లు సంగతి చెప్పండి. పాత కథ ఎందుకు?

శ్రీ సి. వి. కె. రావు:—మీ మనస్సు ఇక్కడ ఉంటే కదా నేను చెప్పింది వినడానికి. ఇప్పుడు ఎగ్జెంప్షన్స్ అంటున్నారు కాని పది సంవత్సరాలు భూస్వాముల చేతులలో పెట్టినందుకు చెంపలు వాయించుకుంటున్నారా-లేదు. ఈనాడు తెస్తే ఈ పది సంవత్సరాలు పేదవానికి భూమి ఎట్లా వస్తుంది? రు. 1000లు ఎకరం ఉండే భూమి ఇప్పుడు పదివేలైనది. పదివేలకు ఎవరు కొనుక్కుంటారు? గ్రాస్ ఇన్‌కంకు 5 రెట్లు అన్నారు కదా. చెరుకువేస్తే ఇన్‌కం పెరుగుతుంది. ఈ పద్ధతిలో ఎకరం పదివేలు అవుతుంది. పేదవానికి ఎట్లా అందచేస్తారు? పంచపాండవులు మంచం కోళ్ళు కథ మాదిరి మొత్తం సున్న చేస్తున్నారు. మీ ఉద్దేశం సదుద్దేశమే అనుకుందాం. ఇంత భూమి ఎవైలబుల్‌గా ఉంది. ఇంత రేటులో ఎవైలబుల్ అవుతుంది. ఇంతమంది రైతులకు ఇస్తామని చెప్పవచ్చును కదా. ఇటువంటి డేటాను మీరు ఇవ్వదలచుకోలేదు. దేశంలో పెట్టుబడిదారీ విధానాన్ని బలపరచడానికి మీరు అధికారాన్ని గుత్తకు తీసుకున్నారు. ఈ మాటలు ఎందుకు చెబుతున్నారంటే మమ్మల్ని ప్రజలను మాయం చేయ

దానికి ఈ విధంగా తీసుకువచ్చారు కనుక ఇందులో ఏ విధమైన సంస్కరణలేదని భావిస్తున్నాను.

శ్రీ వై. సూర్యనారాయణమూర్తి:—గౌరవసభ్యులు రావుగారు తమ భూములు తగ్గుతాయని అనుమానపడుతున్నారా?

శ్రీ సి. వి. కె. రావు:—ఆయనమాదిరి నాకు చాలా భూములున్నాయి అనుకుంటున్నాడేమో. నేను అసలైన సోషలిస్టును. భూములు ఆస్తిపాస్తులు నాకు లేవు. తగ్గిపోతాయని కాదు. దేశంలోని భూమి కొద్దిమంది చేతులలోనికి పోకుండా బహుజనానికి అందుబాటులో ఉండడానికి సంస్కరణ క్రింద ఉండాలి.

శ్రీ ఎస్. వేమయ్య:—అధ్యక్షా, మనముందున్న సవరణచట్టం గ్రుడ్డిలో మెల్ల అన్నట్లు మంచిదే అని చెప్పవలసి ఉంది. ఐతే అసలు జబ్బు బాగుచేయడానికిలేకుండా ఎగ్జెంప్షన్సు అంటే లాభంలేదు. ఇది ప్రజలను మభ్యపరచడానికి మసిపూసి మారేడు కాయ చేయడానికి చేస్తున్నట్లు ఉంది. నిజమైన భూసంస్కరణలకు సోషలిజానికి ఇది చాలా దూరమని మనవిచేస్తున్నాను. కరాచీ కాంగ్రెసు తీర్మానాలనుంచి వింటున్నాము దున్నేవానికే భూమి అని. గాంధీగారు పోయిన తరువాత కూడా హరిజనులకు అధికారం వచ్చినప్పటికి కూడా, దున్నేవానికే భూమి అనేది నినాదంగానే మిగిలిపోయింది తప్ప భూమిమీద ఆధారపడి బ్రతికే రైతులకు వ్యవసాయ కార్మికులకు రాలేదనేది అందరికి తెలుసును. నిజంగా విచారించవలసిన విషయం. ఇంత దీర్ఘకాలానికి ఇటువంటి చట్టాలవల్ల ఉపయోగంలేదు. 1961లో సీలింగ్స్ చట్టం తీసుకువచ్చి 1971లో ఎగ్జెంప్షన్స్ తీసివేస్తామంటే అర్థంలేదు. ప్రధానమైన మార్పులు రావాలి. ఫామిలీ అంటే నిర్వచనం కావాలి. 75 వేల ఎకరాలు మిగులుతాయని అన్నారు కదా. దానిని పంచారా? ఇప్పుడైనా ఈ ఎగ్జెంప్షన్స్ తీసివేయడంవల్ల ఎంత భూమి మిగులుతుంది, దానికి ప్రభుత్వమే కాంపెన్సేషను ఇచ్చి పంచుతారా, పంచే విధానం ఏమిటి-ఈ విషయాలన్నీ ఉన్నాయి. లేకపోతే రైతులను మార్కెట్ వాల్యూ కట్టమంటారు. అందువల్ల యింత అని ఫిగర్సు యివ్వకుండా తీసుకురావడం కూడా న్యాయంగా కనిపించదు. సీలింగు పెట్టడం అంటే ఖచ్చితంగా యిన్ని ఎకరాలుండాలని 15 లేక 20 లేక 30 ఎకరాలని స్పష్టముగా తెల్పి చెప్పాలి. ఫ్యామిలీ హోల్డింగ్ ఎంతమంది ఉండాలి, భార్య, భర్త పిల్లలు అని స్పష్టంగా నిర్వచనంలేకుండా ప్రథమంలోనే దీనిని వదిలిపెట్టేసి ఎగ్జెంప్షన్స్ గురించి సవరణ తీసుకురావడం హాస్యాస్పదముగా ఉంటుంది. అందుచేత దీనిని నిజమైనా భూసంస్కరణలుగా భావించడానికి వీలులేదు. ముఖ్య మంత్రులు సమావేశం అయినప్పుడు మన ముఖ్యమంత్రిగారు వెళ్ళినట్లు పత్రికలో చూశాము. లాండ్ రిఫార్మ్స్ విషయంలో ఎగ్జెంప్షన్స్ విషయం గురించి ఆలోచిస్తాము గాని అంతకంటే చేయగలిగింది ఏదీ మన రాష్ట్రంలో లేదన్నట్లు పత్రికా విలేఖరులతో మన ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు పత్రికలలో చూశాము. అది నిరాశాజనకంగాను మోసముచేసే విధానముగాను కనిపిస్తున్నది. అనధికారంగా కమ్యూనిస్టుపార్టీ తరఫున ఒక బిల్లు యిచ్చినాము. సీలింగు ఈ విధముగా ఉండాలి అని దానిలో చెప్పడం జరి

గింది. అది ఏవిధముగా వదిలిపెట్టారో తెలియడంలేదు. అప్పటినుంచి యిప్పటివరకు ఎగ్జెంప్షన్స్ యివ్వడానికి మేము వ్యతిరేకులము. ఈ బిల్లును వ్యతిరేకించవలసిన పనిలేదు. ఫ్యామిలీ హోల్డింగ్స్ నిర్వచనం సరిగా తీసుకురావాలి. మిగిలిన భూములను సరియైనవారికి పంచిపెట్టాలి. ఇంటర్మీడియరీలను తగ్గించాలి. గవర్నమెంటు భూములను లాంగ్‌లీజెస్ పేరుతో యివ్వడం తొలగించాలి. నిజమైన సరియైన ల్యాండ్ రిఫార్మ్స్ తీసుకురావాలి, పేదలకళ్ళ నీళ్ళు తుడిచేరీతిగా ఉందికాని సరియైన సంస్కరణ తీసుకురాలేదు. సరియైన సంస్కరణ తీసుకురావడానికి ముఖ్యమంత్రిగారు ప్రయత్నంచేయాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ కె. రామనాథం (ముదినేపల్లి):—అధ్యక్షా, ప్రభుత్వం తెచ్చిన ఈ విప్లవాత్మకమైన సంస్కరణకు మనం అందరం అభినందించాల్సి ఉంటుంది. చెప్పడం తేలిక. ఏ విధముగా తీసుకువచ్చినా విమర్శచేయడం చాలా తేలికయిన విషయం. ఇదివరకు చేసిన సంస్కరణకు మళ్లా దానిని సంస్కరించి యింకా ఉన్నటువంటి ఎకరాలను తగ్గించడం అనేది నిజంగా చాలా గట్టి సంస్కరణ అనే విషయం గమనించాలి. సంస్కరణకు అందకుండా ఉండేవిధముగా అనేకమంది తమ భూములను ఏదో రూపంగా సర్దుకున్నారనేవాదన ఉంది. ఈ రోజున సర్దుకునే అవకాశంలేకుండా ఉన్నటువంటి వాటిని అన్నింటిని సంస్కరించి బిల్లును తీసుకు వస్తే దీని గురించి కుశంకలు లేవదీయడం, ఏ మంచి జరిగినప్పటికి అభినందించడానికి మారుగా విమర్శ చేయడం పరిపాటి అయిపోయిందనిపిస్తుంది, ఇదివరకు తెలంగాణాలో విప్లవాత్మకమైన సంస్కరణ జరిగిందని చెప్పడం జరుగుతున్నది. కాని దానివల్ల ఎంతభూమి పేదలకు వచ్చిందో తెలిపితే తెలంగాణాలో ఉన్నటువంటి సంస్కరణవల్ల ఎవరికీ ఉపయోగపడలేదనేది తెలుస్తుంది. తెలంగాణాలో పెద్ద సంస్కరణ జరిగిందని చెప్పడమే కాని ఎవరి భూములకు నష్టం వచ్చిందనేది చెప్పలేదు. రక్షిత కౌలుదారుల బిల్లు తెచ్చారన్నారు. కాని తెలంగాణాలో ఎంతవరకు అది అమలు జరిగింది? రక్షిత కౌలుదారుల ఆక్రమణలోకి భూమి రాలేదనే విషయం అసెంబ్లీలో పదేపదే చెప్పాం. ఫర్టయిల్ భూములను దృష్టిలోకి తీసుకోకుండా పనికిరాని భూములకు సంస్కరణ పెట్టి సంస్కరించామనే దానికంటే పనికివచ్చే భూమి రైతులకు దక్కే విధముగా సంస్కరణలు తేవాలనేది మొన్న జరిగిన ఎన్నికలలో వ్యక్తం అయినది, ఆ ప్రజాభిప్రాయాన్ని మన్నించి సామ్యవాదానికీ చాలా దగ్గరగా తీసుకుపోయే బిల్లును బ్రహ్మానందరెడ్డిగారు తీసుకుని రావడం అభినందించవలసి ఉంది. ఇటువంటి సంస్కరణల బిల్లును తీసుకవచ్చినందుకు ప్రభుత్వాన్ని మనఃపూర్వకంగా అభినందిస్తున్నానని మరొకసారి మనవిచేస్తున్నాను.

శ్రీ బి. రత్నసభాపతి (రాజంపేట):—అధ్యక్షా, ఈ రోజు కయినా ప్రభుత్వం ఈ సవరణ బిల్లును తీసుకు వచ్చినందుకు అభినందిస్తున్నాను. గత సమావేశంలో కౌలు దారీ చట్టం సవరణ బిల్లు తీసుకుని వచ్చారు. ఆ రోజున నేను చేసినటువంటి ఉపన్యాసంలో ఒక ముఖ్యమైన మనవి ప్రభుత్వానికి చేసుకున్నాను. భూ సంస్కరణలకు సంబంధించినంతవరకు ఒక సమగ్రమైన చట్టం తీసుకు వస్తేనే కాని గ్రామీణ

ప్రాంతాలలో మనం తీసుకవచ్చే సంస్కరణలకు అర్థం ఉండదని చెప్పాను. భూసంస్కరణలు కేవలం ఆంధ్రప్రదేశ్‌కేకాదు భారత దేశానికే కాదు. మొత్తం ఆశియా ఖండం అంతా కూడా ఈ రోజున దానిగురించి ఆలోచనే కాకుండా ప్రభుత్వాలు ఒక విప్లవాత్మకమైన చట్టాలు తీసుకువచ్చాయి. ఆ దేశాలలో ఏమేమి చేస్తున్నారో అవి చూసి దృష్టిలో పెట్టుకుని చేస్తేనేగాని వాటిలో కావలసిన అర్థం ఉండదని మనవి చేస్తున్నాను. సమగ్రమైన చట్టము తీసికొని వస్తేనేగాని ఈ రోజు ల్యాండ్ టెన్యూర్ సిస్టంలో వున్న లోపాలు సవరించడానికి వీలులేదని చెబితే ముఖ్యమంత్రిగారు సాధ్యం కాదని చెప్పారు. దానికి విచారించాను. అ తరువాత వేమయ్యగారు ఇప్పుడే చెప్పారు. ముఖ్యమంత్రుల కాన్ఫరెన్సులో ప్రయిం మినిస్టరుగారు ఏమి చెప్పారోకాని మన ముఖ్యమంత్రిగారు మిగతా ముఖ్యమంత్రులు రాడికల్ లాండ్ రిఫార్మ్స్ తీసుకుని రావడానికి వీలులేదని చెప్పినట్లు పేపర్‌లో చూసాము. ప్రధానమంత్రిగారు చెప్పిన లాండ్ రిపార్మ్స్ ఏమిటో ప్లానింగ్ కమిషన్ ఎలాంటి లాండ్ రిపార్మ్స్ కావలెనన్నారో ముఖ్యమంత్రిగారు ఏమి సాధ్యం కాదన్నారో ఆ విషయం ఏమిటో తెలియదు. తెలంగాణాలో విప్లవాత్మకమైన చట్టం వుంది. అంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తరువాత యింకొక యాక్టు తీసుకువచ్చారు. సవరణ బిల్లు తీసుకువచ్చారు. అవి అసంపూర్ణంగా ఉన్నాయని ప్రభుత్వం ఒప్పుకున్నది. మనం అంతా బాధపడుతున్నాము. సోషలిస్టు నినాదాలు ప్రతివారూ చేస్తున్నారు. ప్లానింగ్ కమిషను యిచ్చిన రిపోర్ట్స్, గవర్నమెంట్ ఆప్ యిండియాకి అర్పించిన రిపోర్ట్సు కూడా వున్నాయి ట్వంటి సెకండ్ రిపోర్టు ఆప్ ది నేషనల్ అగ్రికల్చరల్ సర్వే రిపోర్టు చూడండి. గ్రామీణ ప్రాంతంలో ఆర్థిక వ్యవస్తలో హెచ్చు తగ్గులు ఎట్లా ఉన్నాయో రిపోర్టు యిచ్చారు.

అధ్యక్షా, షావుకార్లకు, డబ్బువున్నవారికి. ఆస్తి పాస్తులు వున్న వారికి పేదరికములో వున్న ప్రజలకు వ్యత్యాసము ఎట్లా వున్నదనేది 16 వ రిపోర్టులో చూపించారు. 60-61 లో వచ్చిన రిపోర్టులో పేదరికము 52 శాతం వుందని తెలయచేశారు. 22 వ నేషనల్ శాంపుల్ సర్వే కమిటీ రిపోర్టు 70-71 లో వచ్చినది. ఆ రిపోర్టునుబట్టి 52 పెర్సంటు నుంచి 75 వరకు గ్రామీణ ప్రాంతాలలో పేదరికము పెరిగిందని వచ్చినది. ఆ దృష్ట్యా ఆలోచించి లాండ్ రిఫారమ్స్ తీసుకొని రావాలి. ఇందిరాగాంధి ప్రపోజ్ చేసిన సోషలిజములో ముఖ్యమైన అంశము అది. గ్రామీణ ప్రాంతములోని ఆర్థిక వ్యవస్థలో హెచ్చుతగ్గులు తగ్గిపోవాలని, పేదరికము పోవాలనేదానికి అనుగుణముగా ఈ సవరణచట్టము వున్నదా అని అడుగుతున్నాను. ఈ పరిస్థితిలో మనము ఏమి చేయాలి? సమగ్రమైన చట్టము తీసుకురావాలని మనవి చేస్తున్నాను.

(Sri G. Venkata Reddy in the chair)

ఇదివరకటి చట్టములో ఆర్చర్డ్స్, తోటలు. గ్రేజింగ్ ఫీల్డ్సుకి ఎగ్జంప్షన్ యిచ్చారు. ఈ రోజున వచ్చే సవరణ బిల్లులో వాటిని తీసివేశారు. అంతవరకు

I

బాగానే వుంది, ఉత్తరప్రదేశ్‌లో గవర్నమెంటు అఫ్ ఇండియా ఆదేశానుసారము షుగర్ ఫ్యాక్టరీలను నేషనలైజ్ చేస్తున్నాము అన్నారు. యస్. వి. డి. గవర్నమెంటు వచ్చిన తరువాత ఏ విధంగా వున్నదో తెలియదు. కేంద్రములో కాంగ్రెసుపార్టీ గవర్నమెంటు వుంది. ఇక్కడ అదేపార్టీ గవర్నమెంటు వుంది. వారి ఉద్దేశ్యము ఏమిటి? షుగర్ ఫ్యాక్టరీలకు సంబంధించిన భూములను నేషనలైజు చేస్తారా? షుగర్ ఫ్యాక్టరీలకు కావలసినది షుగర్ కేన్ కనుక దానికిసంబంధించి ప్రైవేటు హేండ్స్‌లో పెట్టి ఫ్యాక్టరీలను నేషనలైజు చేస్తారా? ఫ్యాక్టరీలను ప్రైవేటువారి చేతులలో పెట్టి ఆ భూమిని ప్రభుత్వము తీసుకొంటుందా అనేది తెలియచేయాలి. ఇలాంటి లాండ్‌రిఫార్మ్స్ తీసుకువచ్చినందువల్ల లాభము లేదు. వాటిని సక్రమమైన రిఫారమ్స్ అని అనుకోవడము పొరపాటు. రాడికల్ లాండ్ రిఫారమ్స్ కావాలి. మనము ప్రబోధము చేస్తున్న అబ్జెక్టివ్, లాండ్ టు ది టిల్లర్, సాగుచేస్తున్నవారికి కష్టపడుతున్నవారికి భూమిని యివ్వాలనే సిద్ధాంతము నెరవేరాలి అంటే ఇంతకన్నా రాడికల్ రిఫారమ్స్ అవసరమని మనవి చేస్తున్నాను. ఇంతకంటే రాడికల్‌లాండ్‌రిఫారమ్స్ తీసుకువస్తే స్వతంత్రపార్టీ బలపరచడానికి తయారుగావుందని స్వతంత్రపార్టీ తరఫున అధికారరీత్యా మనవి చేస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలలో మార్పు రావాలి దున్నేవారికే భూమి అనే సిద్ధాంతమును అనుసరించి బిల్లులు తీసుకువస్తే మా పార్టీ సంపూర్ణమైన సహకారము యిస్తుందని మరొకసారి మనవి చేస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అధ్యక్షా, చాల సంతోషము. గౌరవ సభ్యులు అందరూ ఈ బిల్లును బలపరిచినందుకు వారికి కృతజ్ఞతలుకూడా. ఇంకా రాడికల్‌గా చేస్తే బాగుంటుందని స్వతంత్రపార్టీ తరఫున రత్నసభాపతిగారు- వారి పార్టీ అనుమతి వుందో లేదో నాకు తెలియదుగాని ఇక్కడ మటుకు చెప్పారు.

శ్రీ బి. రత్నసభాపతి :— అధికారరీత్యా నాకు వచ్చిన కాగితము తీసుకొనే చెప్పాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ఏమైనా స్వతంత్రపార్టీ ఒక రిజల్యూషనుయిస్తే బాగుంటుంది.

శ్రీ బి. రత్నసభాపతి :— పంపిస్తాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— పంపించమనండి. నాకు కొంచెము అనుమానాస్పదంగా వుంది. మొట్టమొదట లాండ్ సీలింగ్సు బిల్లు వచ్చినపుడే ఈ ఎక్జమ్షన్స్ కొంచెము టూ మచ్‌గా వున్నవనే అభిప్రాయము నాతోపాటు కొంతమందికి వున్నది. అప్పుడున్న ప్లానింగు కమీషన్ సలహావల్లకాని, ప్రెషర్స్‌వల్లకాని కొన్ని మినహాయింపులు చేయవలసి వచ్చింది. ఈ మినహాయింపులకోసం సీలింగు బిల్లును ఆపవలసిన అవసరము లేదనే భావముతో సీలింగు బిల్లును తీసుకువచ్చాము. అప్పుడు నేను రెవిన్యూ మంత్రిగా లేకపోయినా మంత్రిమండలిలో వున్నాను కాబట్టి విషయమును మనవిచేస్తున్నాను. ఇప్పుడు ఇదిమంచిబిల్లు. న్యూథింకింగ్, న్యూడైరెక్షన్‌లో సోషల్ అండ్ ఎకానామిక్ అబ్జెక్టివ్స్‌ని రియలైజ్ చేయడానికి ఇది ఉపయోగిస్తుందని మనవి చేస్తున్నాను. ఎక్స్టెంట్ ఆఫ్ ది లాండ్ తెలియడము లేదని కొన్ని ఆక్షేపణలు వచ్చి

నవి. ఎగ్జమ్షన్స్ ఎంత వుంది, ఎంతలేదు అనేది యాక్యురేట్ గా, ప్రెసైజ్ గా చెప్ప డము కష్టము, సుమారు 50 వేల ఎకరాలు వుండవచ్చునని అనుకొంటున్నాము. అది అంచనా మాత్రమే. దానికి కొంత ఎక్కువ కావచ్చు. సుమారు అని మనవిచేస్తున్నా ను. అది ప్రివిలేజి కాకూడదు. షుగర్ కేన్ పొలాలు, ఆర్చర్డ్స్, గ్రేజింగ్ లాండ్స్ కి ఈ ఎగ్జమ్షన్స్ తీసివేయవలసిన అవసరము వుందని చాలా కాలము నుంచి భావించిన వారిలో నేను ఒకణ్ని. ఈ రోజుకైనా ఆ అవకాశము దొరికినందుకు సంతోషిస్తున్నా ను. కాంపెన్ సేషన్ విషయములో కాన్స్టిట్యూషన్ క్రింద కాంప్లికేషన్స్ వున్న సం గతి మనకు తెలుసు. కాంపెన్ సేషన్ ఏ రేటు అనేది మనము ఒక అథారిటీని ఫిక్స్ చేస్తే వారు ఫిక్స్ చేయవలసి వుంటుంది. It need not necessarily be cash. It can be partly cash and partly land, అని ఇది వరకు ఒరిజినల్ సీలింగ్ యాక్టులోనేవుంది. పాత సీలింగ్ యాక్టు క్రింద వున్న సర్ప్లస్ లాండ్ లక్ష ఎకరాలు. కాని. 70 వేల ఎకరాలు కాని, ఎగ్జమ్షన్స్ని రిమూవ్ చేసేదానివల్ల వచ్చే భూమిని వెంటనే స్పెషల్ స్టాఫ్ వేసి తీసుకోవాలని, దానికి కాంపెన్ సేషన్ ఎట్లాయివ్వాలనేది గవర్నమెంటు నిర్ణయము చేస్తుందని మనవి చేస్తున్నాను. ఈ సబ్జెక్టు రెవిన్యూ కన్సల్టేటివ్ కమిటీలో 8 డిసెంబరున నిర్ణయము చేశాము. ఇది 18 డిసెంబరు 1970 నుంచి ఆపరేషనులోకి రావాలని ఇప్పుడు సవరణను యిస్తున్నాను. అది కూడ దయ చేసి ఆమోదించ వలసి వుంటుందని మనవిచేస్తున్నాను. సొసైటీ ప్రోగ్రె స్ అయ్యే కొద్దీ ప్రెషర్స్ వచ్చే కొద్ది, సొసైటీ నీడ్స్ అరైజ్ అయే కొద్దీ లెజిస్లేషన్ మారే అవకాశము వుంటుంది. దానిని ఎవ్వరమూ ప్రివెంటు చేయ లేము. ప్రస్తుత థింకింగ్ని బట్టి ఏమి చేయాలనేది ఆలోచించి చేయడముతప్ప What future holds and at what time, nobody can say with any precision. One part of the programme is with regard to the holdings. ఇంతకుముందు ప్రగడ కోటయ్యగారు చెప్పారు. ఫ్రాగ్మెంటేషన్ అనివుంది. నిజమే. ఈ land refomsలో one part of the programme is consolidation of holding వుంది. అది చురుకుగా సాగటానికి అనేక కష్టాలు వున్నాయి. Land reforms లో consolidation of small holdings అనే item ను గమనించాలని మనవి చేస్తున్నాను. అది కొద్దిగా జరుగుతున్నది. చాలాకష్టంతోకూడిన సమస్య Unless there is special legislation or something I don't know that legal experts must say whether, Constitution has to be amended. Therefore ఈచట్టం మంచిదని, ఉపయోగపడుతుందని అనుకుంటున్నాము. మేమిచ్చే land ఏదైనా సాధ్యమైనంతవరకు పేదలకు పంచేదేకాని ఇంకోటి కాదు. అది ఎట్లా పంచాలి, free గా ఇచ్చేవి ఎన్ని, లేకపోతే ఏrate కు ఇవ్వాలి అనేది తరువాత ప్రభుత్వం ఆలోచించాల్సినఅవసరంవుంటుంది. For instance sugar cane forms వున్నాయి. Highly developed lands, దాని క్రిందకు వస్తాయనుకోండి. వస్తే కోపరేటివ్ క్రిందకు తీసుకువచ్చి ఎట్లాచేయాలి, లేకపోతే individual గా ఇస్తే ఏ rate పైన యివ్వాలనేది ఆలోచించవలసిన విషయం. ఇంకో విషయం కూడా చెబు తాను. యుద్ధకాలంలో growmore food క్రింద అక్కడక్కడ లీజ్ కు ఇచ్చారు.

70 సంవత్సరాలు 90 సంవత్సరాలు ఇలా లాంగ్ లీజ్‌కు ఇచ్చినవివున్నాయి. అవికూడా ఎగ్జామిన్ చేస్తున్నాము. హౌ ఫార్ ఉయ్ కెన్ ఇన్‌టర్‌ఫియర్ విత్ దట్ అని తీవ్రంగా ఆలోచిస్తున్నాము. అది పాజిబుల్ అయితే తప్పకుండా అవసరం అయితే లెజిస్లేషన్ తీసుకురావటానికి సిద్ధంగా వున్నామని మనవి చేస్తున్నాను. ఈ బిల్లును సమర్థించినందుకు తమందరకూ నా కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—వీటిలో యింకో పాయింట్ డిస్కషన్ జరిగింది. రెవెన్యూ కన్సల్టేటివ్ కమిటీలో యింకో పాయింట్ డిస్కషన్ అయింది. భూమి యొక్క ధరలు కాని, ప్రొడక్టివిటి కాని పెరగటం జరిగింది, కాని సీలింగ్‌లో అప్పుడు నిర్ణయించిన తరం లెక్కవేస్తే తరం ల్యాండ్‌సెస్ మీద వేస్తున్నాము. ప్రొడక్టవిటి చూసినప్పుడు వాల్యు పెరిగింది. కనుక సీలింగ్‌లో వుండటం కరెక్టు కాదేమో అంటే అప్పుడు ముఖ్యమంత్రిగారు ఆ ఇస్యూ కూడా డిస్కస్ చేస్తున్నాము అంటే ఈ బిల్లు వచ్చినప్పుడు ఇది కూడా వస్తుందని ఆశించాము కాని అదిరాలేదు, ఇక నష్టపరిహారం ప్రశ్నవచ్చినప్పుడు ఇండియాలో మొత్తం 550 కోట్లు నష్టపరిహారం ఇవ్వటానికి నిర్ణయించారు. దానిలో 390 కోట్లు లాండ్‌రిఫామ్స్ కింద ఇచ్చారు. ఈపరిస్థితుల్లో ధరఎక్కువఅవుతుంది అందువల్ల ఫండమెంటల్‌కు సంబంధించిన ఆ ఆర్టికల్‌ను మార్పు చేయటానికి సుప్రీం కోర్టును రివిజన్ అడగాలి. ఇప్పుడున్న పార్లమెంట్ దానిని అమెండ్ చేయాలి. అది చేయకపోతే ఈ నష్టపరిహారం రోజు రోజుకు పెరిగే పరిస్థితి వున్నది. యు. పి. లో పంజాబులో ఈ నష్ట పరిహారం మీద సీరియస్ వివాదం జరిగి గవర్నమెంటు వెనక్కు వెళ్ళే పరిస్థితి ఏర్పడింది. కనుక దాని గురించి కూడా ఆలోచించాలి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—మన సీలింగ్ యాక్టులోనే The rate at which compensation payable under Section 10 shall be calculated : In respect of lands taken over by the Revenue Divisional Officer shall be as follows :

For the first 4½ family holdings

In excess of the ceiling area : ... 5 times the gross income
For the next 4½ family holdings : ... 4 times the gross income
For the balance of the family holding ... 3 times the gross income

అని వుంది. ఒక చోట కొత్తగా ఇర్రిగేషన్ క్రిందకు వచ్చిందనుకోండి. ఇంతకు ముందు డ్రైగా వున్న భూములు వెట్ అయ్యాయి అనుకోండి. అటువంటివి కన్సిడర్ చేయవలసి వస్తుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—లాండ్ ఆయకట్టు క్రిందకు వస్తే తరం మారలేదు. లాండ్ రెవిన్యూ యధాతధంగా వుండి తరం అట్లాగే వుంటున్నది. దానిని మర్చిపోకండి. 10 సంవత్సరాల క్రితం మనం సీలింగ్ నిర్ణయించాము. 10 సంవత్సరాల్లో పొలాల్లో చాలా మార్పు వచ్చింది. ఆ రోజు నష్టపరిహారం ఎగ్జంప్షన్ వుంటే ఎక్సెడ్ అయ్యేవారు కాని ఆ రోజు పెట్టకుండా వున్నందువల్ల అన్‌డ్యూ

అడ్వాంటేజ్ ఇవ్వము. అందువల్ల నష్ట పరిహారం కాస్ట్ పెరుగుతున్నది. అది ఆలో చించారా?

శ్రీ ప్రగడ కోటయ్య :— సీలింగు యాక్టు ప్రకారం డ్రైలాండ్ అయితే దాని సీలింగు వేరు. చాలా ప్రాజెక్టులు వచ్చిన తరువాత చాలా డ్రైలాండ్స్ వెట్ క్రింద మారాయి. అలా మారినపుడు మాగ్జిమం సీలింగు రెడ్యూస్ కావాలి. కాని దానిని ఎఫెక్టివ్‌గా ఇంప్లిమెంటుచేసే మిషనరి లేదు. డ్రై వెట్‌గా మారి దాని తరంమారినా అది రెవిన్యూ రికార్డులో లేదు. కనుక వీటినంతా ఎఫెక్టివ్‌గా పనిచేయించడానికి మిష నరి ఏర్పాటు చేస్తారా అని అడిగాను. ఈ చట్టంక్రింద వచ్చే సర్‌ప్లస్ లాండ్ వచ్చే రెండు సంవత్సరాలలో తీసికోవడం పూర్తిచేస్తారా అని.

శ్రీ సి.వి.కె. రావు :— ఎగ్జెమ్షన్ కొన్నిచోట్ల తీసేశారు. కోకో కార్థిమంను అదనంగా చేర్చారు. ఎక్కువ ఆదాయం వచ్చేదికదా. అటువంటిది భూస్వాముల చేతుల్లోపెట్టడానికి ఎందుకు పూనుకుంటున్నారు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— అవి మన రాష్ట్రంలోలేవు. కోకో అండ్ కాఫీ బోర్డువారు ఎక్కువ సహాయం తీసుకొని చేయాలనుకొన్నాము కనుక ఎక్స్‌క్లూడ్ చేయడం జరిగింది.

శ్రీ సి. వి. కె. రావు:— (గ్రే)జింగ్‌పర్పస్- వీటివిషయంలో ఎగ్జెమ్షన్‌తీసే శారు, బాగానే వుంది. కాని ఇప్పుడు ఆవు దూడ వచ్చాయిగదా. గడ్డిలేకపోతే ఆవు పాలు యివ్వదు. ఆవు పాలు యివ్వకపోతే దూడకు పాలు వుండవు. అవి ఎండి పోవు? బుల్లిబాబుగారు దూరదృష్టితో చెప్పారు. అది పరిశీలించండి, ఎలావుంటుందో.

డా. టి. వి. యస్. చలపతిరావు :— చిన్న క్లారిఫికేషన్. ఇప్పుడు ముఖ్య మంత్రిగారు చెప్పారు- షుగర్ ఫ్యాక్టరీ లాండ్స్- ఈ లాండ్స్‌ను షుగర్ ఇండస్ట్రీ నుండి సెపరేట్ చేయడముకంటే రెండింటిని కలిపి జాతీయం చేయడానికి ఆలోచిస్తారా? సెపరేట్ చేసి లాండ్స్‌ను వారికి పంచిపెడితే, షుగర్ ఫ్యాక్టరీకి కేన్ సప్లయి చేయ డానికి లాండ్స్ వుండవు. మొత్తము జాతీయం చేస్తే....

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— ల్యాండ్ ఎక్కడికిపోదు, షుగర్ కేన్ ఎక్కడికీ పోదు, ఫ్యాక్టరీ రన్ చేయడానికి టేక్ ఓవర్ చేస్తున్నాము, షుగర్ కేన్ ఎక్కడ పోతుంది? ల్యాండ్ ఎక్కడ పోతుంది?

డా. టి. వి. ఎస్. చలపతిరావు :— షుగర్ కేన్ పండించే ల్యాండును సెప రేట్ చేస్తున్నారుగదా దాని గురించి....

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— సెపరేట్ చేస్తేమాత్రము, ఆ ఏరియాలో వుందిగదా షుగర్ కేన్....

డా. టి. వి. యస్. చలపతిరావు :— వారు పండిస్తారు, యింకెవరైనా పండిస్తారు- కమర్షియల్ క్రాప్- అందుకని ఇండస్ట్రీ కుంటుపడకుండా మొత్తము తీసు కుంటే బాగుంటుందేమో ఆలోచిస్తారా?

Mr. Speaker :- The question is :

"That the Andhra Pradesh Ceiling on Agricultural Holdings (Amendment) Bill, 1971 be read a first time.

The motion was adopted.

Sri K. Brahmananda Reddy :— I beg to move :

"That the Andhra Pradesh Ceiling on Agricultural Holdings (Amendment) Bill, 1971 be read a second time."

Mr. Speaker :— Motion moved.

Sri S. Vemayya :— Sir, I beg to move ;

"That the Andhra Pradesh Ceiling on Agricultural Holdings (Amendment) Bill, 1971, be referred to a Select Committee".

Mr. Speaker :—Amendment moved.

(Pause)

The question is :

"That the Andhra Pradesh Ceiling on Agricultural Holdings (Amendment) Bill, 1971 be referred to a Select Committee."

The motion was negatived.

Sri S. Vemayya : — Sir, I beg to move.

"That the Andhra Pradesh Ceiling on Agricultural Holdings (Amendment) Bill, 1971, be circulated for eliciting public opinion thereon".

Mr. Speaker :— Amendment moved.

(Pause)

The question is :

"That the Andhra Pradesh Ceiling on Agricultural Holdings (Amendment) Bill, 1971, be circulated for eliciting public opinion thereon".

The motion was negatived.

Mr. Speaker :— The question is :

"That the Andhra Pradesh Ceiling on Agricultural Holdings (Amendment) Bill, 1971, be read a second time".

The motion was adopted,

CLAUSE 2

Sri S. Vemayya :— Sir, I beg to move :

"In Section 3 of the principal Act for the words "four and a half times the family holding", substitute the words "fifeen acres of wet land or thirty acres of dry land".

Mr. Speaker :— Amendment moved.

The question is :

"In section 3 of the Principal Act for the words "four and a half times the family holding", substitute the words "fifteen acres of wet land or thirty acres of dry land".

The motion was negatived.

Sri S. Vemayya :—Sir, I beg to move.:

"In sub-section (2) of Section 3 of Principal Act, for the words 'shall be.........excess of five', substitute the words 'an extent of three acres of wet land or six acres of dry land shall be allowed for every additional member in the family":

Mr. Speaker :— Amendment moved.

Mr. Speaker :— The question is :

"In sub-section (2) of section 3 of the Principal Act for the words 'shall be.........excess of five' substitute the words 'an extent of three acres of wet land or six acres of dry land shall be allowed for every additional member in the family".

The motion was negatived.

Mr. Speaker :— The question is :

"That Clause 2 do stand part of the Bill.

The motian was adopted.

Sri K. Brahmananda Reddy :- Sir, I beg to move.

"After Clause 2 of the Bill, the following new clause shall be inserted, as Clause 3 namely,

'After Section 12 of the Principal Act, the following section shall be inserted, namely,

"12-A. Computation of ceiling area in certain areas

Not withstanding anything in this Act,......

(i) no alienation made by any person whose holding as on the 18th December 1970 is in excess of the ceiling area under this Act as amended by the Andhra Pradesh Ceiling on Agricultural Holdings (Amendment) Act, 1971, by way of sale, gift, exchange or usufructuary mortagage, and no partition of such holding effected, after that date shall be deemd to affect the extent of land which any person is liable to surrender under this Act.

as aforesaid, and the land covered by such sale, gift, exchange, usufructuary mortagage or partition shall be taken into account for the purpose of determining the ceiling area;

(ii) for the purposes of this Act as amended as aforesaid. notified date shall be such date as may be notified by the Government in this behalf".

శ్రీ సి. వి. కె. రావు:—దాని ఇంప్లిమెంటేషన్ ఏమిటి?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—ఇంప్లిమెంటేషన్ ఏమంటే, 18 డిసెంబరు తరువాత ఎవరైనా ఎక్స్‌చేంజ్ చేసినా, సెల్ చేసినా, పార్టిషన్ చేసినా, అవన్నీ లేవు అనుకుని అతని సీలింగ్ ఏరియా ఎంత అని నిర్ణయం అవుతుంది.

Sri Vavilala Gopalakrishnayya :— I beg to move.

"for the words 'on the 18th December, 1970 in the amendment moved by the Chief Minister, substitute the words 'from the date of the enactment of the principal Act"

Mr. Speaker :— Amendment moved.

(Pause)

The question is :

"for the words 'on the 18th December, 1970, in the amendment moved by the Chief Minister, substitute the words 'from the date of the enactment of the Principal Act".

The motion was negatived.

Mr. Speaker :— The question is :

"After Section 12 of the principal Act, the following section shall be inserted, namely,

"12-A. Computation of ceiling area in certain cases — Notwithstanding anything in this Act.........

(i) no alienation made by any person whose holding as on the 18th December, 1970 is in excess of the ceiling area under this Act as amended by the Andhra Pradesh Ceiling on Agricultural Holdings (Amendment) Act, 1971, by way of sale, gift, exchange or usufructuary mortgage, and no partition of such holding effected after that date, shall be deemed to affect the extent of land which any person is liable to surrender under this Act as amended as aforesaid, and the land covered by such sale, gift, exchange, usufructuary mortgage or partition shall be taken into account for the purpose of determining the ceiling area ;

ii) for the purposes of this Act as amended as aforesaid, notified date shall be such date as may be notified by the Government in this behalf".

The motion was adopted.

Sri K. Brahmananda Reddy :— Sir, the rest of the clauses have to be re-numbered consequently.

Mr. Speaker :— Yes, consequential re-numbering of the clauses will be done.

EXISTING CLAUSE 3

Mr. Speaker :— The question is :

"That Clause 3 do stand part of the Bill"

The motion was adopted.

EXISTING CLAUSE 4.

Sri K Brahmananda Reddy :— Sir, on behalf of Sri K. Vijaya Bhaskara Reddy, Minister for Finance, with your permission, I beg to move :

"In clause 4 (i), in item (ii) of the explanation to new clause (aa) of Section 16 of the principal Act for the words 'by the Government', substitute the words 'by a State Government or the Central Government."

Mr. Speaker :— Amendment moved.

(Pause)

The question is :

"In clause 4 (i), in item (ii) of the Explanation to new clause (aa) of Section 16 of the Principal Act for the words 'by the Govern ment', substitute the words 'by a State Government or the Central Government'.

The motion was adopted.

Mr. Speaker :— The question is :

"That Clause 4 as amended do stand part of the Bill".

The motion was adopted.

Clause 1, Enacting Formula and Long Title.

Sri K. Brahmananda Reddy :— Sir, I beg to move :

"for sub-clause (2) of Clause 1, substitute the following :

(2) It shall be deemed to have come into force on 18th December 1970'.

Mr. Speaker :— Amendment moved.

Sri Vavilala Gopalakrishnayya :— Sir, I beg to move :

"For sub-clause (2), of Clause 1, substitue the following :

"(2) It shall be deemed to have come into force from the date of enactment of the Principal Act".

Mr. Speaker :— Amendment moved.

Mr. Speaker :— The question is:

"For sub-clause (2) of Clause 1, substitue the following :

'(2) It shall be deemed to have come into force from the date of enactment of the Principal Act".

The motion was negatived.

Mr. Speaker :— The question is :

"For sub-clause (2) of Clause 1, substitute the following :

'(2) It shall be deemed to have come into force on 18th December 1970".

The motion was adopted.

Mr. Speaker :— The question is :

"That Clause I as amended, an the Enacting Formula and Long Title do stand part of the Bill".

The motion was adopted.

Sri K. Brahmananda Reddy :—

The question is :

"That the Andhra Pradesh Ceiling on Agricultural Holding (Amendment) Bill, 1971, be read a third time."

Mr. Speaker :— Motion moved.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు(సిరిసిల్ల):-అధ్యక్షా. ఈ ఎగ్జంప్షన్సు విత్‌డ్రాయల్ బిల్లు ద్వారా చాలా కాలంగా అనుకొంటున్నటువంటి కార్యక్రమము జరుగుతున్నందుకు సరే సంతోషము. కాని ఇంతటితోనే మన రాష్ట్రములో భూసంస్కరణల సమస్య పరిష్కారము అయిందని, మిగిలిందల్లా కొన్ని ఎగ్జంప్షన్సు తొలగించడం మాత్రమే అవి తొలగించినట్లయితే ఈ భూసమస్య పరిష్కారమైందని ముఖ్యమంత్రిగారు గాని వారి పార్టీవారు గాని భావించినట్లయితే, ఇది వాస్తవానికి చాలా దూరంగా ఉంటుందని భావిస్తున్నాను. ఈ వేళ చాలా తీవ్రమైన భూసంస్కరణలు కావాలని, చాలా త్వరగా దేశాన్ని ముందుకు తీసుకుపోవలెనని ప్రజాస్వామ్య అభిప్రాయము ఏదైతే సుస్పష్టంగా వచ్చిందో, దాన్నిబట్టి ఈనాడు ఈ సామాన్య ప్రజల తక్షణ సమస్య అయినటువంటి

భూదాహాన్ని పరిష్కరించడం చాలా ప్రధానంగా పెట్టుకోవలసిన అవసరం ఉన్నది. దానిని గనుక దృష్టిలో పెట్టుకుంటే. ఈనాడు ఈ సంస్కరణల ద్వారా అందులో ఈనాటి యంత్రాంగములో అవి అమలులోకి రావాలంటే ఎంతమేరకు మనము భూమిని సాధిస్తామో, దానితోపాటు ఎంతవరకు ఉత్పత్తిని సాధిస్తామో నాకు నమ్మకములేదు. కాబట్టి అతి త్వరలోనే కుటుంబము అనేటటువంటి దానికి సరియైనటువంటి నిర్వచనము ఇచ్చి, ఈభూములలో వచ్చినటువంటి తారుమారులు, వాటి గుణాలలో వచ్చినటువంటి మార్పులు, ఇరిగేషన్ సౌకర్యాలలో వచ్చినటువంటి కమతాలలో వచ్చినటువంటి మార్పులు తిరిగి కమీషన్ను ద్వారా మళ్లీ పునర్వ్యవస్థీకరణ చేసి, మళ్లీ అంకెలు తీసుకువచ్చి, ఇంకా తీవ్రమైన చర్యలు తీసుకొని దాదాపు ప్లానింగు కమీషన్‌వాళ్లు చెప్పినట్లు, ముఖ్యమంత్రుల సమావేశములో ఆ చర్చలలో మనవిచేసినట్లుగా ఒక కుటుంబానికి 20, 25 ఎకరాలకు మించి వుండకుండా సామాన్య ప్రజలకు కనీసం 2, 3 ఎకరాలు అయినా దొరికే విధంగా ఉండాలని. ఇప్పటి భూ పంపకం వలన ఉత్పత్తి దెబ్బ తిన్నదని ప్రపంచ శాస్త్రవేత్తలు పదేపదే ఈ విషయంలో మళ్ళీ ఒకసారి యావద్భారతదేశ వ్యాపితమైనటువంటి ఆలోచన చేసి దాని పర్యావసానంగా ఆంధ్రరాష్ట్రములో మళ్ళీ సరికొత్తగా భూ సమస్యను పరిష్కారము చేయడానికి సరికొత్త భూ చట్టాన్ని తీసుకు వస్తే తప్ప ఇప్పుడు చేస్తున్న మార్పు ద్వారా ఈ ఆంధ్ర దేశములో ఇప్పుడు వున్న భూ సమస్య పరిష్కారము కాదని ఈ సందర్భంగా నేను మళ్ళీ ఒకసారి ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తూ ఇప్పుడు ఈ మాత్రము చేసినందుకు మళ్ళీ ఒకసారి వారిని అభినందిస్తూ, దీనిని తక్షణమే సవ్యంగా అమలు పరచి సామాన్య ప్రజలకు ప్రయోజనాన్ని సాధించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, చాలా రోజుల క్రిందట తేవలసింది. ఇప్పటికైనా తెచ్చారు. ఇదివరలో అప్పుడు రంగారెడ్డిగారు. పెద్దలంతా కూడ మార్పుచేయడానికి వీలులేదంటే వీలులేదని అన్నారు. ఇప్పటికైనా 10 సంవత్సరాలు తరువాత చేశారు, అంతవరకు సంతోషము. అయితే ఈ చేసినంత వరకు, ఇదివరకు జరిగిన వాటిలో భూమిని గవర్నమెంటు స్వాధీనము చేసుకోవడం జరిగింది అదేమైనా ప్రొడక్షన్‌లోకి మాత్రము రావడంలేదు, అని శాసనసభలో చాలాసార్లు చెప్పాను. అనంతపురంలో రెండు కేసులు తీసుకొని వస్తే, స్వాధీనము చేసుకోడానికి వీలులేదని అన్నారు. పి. బి. రాజు ఉండగా, దానికి కాంపెన్సేషన్ ఇవ్వడానికి అలాట్మెంటు లేదు, డబ్బులేదని అన్నారు. తరువాత హరిజనులకోసం ఇచ్చిన డబ్బులో 15 లక్షలు తీశామని దానిలోనుంచి ఇస్తామని, కొని హరిజనులకు పంచుతామని అన్నారు. దీనిలో రెండు భాగాలు ఉన్నాయి. సీలింగు మీద మిగిలినటువంటి దాంట్లో గవర్నమెంటు ఏమైనా పొలము తీసుకోవడం, రెండవది డిస్ట్రిబ్యూషన్ మూడు భాగాలు ఉన్నాయి, ఇప్పుడు గవర్నమెంటుకు ఉన్నటువంటి బంజరు భూముల పంపకము ఇప్పుడుకుంటుపడిపోయింది. మొదట అనుకొన్నటువంటి క్రాష్ ప్రోగ్రాము ఆగిపోయింది, తరువాత దీనిలో తీసుకొన్నటువంటి భూమి ఏమైనా ఉపయోగములేదు. అటువంటప్పుడు మనము ఏ ఉద్దేశముతో అయితే లాండ్‌రిఫారమ్స్ తీసుకొస్తున్నామో

అంటే ప్రొడక్షన్ కోసమని, ఆ పర్పస్ పోయి వాళ్ళ దగ్గర నుంచి కాళీ చేయడం జరుగుతున్నది, ఇటువైపున పంటలేదు గనుక ప్రయోజనం జరగడంలేదు. ఇప్పుడు 10 సంవత్సరముల తరువాత చేసినందున షుగర్ కేన్ వాళ్ళకేమైనా చాలా డబ్బు ఇచ్చిన వాళ్ళము అవుతాము. అందువలన ప్రభుత్వము విధిగా సెంట్రల్ గవర్నమెంటుచేత కాన్‌స్టిట్యూషన్ అమెండ్ చేయించాలి, లేకపోతే తీసుకు వచ్చిన అమెండ్‌మెంట్ మళ్ళీ ఇంప్లిమెంటు అయినా చేయించాలి. లేకపోతే సుప్రీమ్ కోర్టులో మళ్ళీ అపీల్ చేసి రివిజన్ అయినా తీసుకురావాలి. లేకపోతే చాలా దారుణము అవుతుంది. కనక అసలు మేజర్ ఇస్యూ అయినటువంటి ఫండమెంటల్ హక్కులను మార్చకపోతే లాభములేదు. బీదలకు. రైతాంగానికి పంటని పంచక పోతే ప్రయోజనము ఉండదని మనవి చేస్తున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య:—అధ్యక్షా, నేను ఒక విషయాన్ని క్లారిఫై చేయవలసిందిగా కోరినానండి. సీలింగు యాక్టు వచ్చినప్పుడు, డ్రయిగా ఉన్నటువంటి భూమికి వున్నటువంటి సీలింగువేరు. తరువాత ఇప్పుడు. వెట్‌గా కన్వర్ట్ అయినాయికదా కొబట్టి, ఇప్పుడు వున్నటువంటి ప్రొవిజన్సు అక్కడ ఇంప్లిమెంట్ చేసి ఆ భూములను తీసుకొంటున్నారా లేదా?

శ్రీ కృష్ణంరాజ బహదూర్ :— అధ్యక్షా, ఇప్పుడు రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ 25 ఎకరాలు పెట్టాలంటున్నారు. నేను అడిగేది ఒక మాట. భూమి యొక్క ఏకరేజ్ క్రైటేరియనా లేకపోతే భూమిలో ఉండేటటువంటి ఫలసాయమా? మనదేశంలో డ్రయిలాండులో 18 తరాలు ఉన్నాయి, వెట్‌లాండులో 12 తరాలు ఉన్నాయి. ఏమిటి ఇక్కడ భూమియొక్క పరిస్థితి. ఏమిచేస్తే దానియొక్క ఫలసాయము వస్తుంది? ఎంతో కష్టపడి తరాలు క్రింద చేసుకొని దానియొక్క ఫలసాయము ఏర్పాటుచేసుకొన్నటువంటి పరిస్థితులలో ఏకంగా 25 ఎకరాలు పెట్టండి అంటే అది సరియైన మాటేనా అని నేను అడుగుతున్నాను. అందుచేత ముఖ్యంగా దేశంలో భూమియొక్క స్వభావము, స్వరూపము, దానికి ఉండే వనరులు. దానిలో పండే ఫలసాయము, దానిలో వేసే పంట, దానిమీద ఉండేటటువంటి ఆసామికిని, కుటుంబంలో జనాన్ని అందరితోపాటు రైతుకుటుంబముకూడ సహజీవనము చేయవలెనా వద్దాఅనేది దృష్టిలో పెట్టుకోవాలి అంతేగాని, ఈ విధంగా సూచించడం సమంజసం కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:— ఇవి ముఖ్యమంత్రుల సమావేశములో వచ్చిన తీర్మానము యొక్క సారాంశము చెప్పాను. ఈ భూమి తప్పనిసరిగా ఇపుడు మనది కాదని కాదు. ఈ భూమి మనది అనే ఇంత బాధ. ఈ భూమి మనము అనబడే లక్షల, కోట్ల సామాన్య ప్రజలలో లేకుండా వేళ్ళ మీద లెక్కింపగలిగినటువంటిది. వాళ్ళ చేతులలో వందలకొలది ఎకరాలు వుండడము వల్లనే ఈ బాధ. వాళ్ళందరికి ఉండేటటువంటి భూమి, అవసరమైన ఫలసాయము, దానిలో ఖర్చులు, దానిలో ఇమిడి ఉండేటటువంటి కష్టము, దానివల్ల వచ్చేఫలితము, అన్నిటినికూడ లెక్కకు తీసుకొని, ఆ లెక్కలన్నీ త్రాసులో వేసి, ఆ విధంగా వచ్చిన నిర్ణయాలు యివి. కొబట్టి ఈ నిర్ణయాన్ని తప్పించుకోడానికి వీలులేదు. చరిత్ర గమనాన్ని మార్చడానికి వీలు లేదు. కనుక తప్పనిసరిగా ముఖ్యమంత్రిగారు ఇది దృష్టిలో పెట్టుకుని ఈ వేళ కాక

పోయినా రేపు అయినా అవసరమైన సవరణలు తీసుకు రావలసియుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— మన లాండ్ సీలింగు యాక్టు క్రింద సర్‌ప్లస్ లాండ్ ఏదైతే వున్నదని చెప్పినామో దానికి ఈ సంవత్సరం బడ్జెటులో 50 లక్షలు పెట్టినాము. నిజమే, అది కొంత కార్డియల్‌గా తీసుకోవడం జరిగింది. ఏదో రెండు వేలో, 18 వందల ఎకరాలు మాత్రము తీసుకొన్నారు. మనకు ఒక సీలింగు యాక్టు కావాలి. వచ్చినటువంటి సర్‌ప్లస్ కానివ్వండి, దీనివల్ల వచ్చేది కానివ్వండి, శీఘ్రముగా ఇంప్లిమెంట్‌చేసి ఆ ల్యాండునుకూడ మళ్లీ ప్రొడక్షన్ పర్పస్‌కు ఉపయోగించేటటువంటి పద్ధతి చూస్తామని మనవి చేస్తున్నాము.

Mr. Speaker :— The question is :

"That the Andhra Pradesh Ceiling on Agricultural Holdings (Amendment) Bill, 1971, be read a third time."

The motion was adopted.

## THE ANDHRA PRADESH MOTOR VEHICLES TAXATION (AMENDMENT) BILL, 1971

The Minister for Transport :—

(Dr. M. N. Lakshminarasaiah) :— Sir, I beg to move :

"That the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 1971, be read a first time."

Mr. Speaker :— Motion moved.

డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య:—అధ్యక్షా, ఇందులో కాంట్రివర్షియల్‌గా ఏమీలేదు. ఇప్పుడు ఈ టాక్సస్ ఏవైతే కడుతున్నారో, అది ట్రెజరీ చలాను ద్వారా కడుతున్నారు. దానివలన కొన్ని అవకతవకలు జరుగుతున్నాయి. కనుక అది ఇప్పుడు బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా కట్టవలెనని ఇందులో ఉన్నది.

శ్రీ సి. వి. కె. రావ్ — ఇప్పుడు చలాన్స్ ద్వారా అవకతవకలు జరుగుతున్నాయంటే దొంగచలాన్సు ఇస్తున్నారన్న మాట: అంటే ఇందులో ఎవరిది తప్పు. ఇవి ఇచ్చేవారిది తప్పా. లేక దొంగచలానులు పుచ్చుకునేవారిది తప్పా? పుచ్చుకొనేవాడిది తప్పు అంటాను. కనుక తప్పు మీ డిపార్టుమెంటుది కాదా? మీ డిపార్టుమెంటు తెలివితక్కువగా ప్రవర్తించి చేసినటువంటి తప్పులను దిద్దుకోడానికా ఇది, నాకేమి అర్థం కావడంలేదు. ఇంతకు ముందు దొంగ చలాను ఇస్తే, బ్యాంకు డ్రాఫ్టు కూడ దొంగది కావచ్చు కదా? కనుక ఏమిటి మీరు ఈ తెలివితేటలు ఉపయోగించి మీరు బాధలు పడడం, మమ్ములను బాధపెట్టడము ఎందుకు? There have been cases of fraud committed in the system resulting in loss of revenue to the Government. అందుచేత నాకు ఎక్స్‌ప్లనేషన్ కావాలి. ఈ ఫ్రాడ్ ఎక్కడ జరి

గింది, దానిమీద యాక్షన్ తీసుకొన్నారా? బ్యాంకులో డబ్బులేకుండా చెక్కు ఇచ్చేస్తె ఏమవుతుంది? అదే పరిస్థితి కదా?

శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య:— డ్రాఫ్టు అంటె డబ్బు లేకుండా డ్రాఫ్టు ఎట్లా ఇస్తారండి? ఇవ్వరు.

శ్రీ సి. వి. కె. రావు:— అసలు ఈ ఫ్రాడ్ ఎక్కడ జరిగింది, దానిమీద యాక్షన్ తీసుకొన్నారా? దీనిమీద నాకు ఎక్స్‌ప్లనేషన్ కావాలి.

శ్రీ ప్రగడ కోటయ్య :— దొంగ చలాన్స్ జమకట్టడం ద్వారా చాలా పెద్ద ఫ్రాడ్ జరిగిందని, దీనిని ఎంక్వయిరీ చేయటానికి ప్రభుత్వం చాలా ప్రయత్నం చేసిందని అన్నారు. ఆ ఫ్రాడ్‌లో ఇన్‌వాల్వ్ అయినవారు ఎవరు? ఎమౌంట్ ఎంత? ఎంతనష్టం అయింది? ఇది రెండు మూడు సంవత్సరాలక్రితం జరిగిన వ్యవహారం. రెండు మూడు సంవత్సరాల తర్వాత ఈ ఫ్రాడ్‌లో డిటెక్ట్ చేసినది ఏమిటి? ఎక్కడెక్కడ ఫ్రాడ్ జరిగింది. ఏ ఏ జిల్లాలలో జరిగింది? ఆ వివరాలు చెబితే మాకు తెలుసుకోటానికి వీలుంటుంది. ఈ ఫ్రాడ్‌లో ఇన్‌వాల్వు అయిన అమౌంట్ ఎంత? ఎవరు ఇన్‌వాల్వు అయినారు? ఎవరికైనా శిక్షపడిందా?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఇదివరకువున్న పద్ధతిలో- ట్రెజరీలో ఎక్కౌంట్స్ చాలా తలక్రిందులు అవుతున్నవి. ట్రెజరీ ముద్ర సంపాదించి- ఆర్.టి.ఒ. ఆఫీసులో వున్నవారితో లాలూచి అయి ఫ్రాడ్ చేస్తున్నారు. ఆ ఫ్రాడ్ చేసిన మనిషి దొరకడు, ట్రెజరీలో డబ్బు వుండదు. ఇపుడు స్టేట్ బ్యాంక్ అని అమెండుమెంటు యిచ్చారు. అంతవరకు బాగానేవుంది. తెలివితేటలుగలవారు స్టేటుబ్యాంకు డ్రాఫ్ట్ మాత్రం ఫోర్జరీ చేయకుండా వుంటారా? అట్లా ఫోర్జరీ చేసే పెద్దమనుష్యులు ఉన్నారు. ఆ విధంగా జరుగకుండా ఎట్లాచేస్తారు?

శ్రీ టి. వి. రాఘవులు :— ఇప్పుడు మోడ్ ఆఫ్ పేమెంటు మార్చడానికి ఈ సవరణ తెస్తున్నారు. ఫోర్జెడ్‌చలాన్ ఇచ్చి ప్రభుత్వాన్ని మోసం చేయడం అది నేరం అవుతుంది. ఫోర్జెడ్ చలాన్ చేసేవాడు బ్యాంక్ డ్రాఫ్ట్ ఫ్రాడ్ చేయలేడా? ఫోర్జరీ కమిట్ చేసినవాడిని శిక్షించడం అవసరం. చలాన్‌లో చేసే ఫోర్జరీ ఏమిటి? అది చెప్పాలి..

డా. ఎం.ఎన్. లక్ష్మీనరసయ్య:—చలాన్- రెండు ఫారమ్స్ ఉంటాయి. ఒకటి ట్రెజరీలో ఉంటుంది. రెండవది ఇక్కడ యిస్తారు. ఇక్కడ యిచ్చేదానిలో ఎక్సెస్ ఎమౌంట్ వేసి ఇచ్చే అవకాశం వుంది. డిమాండ్ డ్రాఫ్టుకు అటువంటి అవకాశం ఉండదు. ఎంత డబ్బు కడితే అంత డబ్బుకే డిమాండ్ డ్రాఫ్ట్ వుంటుంది. చలాన్ బదులు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో కట్టాలని యీ చిన్న సవరణచేశాము. ఈ చలాన్ కట్టడం అనే పద్ధతివల్ల చిన్న చిన్న ఫ్రాడ్స్ జరిగాయి. ఆ అవకాశంలేకుండా చేయడానికి యీ చిన్న బిల్లు పెట్టాము.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— దొంగ చలాన్స్‌వల్ల ఎన్నివేల రు. ల వరకు నష్టం జరిగింది? ఎక్కడెక్కడ జరిగింది? ఏమి యాక్షన్ తీసుకొన్నారు?

డా. ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :—ఎక్కడైనా పట్టుబడినచోట్ల ఎప్రోప్రియేట్ యాక్షన్ తీసికొన్నాము.

Mr. Speaker :— The question is :

"The Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 1971, be read a first time".

The motion was adopted.

Dr. M. N. Lakshminarasayya :— I beg to move :

"The Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 1971, be read a second time."

Mr. Speaker :—Motion moved.

(Pause)

The question is :

"The Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 1971, be read a second time."

The motion was adopted.

శ్రీ కె. మునుస్వామి:—బ్యాంక్ డ్రాఫ్ట్ ఇవ్వాలని బిల్లులో కోరుతున్నారు. కొన్ని ప్రాంతాలలో బ్యాంక్ డ్రాఫ్టు ఇవ్వటానికి బ్యాంకులు ఉండవు. బ్యాంకులు లేకుండా ట్రెజరీలు ఉన్నచోట్ల ఈ చలాన్స్ ఒప్పుకోటానికి అవకాశం ఉన్నదా?

డా. ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య:—లేదు. ఛలాన్ పూర్తిగా తీసివేస్తున్నాము.

CLAUSE 2.

Mr. Speaker :— There is an amendment given notice of by Sri Vavilala Gopalakrishnayya :

Sri Vavilala Gopalakrishnayya :— Sir, I beg to move :

"In Clause 2 for the words" any Scheduled Bank substitute the words State Bank of India.

Mr. Speaker :— Motion moved.

(Pause)

The question is :

"In Clause 2 for the words?" 'any Scheduled Bank' substitute the words 'State Bank of India'.

The amendment was negatived.

Dr. M. N. Lakshminarasayya :—Sir, I beg to move :

"Add the following at the end of Clause 2 —

'or in such other manner as may be prescribed."

The amendment was adopted.

Mr. Speaker :— The question is :

"Clause 2 as amended do stand part of the Bill."

The motion was adopted. Clause 2 was added to the Bill.

## CLAUSE 1

Mr. Speaker :— The question is :

"Clause I do stand part of the Bill."

The motion was adopted. Clause I was added to the Bill.

## PREAMBLE

Mr: Speaker :— The question is :

"Preamble do stand part of the Bill."

The motion was adop.ed. Preamble was added to the Bill.

శ్రీ పి. వి. కే. రావు:—మొత్తం గవర్నమెంటులో అన్ని డిపార్టుమెంట్స్‌లో ఈ ఫలాన్స్ ఏవీ యాక్సెప్ట్ చేయకుండా ఉండాలనేది ఏదైనా ఉందా?

డా. ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య:—లేదు.

Sir, I beg to move :

That The Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill 1971, be read a third time.

Mr. Speaker :— Motion moved.

(Pause)

Mr. Speaker :—The question is :

"That The Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 1971, be read a third time."

The motion was adopted,

The House then adjourned till half past Eight of the Clock on Thursday, the 25th March, 1971.